అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శనివారం 3-2-2024

సమగ్ర తెలుగు దినపత్రిక


సంపుటి : 10 సంచిక : 33 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50



ఓట్ల వేటలో అంకెల గారడీ...

- బడ్జెట్‌లో నిర్మలమ్మ మాయాజాలం
- తొమ్మిది నెలలు నత్తనడక... ఆపై కుందేలు పరుగు
- చివరి త్రైమాసికంలోనే అధిక ఖర్చు
- ఎన్నికల ప్రయత్నాల్లో తలమునకలు

వివరాలు 3లో



సీబీఐ సోదాలు..

- హక్కుల కార్యకర్త హర్ష మందర్ ఇల్లు, కార్యాలయంలో దాడులు

న్యూఢిల్లీ : మాజీ ఐఏఎస్ అధికారి, హక్కుల కార్యకర్త హర్ష మందర్ ఇల్లు, కార్యాలయంలో సీబీఐ సోదాలు జరిపింది. సీబీఐ నుంచి వచ్చిన నలుగురు వ్యక్తుల బృందం ఉదయం 8 గంటల నుంచి ఈ దాడులు కొనసాగించింది. ఢిల్లీలోని ...15లో



విజయ్ రాజకీయ ప్రవేశం

- 'తమిళ వెట్రి కళగం' పార్టీ ఏర్పాటు
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి..

చెన్నై : ప్రముఖ తమిళ నటుడు విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. 'తమిళ వెట్రి కజగం' అనే పార్టీ ఏర్పాటు చేస్తున్నామని ...15లో

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

- రాష్ట్రానికి బీజేపీ ద్రోహం చేసింది
- విభజన హామీల అమలు ఊసేలేదు : సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి
- ఏచూరి, ఖర్గే, శరద్ పవార్, తిరుచ్చి శివను కలిసి కాంగ్రెస్ బృందం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు బీజేపీ ద్రోహం చేసిందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు కేవీపీ రామచంద్రరావు, రఘువీరా రెడ్డి, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి, మస్తాన్ వలీ, సుంకర పద్మశ్రీ తదితరులు శుక్రవారం నాడిక్కడ ఏచూరిని కలిశారు. ఈ సందర్భంగా ...15లో

దద్దరిల్లిన పార్లమెంట్

లోక్‌సభలో ఇండియా ఫోరం ఎంపీల వాకౌట్



రాజ్యసభలో మాట్లాడుతున్న ఖర్గే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో జార్ఖండ్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ప్రతిపక్షాల నినాదాలతో పార్లమెంట్ దద్దరిల్లింది. శుక్రవారం ఉదయం ఉభయ సభలు ప్రారంభమైన తరువాత హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని ఇండియా ఫోరం నేతలు లేవనెత్తారు. కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ఆ పార్టీ నాయకుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. "బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. జార్ఖండ్‌లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం ముక్కలు చేస్తోంది" అని విమర్శించారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోసిపుచ్చారు. "జార్ఖండ్‌లో వెలుగుచూసిన భూ కుంభకోణం కారణంగా ఆయన సీఎం పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతున్నది. ఇది ఆ పార్టీ వైఖరికి నిదర్శనం" అని విమర్శించారు. మరోవైపు లోక్‌సభలోనూ ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ ధోరణికి నిరసనగా ఉభయ సభల నుంచి ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. "జార్ఖండ్‌లో నేడు ఏం జరుగుతుందో చూశాం. ఇది ప్రజాస్వామ్యంపై బీజేపీ చేస్తున్న దాడి. అయినప్పటికీ, దాని గురించి మాట్లాడే అవకాశం మాకు ఇవ్వకపోవడం విచారకరం" అని కాంగ్రెస్ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ అన్నారు. "ప్రభుత్వం ఏర్పడటం, కూలడం జరుగుతూనే ఉంటుంది. అయితే ...15లో



కూలగొడతామంటే కట్టేసి కొడతారు

కేసీఆర్ పాపాల బైరవుడు.. ఆయన మళ్లీ సీఎం కాలేరు

ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామంటే ప్రజలు ఊరుకుంటారా?

- బీఆర్ఎస్‌కు ఎంపీ సీట్లు.. మోడీకి అమ్ముకోవడానికే
- ఈ ప్రాంతానికి ఏమీ ఇవ్వని మోడీకి ఓటెందుకు వేయాలి..?
- మరోపక్షం రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ
- ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటాం.. : తెలంగాణ పునర్నిర్మాణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఇంద్రవెల్లి గడ్డ నుంచే ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం : ముఖ్యమంత్రి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"మరో ఆరు నెలల్లో ఈ ప్రభుత్వం పడిపోతుందని అక్కడక్కడ కొందరు మాట్లాడుతున్నారు.. నీ అయ్య జాగిరా.. ఎవడ్రా పడగొట్టేది.. వేలాది మంది యువకులు ఇక్కడ ఉన్నారు.. పడగొడతామన్న వారిని ఊర్లలో వేపచెట్టుకు కట్టేసి కొడతారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతా మంటే వారు ఊరుకుంటారా.. నీ కాందాన్ మొత్తం వచ్చినా బొర్లేసి తొక్కుతారు.. కేసీఆర్.. నిత్యానంద స్వామిలాగా ఒక దీవి కొనుక్కొని అక్కడ సీఎంగా ఉండాలి..లేదంటే ఆయన ఫామ్‌హౌస్‌కైనా సీఎం కావాలి.. తప్పితే ఈ రాష్ట్రానికి ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కాలేరు.. రైతులు, ఆదివాసీలు, దళితులు, నిరుద్యోగులను నిలువునా ముంచిన పాపాల భైరవుడు కేసీఆర్" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.



ఇంద్రవెల్లిలో జరిగిన పునర్నిర్మాణ సభకు హాజరైన ప్రజలు

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి శుక్రవారం తెలంగాణ పునర్నిర్మాణం పేరిట కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. సభకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఇంద్రవెల్లి నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు వెల్లడించారు. ఇక్కడ్నుంచే ఇందిరమ్మ రాజ్య స్థాపనకు శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. అంతకుముందు కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని దర్శించుకున్నారు. అక్కడ రూ.7కోట్లతో చేపడుతున్న ...3లో

జార్ఖండ్ సీఎంగా చంపాయ్ ప్రమాణం

హైదరాబాద్‌కు ఎమ్మెల్యేలు

- మేం జోక్యం చేసుకోలేం.. హైకోర్టుకు వెళ్లండి : హేమంత్ సోరెన్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు



ప్రమాణస్వీకారం చేస్తున్న చంపాయ్ సోరెన్..



బేగంపేట విమానాశ్రయంలో ఎమ్మెల్యేలు

రాంచీ : జార్ఖండ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం ముగిసింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సిపి. రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ నేత అలంగీర్ ఆలం, ఆర్జెడి ఎమ్మెల్యే సత్యానంద్ భోక్తాలు మంత్రులుగా ప్రమాణం చేశారు.

మనీలాండరింగ్ ఆరోపణలతో మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను ఈడీ బుధవారం రాత్రి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో 24 గంటలకుపైగా రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం నెలకొంది. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై కొన్ని గంటల పాటు సందిగ్ధత నెలకొంది. చివరకు గురువారం అర్ధరాత్రి ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆమోదించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో రవాణా మంత్రిగా పనిచేసిన చంపాయ్ సోరెన్ శుక్రవారం నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే ప్రభుత్వం అసెంబ్లీలో తన మెజారిటీని నిరూపించుకోవాల్సి వుంది.

చంపాయ్ సోరెన్‌కు జార్ఖండ్‌ముక్తి మోర్చా-కాంగ్రెస్-రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) కూటమికి చెందిన ...15లో



భువనగిరిలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

భవిష్యత్ మనదే..

కార్యకర్తలతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

- మీరు నిజాం వారసులైతే.. మేము చాకలి ఐలమ్మ వారసులం : సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భవిష్యత్ తమదేనని.. కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, కేఆర్ఎంబీకి ప్రాజెక్టులిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు ద్రోహం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పార్టీ బలంగా వుందని, కార్యకర్తలు భవిష్యత్ కోసం ఆలోచన చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. పాలనలో నిజాయితీ చూపాలన్నారు. గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వండంటే సమాధానం లేదన్నారు. ఎన్నికల హామీలైన రైతు రుణమాఫీ, రూ.4 వేల పింఛన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చర్చలు పెట్టాలని సూచించారు. అదానీ, కాంగ్రెస్ ఒక్కటే అని ఆరోపించారు. రాష్ట్ర అప్పులపై తప్పుడు ప్రచారం ...15లో

రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లో భారీ వ్యత్యాసం

తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలుగురాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక వివక్షను ప్రదర్శించింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.9,138 కోట్లను కేటాయించగా, తెలంగాణ రాష్ట్రానికి కేవలం రూ.5,071 కోట్లు మాత్రమే కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు రైల్వే బడ్జెట్‌లో రూ.4,418 కోట్లు కేటాయిస్తే, ఈ సారి 14 శాతం అధికంగా నిధులు కేటాయించారని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. శుక్రవారంనాడిక్కడి రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు అంశాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సూటిగా సమాధానాలు చెప్పలేదు. 'పాలసీ మేటర్...మాకు తెలీదు...మా దృష్టికి రాలేదు' అంటూ దాటవేత ధోరణి అవలంబించారు. బడ్జెట్ కేటాయింపుల కోసం తెలంగాణ నుంచి పంపిన ప్రతిపాదనలు చెప్పేందుకూ నిరాకరించారు. రైల్వే బడ్జెట్ కేటాయింపుల కోసం పలువురు పార్లమెంటు సభ్యులు నేరుగా రైల్వే జీఎమ్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించిన విషయం తెలిసిందే. ఆ డిమాండ్లను పరిగణనలోకి తీసుకున్నారో లేదో కూడా స్పష్టత ఇవ్వలేదు. ప్రయాణీకులే ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లు ఎక్కట్లేదంటూ, సర్వీసుల నిలిపివేతను సమర్థించుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలు తాము జోన్ మొత్తంగా పంపామని చెప్పిన ఆయన, వాటిలో కేంద్రం తిరస్కరించిన అంశాల వెల్లడిని దాటవేశారు. బడ్జెట్ పింక్‌బుక్‌లో పేర్కొన్న అంశాలనే విలేకరుల ...15లో

లోపల ఎస్...బయట నో!

ప్రాజెక్టుల అప్పగింతపై దాగుడుమూతలు

- ముక్కున వేలేసుకుంటున్న జనం
- విమర్శల పాలవుతున్న సాగునీటి శాఖ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత విషయంలో తెలంగాణ సాగునీటి శాఖ దాగుడుమూతలు ఆడుతున్నది. తెలంగాణకు చెందిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ, నీటి విడుదల, ఇతర అంశాలపై కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పగిస్తామని అటు ఢిల్లీలో, ఇటు హైదరాబాద్‌లోని ఉన్నతాధికారుల సమావేశంలో చెప్పి, బయట మీడియాలో లేదంటూ బుకాయించడం నవ్వులపాల్జేస్తున్నది. తెలంగాణ సాగునీటి ప్రయోజనాలను కాపాడటంలో చిత్తశుద్ధి ప్రశ్నార్థకమవుతున్నది. ఉన్నతాధికారుల సమావేశాల్లో ఒకలా, బయట మరోలా వచ్చేలా మాట్లాడటాన్ని పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నది తెలిసింది. సీఎంతోపాటు సంబంధిత శాఖ మంత్రి ఉన్నతాధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారనే ప్రచారం జరుగుతున్నది. సున్నితమైన అంశాల్లో అధికారులు పకడ్బందిగా వ్యవహరించకపోవడం పట్ల అధికారులను నీలదీసినట్టు తెలిసింది. సందట్లో సడేమియాలా కేంద్ర జలశక్తి శాఖ వ్యవహరిస్తున్నది. తన స్వార్థ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకునే ప్రయత్నం చేస్తున్నది. రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలను పరిష్కరించకుండా గత పదేండ్లుగా చోద్యం చూస్తున్నది. నవంబరు నెలాఖరులో నాగార్జునసాగర్‌పై ఏపీ పోలీసులు దాడి చేసిన ఘటన నేపథ్యంలో ప్రాజెక్టు రక్షణ, ...8లో

రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చించనున్న క్యాబినెట్

- ప్రధాన అజెండాగా 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు
- టీఎస్‌పీఎస్సీపైనా చర్చ



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించిన తరుణంలో రాష్ట్ర మంత్రివర్గం ఆదివారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టబోయే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ గురించి ప్రధానంగా చర్చించనున్నారు. గురువారం మోడీ సర్కార్ ప్రతిపాదించిన బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక సాయాలూ లేని సంగతి విదితమే. రాష్ట్ర విభజన హామీలు సైతం అటకెక్కాయి. ఈ నేపథ్యంలో ఆ బడ్జెట్ ఆధారంగా, అక్కడ కేటాయింపులపై అంచనా వేసుకుని రూపొందిస్తున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై క్యాబినెట్ సీరియస్‌గా చర్చించనుంది. ఇప్పటికే అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు, నిధుల కేటాయింపునకు సంబంధించిన వివరాలను సేకరించిన ఆర్థిక శాఖ వాటిని మంత్రివర్గానికి సమర్పించనుంది. ఆయా వివరాలపై లోతుగా చర్చించిన తర్వాత... ఓటాన్ అకౌంట్ పద్దుకు తుది రూపు ఎలా ఇవ్వాలనే అంశంపై క్యాబినెట్ ఒక నిర్ణయం ...15లో

8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..? వివరాలు 15లో

కాంగ్రెస్‌లో చేరిన విద్యాస్రవంతి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విద్యావేత్త, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ విద్యా స్రవంతి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ విద్యా స్రవంతి లాంటి విద్యా వేత్తలు, మేధావులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం హర్షణీయమన్నారు. తమ పార్టీలోకి వచ్చే వారి సేవలను ఉపయోగించుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యేవారు కాంగ్రెస్ పార్టీలో చేరాలని విజ్ఞప్తి చేశారు.

పథకాల అమలులో నిర్లక్ష్యం

కార్పొరేట్లకు రుణాల మాఫీ.. పేదలకు అన్యాయం

- ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కుట్ర

విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి



నవతెలంగాణ-ముషీరాబాద్

పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు. కార్పొరేట్‌లకు రుణాలను మాఫీ చేసి పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలని" డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళి మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టానికి గతేడాది రూ.89 వేల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం.. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించి 26 శాతం నిధులు పెంచామని పచ్చి అబద్ధం చెబుతోందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికే ఆన్‌లైన్ హాజరు, ఆధార్ బేస్డ్ పేమెంట్ విధానం తీసుకొస్తున్నారని తెలిపారు. దేవుడి పేరుతో ఓట్లు దండుకోవడానికి మాయచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల వల్ల పేదరికం పెరుగుతుంటే.. పాపాలు చేసిన వారే పేదరికంలో ఉంటున్నారని తప్పుడు భావజాలన్ని ప్రచారం చేయడాన్ని తిప్పి కొట్టాలన్నారు. మానవహక్కుల వేదిక జాతీయ సమన్వయకర్త జీవన్ కుమార్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును బీజేపీ ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు. ఉపాధి హామీ పరిశోధకులు చక్రధర్ బుద్ధ మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఈ సదస్సులో ఉపాధి హామీ కూలీలు, గృహ కార్మికులు, వీధి వ్యాపారులు, ర్యాక్ పిక్కర్స్, స్వామి వివేకనందా నగర్ బాధితులు తమ గోడు వినిపించారు. ఎన్‌ఏపీఎం జాతీయ నాయకులు మీరా సంఘ మిత్ర, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, వివిధ సంఘాల నాయకులు ఇందిర, పిరోజ్, మనోహర్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ వారి కార్యాలయం, పిఐయు రంగారెడ్డి జిల్లా

షార్ట్ టెండర్ నోటీసు

షార్ట్ టెండర్ నోటీసు నెం.టు/12/2023-24, తేది:01-02-2024

దిగువ పేర్కొన్న (16) పనుల నిర్వహణ నిమిత్తం అంచనా వ్యయం రూ.145.00 లక్షలతో నిర్వహించే పనుల యొక్క టెండర్ షెడ్యూల్స్‌ను డిస్ట్రిక్ట్ పంచాయత్ రాజ్ ఇంజినీర్, పిఐయు, రంగారెడ్డి జిల్లా వారి కార్యాలయం నుంచి 01-02-2024 నుంచి 08-02-2024 తేదీన సా.గం.5-00 వరకు ప్రకటన జారీ చేసిన తేదీ నుంచి పొందవచ్చును మరియు 09-02-2024 తేదీన మధ్యాహ్నం గం.3-30 వరకు టెండర్‌లో పాల్గొనవచ్చును. ఇతర వివరాలను డీపీఆర్ఇ, పిఐయు ఆర్ఆర్ జిల్లా వారి కార్యాలయం నుంచి పొందవచ్చును. ఇ-మెయిల్ ఐడి: ee_piu_rr@telangana.gov.in ఆఫీస్ ల్యాండ్‌లైన్ నెంబర్: 040-23323834.

సం/- డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఇంజనీర్, పిఐయు రంగారెడ్డి జిల్లా

DIPR. R.O.No. 2591-DP/CL/ADVT/1/2023-24, Dt. 01-02-2024

---

pnb पंजाब नैशनल बैंक punjab national bank

Together for the better

సర్కిల్ శాస్త్ర- సికింద్రాబాద్ సర్కిల్, 103, డోర్ నెం.8-2-248/ఎ, మహర్షి హౌస్, రోడ్ నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034.

స్వాధీనతా ప్రకటన

(స్థిరాస్తి కోసం) (రూల్ 8(1) ప్రకారం)

దిగువ పేర్కొన్న **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (54 ఆఫ్ 2002) సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3కు అనుగుణంగా బకాయి చెల్లించాలని కోరుతూ **01-11-2023** తేదీన డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది. సదరు నోటీసులో రుణగ్రహీత/అబ్లిగెంట్/తనఖాపెట్టినవారు, శ్రీ పి.రవీంద్రాచారి, (అకౌంట్ నెంబర్: **11536011001003**), వారు మా యొక్క బాలనగర్ బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్:11531), పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద రుణ సదుపాయం పొందారు మరియు సదరు రుణ సదుపాయానికి సంబంధించి నోటీసులో పేర్కొన్న **తేది:30-10-20233** నాటికి బకాయి ఉన్న **రూ.14,85,831.46 (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఒకటి మరియు నలభై ఆరు పైసలు మాత్రమే)** మొత్తాన్ని భవిష్య వడ్డీ, చార్జీలు, వ్యయాలను కలుపుకొని నోటీసు ముట్టిన తేదీ నుంచి **60రోజుల్లోపు** తిరిగి చెల్లించాలని కోరడమైనది.

రుణగ్రహీత బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు/హామీదారులు/తనఖాపెట్టినవారికి ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు దీనితో పాటు చదవదగిన రూల్ 8 ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తిని **30,జనవరి,2024 తేదీన** తమ **స్వాధీనంలోకి** తీసుకున్నారు.

రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాపెట్టినవారికి ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తనఖాపెట్టిన ఆస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా సదరు ఆస్తులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క ఛార్జీకు లోబడి ఉంటుంది మరియు **తేది:30-10-2023** నాటికి బకాయి ఉన్న మొత్తం **రూ.14,85,831.46 (రూపాయలు పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఒకటి మరియు నలభై ఆరు పైసలు)** భవిష్య వడ్డీ, చార్జీలు, వ్యయాలు తదితరమైన వాటిని కలుపుకొని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది, ఒకవేళ సదరు మొత్తంలో కొంతభాగం ఇప్పటికే తిరిగి చెల్లించి ఉన్నట్లయితే పరిగణించబడుతుంది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును.

తనఖాపెట్టిన ఆస్తి యొక్క వివరాలు :

ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.205, రెండో అంతస్తు, "సాయిరామ్ ప్లాజా" దీని యొక్క ప్లింత్ ఏరియా 1535చ.అ. (కామన్ ఏరియాను కలుపుకొని) దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 37చ.గ. లేదా 30.93చ.మీ. (మొత్తం విస్తీర్ణం 800చ.గ.) ప్లాట్ నెం.65 నుంచి 68, సర్వే నెం.4, 37, 38,364,378, 374, 386,391, 395 మరియు 406, 4సి, 385, 389& 393, నిజాంపేట్ గ్రామం& గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మరియు **హద్దులు: ప్లాట్ నెంబర్లు 65, 66, 67& 68: ఉత్తరం:** ప్లాట్ నెం.69, **దక్షిణం:** ప్లాట్ నెం.64, **తూర్పు:** 30'వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.77, 78,79&80, **ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, సదరు ఆస్తి **శ్రీ పి.రవీంద్రా చారి, తండ్రి:** వీరయ్య పేరిట ఉన్నది.

తేది:30-01-2024
ప్రదేశం : హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

Canara Bank
A Government of India Undertaking
Syndicate

అమీర్‌పేట్ బ్రాంచ్, 6-3-852/3/ఎ, సర్వే నెం.201, విశ్వాస్ సెంట్రల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ రోడ్డు, అమీర్‌పేట్, హైదరాబాద్-500016 (టిఎస్) ఫోన్ నెంబర్:040-23416796,
Email : cb13039@canarabank.com

విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్,2002 మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తులను ఇ-వేలం ద్వారా విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)కు మరియు హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టుపెట్టబడిన/చార్జ్‌చేయబడిన దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని **అధీకృత అధికారి, అమీర్‌పేట్-2, హైదరాబాద్ బ్రాంచ్** వారు నిర్మాణాత్మకంగా/భౌతికంగా తమ స్వాధీనంలో తీసుకోవడం జరిగింది. సదరు ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే విధంగా"** విధానంలో **కెనరా బ్రాంచ్, అమీర్‌పేట్-2 బ్రాంచ్, హైదరాబాద్** వారికి మెసర్స్ సెవెన్ హిల్స్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: ఎంఎస్ రేఖా గ్రౌండ్ ఫ్లోర్, 6-3-665/6, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ-500082 వారి వద్ద నుంచి బకాయి ఉన్న **రూ.96,12,330/-** (రూపాయలు తొంభై ఆరు లక్షల పన్నెండు వేల మూడు వందల ముప్పై మాత్రమే) **దీనితో పాటుగా 01-02-2024 నుంచి లెక్కించబడని వడ్డీ, బ్యాంక్ చార్జీలను** కలుపుకొని తిరిగి రాబట్టుకోవాలనే ఉద్దేశంతో **తేది:19-02-2024** తేదీన ఇ-వేలం నిర్వహించనున్నారు.

(ఎ) ఆస్తి యొక్క రిజర్వ్ ధర రూ.63,36,000/-(రూపాయలు అరవై మూడు లక్షల ముప్పై ఆరు వేల మాత్రమే) మరియు **ధరావత్తు (ఇఎండి) రూ.6,33,600/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల మాత్రమే)**

ధరావత్తును 17-02-2024 తేదీన సాయంత్రం **గం.5-00లోపు** డిపాజిట్ చేయాలి.

స్థిరాస్తి యొక్క వివరాలు (తెలిసిన తాకట్టుపెట్టబడిన ఒకవేళ ఉన్నట్లయితే) ఆస్తికి సంబంధించి ఓపెన్ ఫ్లాట్ నెం.203, ఇంటి నెం.3-19/203, రెండో అంతస్తు, ఎస్‌హెచ్ బాలాజీ రెసిడెన్సీ, దీని యొక్క ప్లింత్ ఏరియా 1150చ.గ.దీనితో పాటుగా కామన్ ఏరియా మరియు అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 30చ.గ. (మొత్తం విస్తీర్ణం 276చ.గ.) ప్లాట్ నెం.19, సర్వే నెం.54/ఎ, మదీనాగూడ గ్రామం, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా మరియు **హద్దులు: ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.202, దక్షిణం:** ఓపెన్ టు స్కై, **తూర్పు: కారిడార్, పడమర:** ఓపెన్ టు స్కై, **స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: 50' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ప్లాట్ నెం.20, పడమర: ప్లాట్ నెం.18.**

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కోసం కెనరా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్‌లో (www.canarabank.com) "E-Auction" లింకును క్లిక్ చేయాలి లేదా శ్రీ రక్షిష్ రావత్, చీఫ్ మేనేజర్, అమీర్‌పేట్-2, హైదరాబాద్ బ్రాంచ్ వారిని ఫోన్ నెం.040-23416796, 23416798, మొబైల్ నెంబర్: 9440905029 అన్ని పనిదినాల్లో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చును.

గమనిక: గౌరవ డిఆర్‌టి-2, హైదరాబాద్ వారి యొక్క ఎస్ఎ 53/2023 యొక్క ఆదేశాలకు లోబడి విక్రయం నిర్వహించబడును.

తేది:01-02-2024, ప్రదేశం : హైదరాబాద్ **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి& సీవరేజ్ బోర్డు

చీఫ్ జెనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్) వారి కార్యాలయం ఆపరేషన్ & మెయింటెనన్స్, సర్కిల్ నెం.1, గోషామహల్, హైదరాబాద్-500012.

సం. సిజిఎం(ఇ)/ఓ& ఎం సిఐ/డివి/2023-24/ తేది: 02.02.2024

ఇపిటి సం. / టెండరు ఐడి	మొత్తాలు
ఇపిటి సం. 395 టెండరు ఐడి: 494360 — <u>పని పేరు</u>: ఓ& ఎం డివిజన్-1 యొక్క సబ్-డివిజన్-4, చందూలాల్ బరాదరి సెక్షన్ పరిధిలో, జమాల్ బీ తాకియా, ఇ.నం.19-2-600 నుండి 19-2-589 వద్ద సీవరేజి సిస్టమ్‌ను మెరుగుపరుచుట కొరకు 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి మెయిన్ లైన్ యొక్క రీమోడలింగ్ చేయుట.	రూ. 18,82,306/-
ఇపిటి సం. 396 టెండరు ఐడి: 494389 — <u>పని పేరు</u>: ఆపరేషన్ & మెయింటెనెన్స్ డివిజన్-1 యొక్క సబ్-డివిజన్-4, చందూలాల్ బరాదరి సెక్షన్ పరిధిలో, ఇ.నం.19-2-24/39 ఎక్స్-కార్పొరేటర్ ఎం.ఎ. గఫ్ఫార్ అలి బేగ్ నుండి 19-2-24/19/1/ఎ గోల్డ్ జిమ్, కాలాపత్తర్ వద్ద 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి పైపులైన్ వేయుటతో సిల్టెడ్ ఎస్‌డబ్ల్యుజి పైపులైన్ మరియు ప్రస్తుత 200మి.మీ.ల వ్యాసం దెబ్బతిన్న పైపులైన్ యొక్క రీమోడలింగ్.	రూ. 22,55,203/-
ఇపిటి సం. 397 టెండరు ఐడి: 494411 — <u>పని పేరు</u>: ఆపరేషన్& మెయింటెనెన్స్ డివిజన్-1 యొక్క సబ్-డివిజన్-4, చందూలాల్ బరాదరి సెక్షన్ పరిధిలో మనీష్ స్కూల్ ఇందిరా నగర్ దగ్గర ఇ.నం.19-2-21/11/ఎఫ్/96/1 నుండి 19-2-21/11/1/బి/6/1 వద్ద సీవరేజి సిస్టమ్ మెరుగుపరుచుట కొరకు 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి మెయిన్ లైన్ వేయుట.	రూ. 13,91,201/-
ఇపిటి సం. 398 టెండరు ఐడి: 494424 — <u>పని పేరు</u>: ఆపరేషన్స్& మెయింటెనెన్స్ డివిజన్-1 యొక్క సబ్ డివిజన్-1, హసన్ నగర్ సెక్షన్ పరిధిలో బిస్మిల్లా హోటల్, హలీమా మసీదు వెనుక వైపు మహబూబ్ నగర్ దగ్గర ఇ.నం.4-20-129, 4-21-20/1/ఎ, 4-20-152/1/ఎ, 4-21-27, 4-20-167, 4-20-44, 4-21-43, 4-21-45 వద్ద 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవెర్ లైన్‌తో ప్రస్తుత 200మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవరేజ్ మెయిన్ యొక్క రీమోడలింగ్ (ఎస్‌సి కాంట్రాక్టర్లుకు కొరకు మాత్రమే రిజర్వుచేయబడినది)	రూ. 12,39,956/-
ఇపిటి సం. 399 టెండరు ఐడి: 494455 — <u>పని పేరు</u>: ఆపరేషన్స్& మెయింటెనెన్స్ డివిజన్-1 యొక్క సబ్-డివిజన్-1, హసన్ నగర్ సెక్షన్ పరిధిలో మహమూద్ నగర్, అల్తాఫ్ హోటల్ దగ్గర, విహార్ భాయి గల్లి, ఇ.నం.4-20-140, 4-20-137, 4-20-133, 4-20-152/ఎ మరియు ఇ.నం.4-20-143, 4-20-144, 4-20-149 వద్ద 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవర్ లైన్‌తో ప్రస్తుత 200మి.మీ. వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవరేజి మెయిన్ యొక్క రీమోడలింగ్.	రూ. 12,66,889/-
ఇపిటి సం. 400 టెండరు ఐడి: 494464 — <u>పని పేరు</u>: ఆపరేషన్స్ & మెయింటెనెన్స్ డివిజన్-1 యొక్క సబ్-డివిజన్-1, హసన్ నగర్ సెక్షన్ పరిధిలో మహబూబ్‌నగర్ ఇ.నం.4-19-167, 4-19-169, 4-19-169, 4-19-173/ఎ, 4-19-171, 4-19-172, 4-19-169/1, 4-20-196/1, 4-20-182, 4-20-195/1, 4-20-179/3, 4-20-195/2/1 వద్ద కొత్త 300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవర్ లైన్ వేయుటతో దెబ్బతిన్న 200/300మి.మీ.ల వ్యాసం ఎస్‌డబ్ల్యుజి సీవర్‌లైన్ యొక్క రీమోడలింగ్ (ఎస్‌టి కాంట్రాక్టర్ల కొరకు మాత్రమే రిజర్వు చేయబడినది)	రూ. 11,73,201/-
ఇపిటి సం. 340 టెండరు ఐడి: 493512 — <u>పని పేరు</u>: ఓ& ఎం డివిజన్ నం.3, సబ్-డివిజన్-1, పేట్‌పేట్ సెక్షన్ పరిధిలో పరమౌంట్ కాలనీ దగ్గర, ఫ్రెండ్లీ సూపర్ మార్కెట్, ఇ.నం.8-1-398/పిఎం/297, 8-1-398/పిఎం/317 మరియు 318, 8-1-398/పిఎం/323, 8-1-398/పిఎం/355, 8-1-398/పిఎం/353, 8-1-398/పిఎం/368/1, 8-1-398/పిఎం/348, 8-1-398/పిఎం/225, 8-1-398/పిఎం/372/1/ఎ/1, 8-1-398/పిఎం/373, 8-1-398/పిఎం/346/ఎ, 8-1-398/పిఎం/340 వద్ద 200మి.మీ.ల వ్యాసం నీటి సరఫరా లైను పొడిగించుట మరియు 150మి.మీ. వ్యాసం, 100మి.మీ.ల వ్యాసం నీటి సరఫరా లైన్లు వేయుట.	రూ. 20,34,405/-

రిమార్కులు: తదుపరి వివరాలను సిజిఎం (ఇ)/ఓ.& ఎం.సి-1, గోషామహల్, హైదరాబాద్ వారి కార్యాలయం (సింగిల్ కవర్ సిస్టమ్) నుండి పొందవచ్చును.

1. బిడ్ వివరాలు& పత్రాలు **తేది: 02.02.2024 సా॥ 4.00గం.** ల నుండి ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంటాయి మరియు బిడ్ దాఖలుచేయు ముగింపు తేది& సమయం **తేది: 09.02.2024న సా॥04.00గం.లు.**
2. కాంట్రాక్టర్లు/ సంస్థలు తప్పని సరిగా సమాచారాన్ని 'జిప్' ఫార్మేట్‌లో అప్‌లోడ్ చేయవలసిందిగా కోరబడుచున్నది.
3. తదుపరి వివరాలను @https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- చీఫ్ జెనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్), ఓ& ఎం సర్కిల్-1, గోషామహల్, హైదరాబాద్-012.

కస్టమర్ కేర్ సెంటర్: డయల్: 155313.

బహిరంగ ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్ళి హెసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. సంబంధిత దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు సమాచారం ఇచ్చే ఉద్దేశంతో ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	ఎస్ సూపర్ స్టోర్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: రాఘవేంద్ర సనపేగు& షరాన్ కె/ 13-319, పోరంకి, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521137/ 236805001556.	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.204, మొదటి అంతస్తు, దీన్ని యొక్క ప్లింత్ ఏరియా 1578.65చ.అ. కామన్ ఏరియా సైట్ విస్తీర్ణం 50.0, దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 48చ.గ. లేదా 40.13 చ.మీ. మొత్తం విస్తీర్ణం 872.5 చ.గ లేదా 729.52చ.మీ. "సుబేదార్ ప్లాజా" అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్, డోర్ నెం.12-39, అస్సెస్‌మెంట్ నెం.5883, ఆర్ఎస్ నెం.467/6 (ట్యాక్స్ రిసీట్ డోర్ నెం.12-39, అస్సెస్‌మెంట్ నెం.5883), పోరంకి గ్రామపంచాయతీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ జ్యూరిస్డిక్షన్, ఆంధ్రప్రదేశ్, సదరు ఆస్తి సంగేపు రాఘవేంద్ర, తండ్రి: వీడుకొండలు స్వాధీనంలో ఉన్నది. ఇది కవర్ చేయబడిన డాక్యుమెంట్ నెం.5480/2021, స్థలం యొక్క హద్దులు: తూర్పు: పెనమలూరు-చోడవరం జిల్లా ప్రజాపరిషత్ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పడమర: కిలారు మల్లికార్జునరావు యొక్క ఆస్తి, ఉత్తరం: సబిరున్నీసా యొక్క ఆస్తి, ఫ్లాట్ యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్.	20, డిసెంబర్,2023 రూ. 61,66,054.00/-	26/10/ 2023
2.	ఇండియన్ హైవేస్ కెరీర్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని:నంద్ కిషోర్ మునిరామ్, మోహిత్ నంద్ కిషోర్/ సర్వే నెం.131 మరియు 132, నీరజ్ ఇంటర్నేషనల్ స్కూల్, కంద్లకోయ గ్రామం, మేడ్చల్, సికింద్రాబాద్- 501401/ 279805500252.	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఫ్లాట్ నెం.303, మూడో అంతస్తు, విస్తీర్ణం 996చ.అ. ఆర్సీసీతో కూడిన నిర్మాణం యొక్క కామన్ ఏరియా, కారు పార్కింగ్ యొక్క విస్తీర్ణం 84చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణం 27.0చ.గ. మొత్తం విస్తీర్ణం 1000 చ.గ. స్టిల్ట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన భవనం, 4పై అంతస్తులు, భవనంతో కలుపుకొని "శ్రీ రాజ్ రెసిడెన్సి" హుడా ఆమోదిత ప్లాన్, దీని యొక్క లేఖ నెం.2384/పి4/హెచ్/2003, తేది:07-05-2003 మరియు కెంపల్లి గ్రామ పంచాయతీ, దుండిగల్ గండిమైసమ్మ తల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: (విస్తీర్ణం 27.0 చ.గ.)హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై (ఫ్లాట్ నెం.302), తూర్పు: కారిడార్ (ఫ్లాట్ నెం.304), పడమర: ఓపెన్ టు స్కై	21, డిసెంబర్,2023 రూ. 22,15,184.00/-	12/10/ 2023
3.	చంద్ర ప్రియా రోలింగ్ షట్టర్స్ అండ్ స్టీల్ ట్రేడర్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: ప్రియా ప్రశాంత్ దామం/ఇంటి నెం.1-10-1-216/8/1, కృష్ణా నగర్, చక్రీపురం, కుషాయిగూడ, హైదరాబాద్- 500062/ 131805500977.	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం రెసిడెన్షియల్ ఆస్తి యొక్క డోర్ నెం.26-1-1722-8, సర్వే నెం.407, అస్సెస్‌మెంట్ నెం.1031067468, ఫ్లాట్ నెం.11, రోడ్ నెం.1910, వార్డు నెం.26-1, మొత్తం విస్తీర్ణం 2841చ.అ. కొండయపాలెం, నెల్లూరు, విజయవాడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524004. మరియు హద్దులు: (ప్రాంతపు విస్తీర్ణం 2841చ.అ.) హద్దులు: ఉత్తరం: 33అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం.407/పిలోని స్థలం, తూర్పు: సర్వే నెం.407/పిలోని వెంకటరావునకు చెందిన నివాసం, పడమర: ఇంగిలెల మురళికి చెందిన ఫ్లాట్ నెం.10లోని నివాసం.	20, డిసెంబర్,2023 రూ. 15,30,245.00/-	02/10/ 2023
4.	శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: తిరుపతమ్మ చదువుల, కోటేశ్వర్ రావు చదువుల, చదువుల సూర్య నారాయణ& లక్ష్మీ చదువుల/ 7-7-221/2, నాగేంద్ర నగర్, జగిత్యాల, టిఆర్ఎస్ కార్యాలయం దగ్గర.హైదరాబాద్, కరీంనగర్- 505327/ 280805006868.	ఆస్తి నెం.1: డోర్ నెం.7-7-223/1/డిలోని నివాసం, మున్సిపల్ అస్సెస్‌మెంట్ నెం.1101019771, ఫ్లాట్‌పై ఉన్న నివాసం యొక్క విస్తీర్ణం 256చ.గ. లేదా 214చ.మీ. సర్వే నెం.598,మోతె గ్రామం, దీని యొక్క హద్దులు: తూర్పు: పులి చిన్న నర్సింగం యొక్క స్థలం, పడమర:16' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఫోటిమియా యొక్క స్థలం, దక్షిణం: ఎస్.నర్సింహులు యొక్క స్థలం. ఆస్తి నెం.2: ఆస్తికి సంబంధించి డోర్ నెం.7-7-221/ఎ/మి/2తో కూడిన నివాసం, ఆస్తి యొక్క ట్యాక్స్ అస్సెస్‌మెంట్ నెం.1101020201, ఫ్లాట్ నెం యొక్క విస్తీర్ణం 208.44చ.గ. లేదా 174.28చ.మీ. సర్వే నెం.634, మోతె గ్రామం, జగిత్యాల మున్సిపాలిటీ పరిధి, జగిత్యాల పట్టణం మరియు జిల్లా, హద్దులు: తూర్పు:18' వెడల్పు రోడ్డు, పడమర: కందాల నర్సింహ యొక్క స్థలం, ఉత్తరం: 14' వెడల్పు రోడ్డు (ఇంటి నెం.7-7-223కు దగ్గర), దక్షిణం: చదువుల కోటేశ్వర రావు యొక్క స్థలం.	21, డిసెంబర్,2023, రూ. 37,43,818.00/-	11/10/ 2023
5.	దర్శన్ టెలికామ్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమానులు: నీలేష్ జైన్,మనోజ్ కుమార్ జైన్& సంతోష్ జైన్, చుకి దేవి& నీరజ్ జైన్/ గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం.1-8-50/3/7, ఫ్లాట్ నెం.49పి, పుండరీకమ్, పిజి రోడ్డు, కృష్ణా నగర్ కాలనీ, సికింద్రాబాద్-500003/ 112105000850.	ఆస్తికి సంబంధించి జెబి విల్లాలోని భవనం యొక్క ఎంసిహెచ్ నెం.1-8-285& 286, సింధి కాలనీ, పిజి రోడ్డు, సికింద్రాబాద్. 3300చ.అ. మరియు కారు పార్కింగ్ ఏరియా 80చ.అ. సెల్లారు ఫ్లోర్‌తో కలుపుకొని, యుడిఎస్‌తో కూడిన స్థలం యొక్క విస్తీర్ణం 64చ.గ. మొత్తం విస్తీర్ణం 756చ.గ. ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: పార్క్, దక్షిణం: మెఘరాజ్ బి.సంజ్‌నాని యొక్క ఆస్తి, తూర్పు: 25'వెడల్పు రోడ్డు, పడమర:25' వెడల్పు ర ఓడ్డు. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: దారిచ దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.102.	21, డిసెంబర్, 2023, రూ. 19,99,031.00/-	10/09/ 2023
6.	పూసపాటి బల్క్ ఎస్ఎంఎస్ సర్వీసెస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న పార్టనర్స్: పూసపాటి రామ్‌కుమార్& పూసపాటి అనిత/ నెం.8-3-222/8/సి/1, పాపు 3వ అంతస్తు, హైదరాబాద్-500045/ 007505013844.	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం రెసిడెన్షియల్ ఆస్తి యొక్క ఇంటి నెం.2-1-192, రజకవీధి, ఖమ్మం, ఆస్తితో కూడిన నివాసం యొక్క గ్రౌండ్, మొదటి అంతస్తు, నిర్మిత విస్తీర్ణం 541.72చ.అ. దీని యొక్క నెం.2-1-192, స్థలం యొక్క విస్తీర్ణం74చ.గ. రంగవారి వీధి, (రజక వీధి) ఖమ్మం పట్టణం మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు ట్యాక్స్ రిసీట్ నెం.1106013625, తేది:28-09-2018, ఎన్‌పిడిసిఎల్ సర్వీస్ కనెక్షన్ 02103-62333, 02103-66222 మరియు రెండింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలతో పాటుగా, ఫిక్చర్స్ ఫిట్టింగ్స్ మరియు ప్లాంట్ అండ్ మెషినరీ, భూమిపై ఉన్న నిర్మాణాలు వర్తమానంలో ఉన్నవి మరియు భవిష్యత్‌లో ఉన్నవి కలుపుకొని పేర్కొనబడింది, (దీని యొక్క విస్తీర్ణం 541.72చ.అ.) హద్దులు: ఉత్తరం: కోటయ్య మరియు వెంకన్న యొక్క నివాసం, దక్షిణం: మామిడాల దుర్గా యొక్క నివాసం, తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: పి.వెంకన్న యొక్క నివాసం.	21, డిసెంబర్, 2023, రూ. 21,76,336.00/-	02/09/ 2023
7.	మహాలక్ష్మి మెడికల్ ఏజెన్సీస్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న పార్ట్‌నర్స్: రుషికేష్ విబెస్& వాసవి గోవింద్, విబెమ్ దినేష్/ ఇంటి నెం.1611 511 డి 77, గ్రౌండ్ ఫ్లోర్, శాలివాహన నగర్, మూసారాంబాగ్, హైదరాబాద్-500036/ 000805023622.	(లోన్ డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఇంటి నెం.2-3-70/2, ఫ్లాట్ నెం.2, విస్తీర్ణం 334.75చ.గ. బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్-500036 మరియు రెండింటిని కలుపుకొని భవనాలు మరియు నిర్మాణాలతో పాటుగా ప్లాంట్ అండ్ మెషినరీతో పాటుగా భూమికి అటాచ్ చేయబడిన నిర్మాణాలతో పాటుగా వర్తమానంలోని మరియు భవిష్యత్‌లోని వాటిని కలుపుకొని పేర్కొనబడింది (విస్తీర్ణం 334.75చ.గ.) హద్దులు: ఉత్తరం: పొరుగువారి నివాసం, దక్షిణం: ఇంటి నెం.2-3-70/1, ఫ్లాట్ నెం.1&20 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఇంటి నెం.2-3-70/1, పడమర: ఇంటి నెం.2-3-66/3.	20, డిసెంబర్, 2023, రూ. 57,62,195.00/-	26/10/ 2023

సర్ఫేస్ట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 03 ఫిబ్రవరి, 2024
ప్రదేశం:హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

TCI LEADERS IN LOGISTICS

CIN: L70109TG1995PLC019116

రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, అశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003, తెలంగాణ.
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గుర్గావ్-122001, హర్యానా. టెలి: +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com,Website: www.tcil.com

(రూ.మిలియన్లలో ఈపీఎస్ మినహా)

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం
	31-12-23	30-09-23	31-12-22	31-12-23	31-12-22	31-03-23	31-12-23	30-09-23	31-12-22	31-12-23	31-12-22	31-03-23
	(ఆడిట్‌చేయనవి)					(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేయనవి)					(ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	9,445	9,120	9,097	27,440	25,914	34,925	10,115	10,048	9,737	29,746	28,215	38,128
కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (పన్ను,మినహాయింపుగల ఐటంలకు ముందు)	1,055	757	1,053	2,740	2,589	3,439	728	772	874	2,262	2,364	3,230
కూడిక:జెవి అండ్ అసోసియేట్స్‌లో నికర లాభం/(నష్టం)లో షేర్	-	-	-	-	-	-	182	202	102	558	338	444
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్నుకుముందు మినహాయింపుగల ఐటంల తరువాత	1,055	757	1,053	2,740	2,589	3,429	910	974	976	2,820	2,702	3,640
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్ను తరువాత	956	670	953	2,459	2,294	3,035	802	878	865	2,512	2,382	3,206
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	945	658	943	2,425	2,265	2,995	781	868	871	2,468	2,368	3,192
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/-)	155	155	155	155	155	155	155	155	155	155	155	155
బ్యాలెన్స్ షీట్‌ప్రకారం ఇతర ఈక్విటీ	-	-	-	17,677	14,981	15,522	-	-	-	19,037	16,240	16,863
వాటా ఒక్కింటికి రాబడి -ఇపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో												
వాటా ఒక్కింటికి రాబడి	12.32	8.63	12.31	31.68	29.62	39.18	10.23	11.21	11.08	32.05	30.45	40.96
డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	12.27	8.60	12.26	31.57	29.51	39.05	10.19	11.17	11.03	31.94	30.34	40.83
సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా	-	-	-	398	335	346	-	-	-	398	335	346

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో దాఖలు చేసిన ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.tcil.com) పై అందుబాటులో ఉంటాయి.
2) 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 02 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద రు ఆర్థిక ఫలితాలపై 'పరిమిత సమీక్ష'ను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

ప్రదేశం: న్యూ ఢిల్లీ
తేది: 02 ఫిబ్రవరి, 2024

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరపున
వినీత్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

యస్ బ్యాంక్ లిమిటెడ్

YES BANK

<u>రిజిస్టర్డు ఆఫీస్</u> : యస్ బ్యాంక్ లిమిటెడ్, యస్ బ్యాంక్ హౌస్, ఆఫ్ వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, శాంతాక్రజ్ ఈస్ట్, ముంబాయి-400055.

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **యస్ బ్యాంక్ లిమిటెడ్**, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న దిగువ తెలిపిన బకాయిలను సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/హామీదారులను కోరుతూ క్రింద తెలిపిన **డిమాండ్ నోటీసులను** జారీచేసినారు.

ఋణగ్రహీతలు/ హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ నోటీసుల ద్వారా ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను దిగువ తెలిపిన విధంగా **యస్ బ్యాంక్ లిమిటెడ్**, వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

శ్రీ రవీందర్ ఉదారి (ఋణగ్రహీత), శ్రీమతి కవిత ఉదారి మరియు మెస్సర్స్ కెకె ఎంటర్‌ప్రైజెస్ (సహ-ఋణగ్రహీతలు)

<u>ఋణ ఖాతా నెం.:</u> **Loan Account No.AFH000600233847**

<u>13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు తేది :</u> **15.06.2023**

<u>బకాయి మొత్తం : (రూ.):</u> **తేది.12.06.23 నాటికి రూ.36,79,274.83/-** (అక్షరాలా ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)

స్వాధీనత తేది : 30.01.2024.

తనఖా ఉంచిన ఆస్తుల వివరములు: తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో, బోడుప్పల్ గ్రామంలో సర్వే నెం.211 & 212లలో ప్లాట్ నెం.20 భాగంలో గల 177.77 చ॥గ॥ లేదా 148.62 చ॥మీ॥ల విస్తీర్ణంలోని గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లో ఇంటి నెం.8-30/ఎస్/4తో కూడిన యావదాస్తికి **హద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.20 భాగం, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** 35' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.15.

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన అన్ని బకాయిలు, కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అయిన అన్నిరకాల ఖర్చులను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిని ఒకవేళ బహిరంగ ప్రకటన/టెండర్/ప్రయివేట్ ఒప్పందంకు సంబంధించిన నోటీసు ప్రకటన తేదీ కంటే ముందుగా ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించినట్లయితే సెక్యూర్డ్ ఆస్తిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించడం జరగదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి బకాయిలను రాబట్టుకునే క్రమంలో ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవని తెలియజేయడమైనది.

తేది : **30.01.2024**
స్థలం : హైదరాబాద్

సం/-(అధీకృత అధికారి)
YES బ్యాంక్ లిమిటెడ్

SUVEN LIFE SCIENCES LIMITED

Regd Off: 8-2-334, SDE Serene Chambers, 6th Floor, Road No. 5, Avenue 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India CIN: L24110TG1989PLC009713
Tel: 91 40 2354 1142 / 3311 / 3315 Fax: 91 40 2354 1152
email: investorservices@suven.com website: www.suven.com

కంపెనీ యొక్క సభ్యుల యొక్క శ్రద్ధ వహించడం కోసం పోస్టల్ బ్యాలెట్ నోటీసు

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 మరియు సెక్షన్ 110లోని నిబంధనల ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనల మేరకు, ఎప్పటికప్పుడు సవరించబడిన నిబంధనలు ('ద యాక్ట్') తో పాటు కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ('ద రూల్స్') లోని రూల్ 22 నిబంధనల ప్రకారం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం జారీ చేసిన ('ఎంసిఎ') సర్క్యులర్స్‌కు సమ్మతిగా జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది.8 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది.13 ఏప్రిల్, 2020 మరియు ఇతర సంబంధిత సర్క్యులర్స్, వీటితో పాటుగా జనరల్ సర్క్యులర్ నెం.09/2023, తేది:25,సెప్టెంబర్,2023 ('ఎంసిఏ సర్క్యులర్లు'), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్ఎస్-2) మరియు సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ రెగ్యులేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం మరియు సవరించబడిన నిబంధనలు మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలు, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ (చట్టబద్ధమైన మాడిఫికేషన్లు లేదా రీఎనాక్ట్‌మెంట్‌లు కాలానుగుణంగా సవరించబడిన నిబంధనల ప్రకారం) కంపెనీ వారు ఈ నోటీసును జారీ చేశారు.

కంపెనీ యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా పోస్టల్ బ్యాలెట్ నోటీసు తేది:30,జనవరి,2024 ప్రకారం నోటీసులో పేర్కొన్న తీర్మానం/తీర్మానాలకు అనుగుణంగా నోటీసును ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడం జరిగింది, కార్పొరేట్ వ్యవహారా మంత్రిత్వశాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు సమ్మతిగా, కంపెనీ వద్ద రిజిస్టర్ చేయబడిన/ కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కెఫిన్ టెక్") వద్ద రిజిస్టర్ చేయబడిన ఇ-మెయిల్ ఐడీలకు పోస్టల్ బ్యాలెట్ యొక్క నోటీసు పంపబడినవి. కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్/ట్స్ వారికి అనగా కటాఫ్ తేదీ నాటికి అనగా **26, జనవరి,2024 తేదీన, శుక్రవారం** నాటికి లెక్కించబడింది. కంపెనీ వారు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క బట్వాడా ప్రక్రియను శుక్రవారం, 02,ఫిబ్రవరి,2024 తేదీన పూర్తి చేసింది.

క్ర.సం.	తీర్మానం యొక్క వివరణ:
1.	ప్రత్యేక తీర్మానం: డాక్టర్ వజ్జా సాంబశివరావు (డిఐఎన్:09233939) గారిని స్వతంత్ర్య డైరెక్టర్‌గా నియమించడం.

పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన సమాచారం కంపెనీ యొక్క యొక్క వెబ్‌సైట్ www.suven.com వద్ద మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క సంబంధిత సెక్షన్ వద్ద www.bseindia.comవద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.nseindia.com.వద్ద మరియు కెఫిన్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా https://evoting.kfintech.com వద్ద కూడా వివరాలను పొందవచ్చును. సభ్యులు ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందలేదో వారంతా దయచేసి పైన పేర్కొన్న వెబ్‌సైట్స్‌ను సందర్శించి డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

పోస్టల్ బ్యాలెట్‌లో పొందుపర్చిన డాక్యుమెంట్‌లను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా తనిఖీ కోసం రిఫర్ చేయవచ్చును మరియు అలాంటి డాక్యుమెంట్‌లను తనిఖీ చేయాలని కోరే సభ్యులంతా దయచేసి investorservices@suven.com వెబ్‌సైట్ వద్ద సందర్శించగలరు.

ఇ-ఓటింగ్ సూచనలు:

పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పొందుపర్చిన ప్రతిపాదిత తీర్మానం/తీర్మానాలపై తమ సభ్యులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ("ఇ-ఓటింగ్") ద్వారా ఓటు నమోదు చేసే అవకాశం కల్పించబడుతుంది. **రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క సమ్మతి లేదా ప్రతిసమ్మతి మాత్రమే పరిగణించబడుతుంది.** కంపెనీ వారు కెఫిన్‌టెక్ సర్వీసెస్ వారిని ఇ-ఓటింగ్ సౌకర్యం నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేశారు. సభ్యులంతా దిగువ పేర్కొన్న పిరియడ్‌లో వారి యొక్క ఓటును నమోదు చేయవచ్చును.

ఇ-ఓటింగ్ ప్రారంభం	సోమవారం, 05,ఫిబ్రవరి, 2024 ఉ.గం.9-00 (ఐఎస్‌టి)
ఇ-ఓటింగ్ ముగింపు	మంగళవారం, 05,మార్చి,2024 సా.గం.5-00 (ఐఎస్‌టి)

పైన పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత ఇ-ఓటింగ్ విధానం అనుమతించబడదు మరియు ఇ-ఓటింగ్ యొక్క మాడ్యూల్‌ను కెఫిన్ టెక్ వారు పైన పేర్కొన్న నిర్దిష్ట గడువు ముగిసిన అనంతరం నిలిపివేస్తారు.

కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కల్గివున్న సభ్యులు, భౌతిక రూపంలో కల్గివున్న వారు మరియు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో వీరంతా అనుసరించాల్సిన పద్ధతులు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనబడినవి. సభ్యులు ఎవరైతే వారి యొక్క యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను మర్చిపోయారో వారంతా తిరిగి పొందేందుకు అనుసరించాల్సిన పద్ధతులు సంబంధిత నోటీసులో పేర్కొనబడినవి.

సభ్యులు యొక్క రిజిస్టర్‌లో/ లబ్దిదారులైన యజమానుల యొక్క రిజిస్టర్‌లో పేరు నమోదై ఉన్నవారంతా, డిపాజిటరీల ద్వారా నిర్వహించబడు రిజిస్టర్‌లో కటాఫ్ తేదీ నాటికి నమోదై ఉన్నవారంతా అర్హులు. కటాఫ్ తేదీ నాటికి సభ్యుడిగా నమోదు కానివారు, ఈ యొక్క పోస్టల్ బ్యాలెట్ నోటీసును కేవలం సమాచారంగా మాత్రమే భావించాల్సిందిగా కోరడమైనది.

<u>ఇ-మెయిల్ చిరునామా యొక్క అప్డేటింగ్/ రిజిస్టరింగ్:</u>

ఎ) భౌతిక రూపంలో కంపెనీలో వాటాలను కల్గివున్నవారు/ ఎవరైతే కంపెనీ వద్ద వారియొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను అప్డేట్ చేసుకోలేదో వారంతా ఫామ్ ఐఎస్ఆర్-1 వద్ద రిజిస్టర్ చేసుకోవాలి/ అప్డేట్ చేసుకోవాలి (దీని యొక్క సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suven.com వద్ద కూడా అందుబాటులో ఉంటుంది) మరియు సంబంధిత డాక్యుమెంట్లను కెఫిన్ టెక్నాలజీ వారికి einward.ris@kfintech.com వద్ద పంపించాలి లేదా దీనితో పాటుగా సంబంధిత డాక్యుమెంట్‌ను కెఫిన్ టెక్, సెలేనియం టవర్-బి, ఫ్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032 వద్ద సంప్రదించాలి.

బి) కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కల్గివున్నవారంతా, ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను రిజిస్టర్ చేసుకోలేదో/అప్డేట్ చేసుకోలేదో వారంతా ఎవరైతే వారి యొక్క డీమాట్ ఖాతాలను కల్గివున్నారో వారంతా డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలి/ అప్డేట్ చేసుకోవాలి.

ఒకవేళ ఇ-ఓటింగ్ యొక్క చివరి **తేదీ:05, మార్చి,2024, మంగళవారం** రోజున తీర్మానానికి ఆమోదం లభించినట్లయితే పాస్ అయినట్లుగా పరిగణించాల్సి ఉంటుంది. గురువారం, 07, మార్చి,2024 తేదీన లేదా అంతకంటే ముందుగా ఇ-ఓటింగ్ ఫలితాలు ప్రకటించబడును మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.suven.com వద్ద మరియు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్ https://evoting.kfintech.com వద్ద ప్రదర్శించబడును. అదేవిధంగా ఫలితాలను ఏకకాలంలో స్టాక్ ఎక్స్ఛేంజెస్‌కు తెలియజేయబడును మరియు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద కూడా ప్రదర్శించబడును.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఉత్పన్నమయ్యే ప్రశ్నల కోసం సభ్యులంతా 'హెల్ప్' సెక్షన్ వద్ద సంప్రదించాలి మరియు ఎఫ్ఏక్యూస్‌ను/ఇ-ఓటింగ్ మాన్యుయేల్‌ను రిఫర్ చేసుకోవాలి. దీనికి సంబంధించి డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద సంప్రదించి ఇ-ఓటింగ్ యొక్క కెఫిన్ టెక్నాలజీస్ వెబ్‌సైట్ https://evoting.kfintech.com వద్ద నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి/ఫిర్యాదుల కోసం దిగువ వారిని సంప్రదించగలరు.

శ్రీమతి సి.శోభా ఆనంద్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్

కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలేనియం టవర్ బి, ఫ్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032, ఇ-మెయిల్: evoting@kfintech.com ఫోన్ నెం.+91 40 6716 2222, టోల్ ఫ్రీ నెంబర్: 1800 309 4001

హైదరాబాద్ 02, ఫిబ్రవరి, 2024

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల యొక్క ఆదేశాల మేరకు
SUVEN LIFE SCIENCES LIMITED
సం/-
ప్రేమిక్ సోని
కంపెనీ సెక్రెటరీ
ఎం.నెం.ఎఫ్12400



మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లేచి నిలబడగానే అందరిలోనూ ఒకటే ఉత్కంఠ. బడ్జెట్ దేనిపై దృష్టి సారిస్తుందనే విషయంపై ఆతృత. ఇది ఓట్-ఆన్-అకౌంట్ మినహా మరేమీ కాబోదని కొందరు పెదవి విరిచారు కూడా. ఎందుకంటే ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఓ ప్రకటన చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌నే ప్రవేశపెడుతుందని చెప్పారు. అంతేకాదు...ఎన్నికల్లో విజయంపై ధీమా కూడా వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను సమర్పిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌ను ఒకసారి పరిశీలిద్దాం....

ఓట్ల వేటలో అంకెల గారడీ...

బడ్జెట్‌లో నిర్మలమ్మ మాయా జాలం


● తొమ్మిది నెలలు నత్తనడక... ఆపై కుందేలు పరుగు ● చివరి త్రైమాసికంలోనే అధిక ఖర్చు ● ఎన్నికల ప్రయత్నాల్లో తలమునకలు

న్యూఢిల్లీ : గడచిన పది సంవత్సరాల కాలంలో దేశాన్ని రెండు దఫాలు ఏలిన మోడీపై ప్రశంసల వర్షం కురిపించేలా బడ్జెట్ ప్రసంగం ఉంటుందని అందరూ భావించారు. బడ్జెట్ ప్రసంగం కొన్ని సంవత్సరాలుగా రెండు భాగాలుగా కొనసాగుతోంది. మొదటి భాగం ప్రభుత్వం ఇప్పటికే అవలంబించిన లేదా అవలంబించాల్సిన విధానాలను గురించి ఏకరువు పెడుతూ విసుగు పుట్టిస్తోంది. అయితే ఈ భాగంలో వనరుల సమీకరణ, కేటాయింపులు, అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాల ప్రస్తావనే ఉండదు. ఇది ఆందోళన కలిగించే విషయం. రాబోయే సంవత్సరానికి సంబంధించి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా ఇదే తరహాలో ఉంది. ఈ బడ్జెట్ ప్రధానంగా సంక్షేమ పథకాలపై దృష్టి కేంద్రీకరించింది.' గృహ వసతి నుండి ఆహారం వరకూ...ఈ పథకాలన్నీ ప్రధానమంత్రి రూపొందించినవే. అయితే ఇలాంటి పథకాలనే బీజేపీ యేతర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసినప్పుడు వాటిని 'తీపి బహుమతి' సంస్కృతికి ప్రతినిధులు అంటూ ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. అలాంటప్పుడు అవి కూడా బీజేపీ ప్రభుత్వాలకు సంబంధించి తీపి బహుమతులే అవుతాయి కదా!

ప్రభుత్వ పనితీరును అంచనా వేయాలంటే...

బడ్జెట్‌లోని రెండో భాగం ద్రవ్యలోటు, జీడీపీ నిష్పత్తులు వంటి అంశాలతో కూడి ఉంటుంది. మౌలిక సదుపాయాలు, సంక్షేమంపై పెట్టే ఖర్చును ఇందులో తెలియజేస్తారు. ద్రవ్యలోటును తగ్గిస్తామని, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమానికి అధిక నిధులు కేటాయి స్తామని హామీలు గుప్పి స్తారు. అయితే ప్రభుత్వ పని తీరును అంచనా వేయా లంటే రాబోయే సంవత్సరానికి చేయబోయే కేటాయింపులను కాకుండా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిపిన కేటాయింపులు, చేసిన వాస్తవ వ్యయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఇటీవలి కాలంలో ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశ పెడుతున్న బడ్జెట్లను పరిశీలిస్తే ఆర్థిక సంవత్సరపు సవరించిన అంచనాలలో మార్చి 31 వరకూ పొడిగించిన ఆర్థిక సంవత్సరపు చివరి త్రైమాసికానికి సంబంధించిన అంచనాలను చేరుస్తున్నారు. కాబట్టి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి మూడు త్రైమాసికాలలో వివిధ పద్దుల కింద పెట్టిన వాస్తవ వ్యయపు అంచనాలనే పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.



వ్యవసాయ రంగానికి కేటాయింపులు


వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు సంబంధించి ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాలకు, 2023 డిసెంబర్ వరకూ జరిగిన వాస్తవ వ్యయానికి మధ్య తేడా మరింత ఎక్కువగా ఉంది. ఈ శాఖ కిందే ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం ఉంది. 2023-24లో ఈ శాఖకు బడ్జెట్‌లో చూపిన వ్యయం రూ.21,15,532 కోట్లు. సవరించిన అంచనా రూ.21,16,789 కోట్లు. డిసెంబర్ వరకూ అయిన వాస్తవ ఖర్చు సవరించిన అంచనాలో 61% అని కాగ్ తెలిపింది. ఒక్క పీఎం-కిసాన్ పథకానికే 2021-22లో రూ.166,825 కోట్లు ఖర్చు చేయగా 2022-23లో అది రూ.58,254 కోట్లకు తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.60,000 కోట్లు ఖర్చు చేయాలని బడ్జెట్‌లో లక్ష్యంగా నిర్దేశించారు. డిసెంబర్ వరకూ అయిన వాస్తవ ఖర్చుకు, బడ్జెట్‌లో సవరించిన అంచనాలకు మధ్య తేడాలను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉపాధి హామీకి కేటాయింపులు

కాగ్ అందించిన వివరాలను బడ్జెట్‌లో పూర్తి సంవత్సరానికి వేసిన అంచనాలతో పోల్చవచ్చు. ఉదాహరణకు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన అంచనాలనే తీసుకుందాం. వీటిలోనే ముఖ్యమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం చేరి ఉంది. 2023-24 సంవత్సరపు బడ్జెట్ వ్యయం రూ.1,57,545 కోట్లతో పోలిస్తే సవరించిన అంచనాలను అధికంగా...అంటే రూ.1,71,069 కోట్లుగా చూపారు. పథకానికి సరిపడా నిధులు లేవని, వేతన బకాయిలు పేరుకుపోయాయని, వేతన చెల్లింపులను ఆధార్‌తో అనుసంధానం చేయకపోవడంతో జాబ్‌కార్డు ఉన్న వారిని పనుల నుండి మినహాయించారని...ఇలా ప్రభుత్వ రకరకాల కారణాలు చెబుతోంది. కానీ బడ్జెటరీ వ్యయంతో పోలిస్తే సవరించిన అంచనాలు అధికంగా ఉండడం గమనార్హం.

సవరించిన, బడ్జెట్‌లో కేటాయించిన వ్యయాలను పోలిస్తే వాస్తవంగా ఏం జరుగుతోందో అర్థమవుతుంది. 2021-22లో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు అయిన ఖర్చు రూ.198,468 కోట్లు. 2022-23లో ఈ వ్యయం రూ.190,806 కోట్లకు తగ్గిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కార్యక్రమంపై సవరించిన అంచనా వ్యయం మరింత తగ్గింది (రూ.186,000 కోట్లు). తనది పేదల అనుకూల ప్రభుత్వమంటూ డాంబికాలు పలుకుతున్న ప్రభుత్వానికి ఈ గణాంకాలు చెంపపెట్టు వంటివి. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమంటే 2023 డిసెంబర్ వరకూ గ్రామీణాభివృద్ధి శాఖ రూ.1,07,912 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని కాగ్ నివేదిక తెలిపింది. సవరించిన అంచనాలలో చూపిన వ్యయంలో ఇది 63% మాత్రమే. దీనిని బట్టి అవగతమవుతున్నది ఏమంటే ఆర్థిక సంవత్సరపు అంచనా వ్యయంలో మూడో వంతు కంటే ఎక్కువ మొత్తం చివరి త్రైమాసికంలోనే జరుగుతోంది. అంటే మొదటి తొమ్మిది నెలలు నత్తనడక నడుస్తూ, చివర్లో కుందేలు మాదిరిగా పరిగెత్తడమన్న మాట.

ఓట్లు రాల్చే రంగాల పైనే శ్రద్ధ



రైతులు, గ్రామీణ కార్మికులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున మద్దతు ఇస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెబుతున్నారు. తన వాదనకు మద్దతుగా ఆమె సవరించిన వ్యయ అంచనాలను చూపారు. డిసెంబర్ వరకూ తక్కువ మొత్తంలో ఖర్చు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు దానిని వేగవంతం చేస్తోంది. దీని వెనుక ఎన్నికల ఎత్తుగడ ఉంది. ఏయే రంగాలపై డబ్బు ఎక్కువ ఖర్చు చేస్తే బీజేపీకి ఓట్లు పడతాయో ఆ రంగాలపై ఇప్పుడు దృష్టి సారిస్తోంది. అయితే గ్రామీణ ఉపాధి హామీ పథకంపై చేసిన వ్యయాన్ని పరిశీలిస్తే వాక్చాతుర్యంతో వాస్తవ కేటాయింపులను మరుగు పరచవచ్చునని బీజేపీ భావిస్తున్నట్లు కన్పిస్తోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 80 కోట్ల మందికి ఆహార మద్దతు అందించేందుకు ఉచితంగా రేషన్ అందిస్తానని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ వాస్తవం ఏమిటి? ఆహార సబ్సిడీ రానురానూ తగ్గిపోతోంది. 2021-22లో రూ.12,88,60 కోట్లుగా ఉన్న ఆహార సబ్సిడీ 2023-24లో రూ.12,87,194 (సవరించిన అంచనా) కోట్లకు తగ్గుతోంది. బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగానే వ్యయం చేస్తున్నామని చెబుతూనే ద్రవ్యలోటును జీడీపీలో 5.8%గా ఉంచుతామని ఆర్థిక మంత్రి చెప్పారు. ఇది బడ్జెట్ స్థాయి కంటే కొంచెం తక్కువ. తద్వారా ద్రవ్య మార్కెట్లను సంతోషపెట్టేందుకు నిర్మలమ్మ శతవిధాలా ప్రయత్నించారు. ఈ ఎత్తుగడలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు కురిపించి, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడానికి దోహదపడతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే.

కార్మిక వ్యతిరేక విధానాలపై
సమరశీల పోరు సాగించాలి

సీఐటీయూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. హేమలత పిలుపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మాట్లాడుతున్న హేమలత

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు సాగించాలని సీఐటీయూ జాతీయ అధ్యక్షులు కే హేమలత పిలుపునిచ్చారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు శుక్రవారం హన్మకొండ ఫాతిమా నగర్‌లోని బాలవికాసలో ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి. ముందుగా సీఐటీయూ పతాకాన్ని జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే.హేమలత ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కళాకారులు పాటలు పాడారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిందాబాద్.. కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి, మతతత్వ విధానాలు నశించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వర్కింగ్ కమిటీ సమావేశాలను జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జాతీయ అధ్యక్షులు కే.హేమలత మాట్లాడుతూ.. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం పెరుగుతోందని, దీని ప్రభావం మన దేశంపైన తీవ్రంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల పేద, ధనిక తారతమ్యాలు తీవ్రమవుతున్నాయని వాటి దుష్ఫలితాల వల్ల నిరుద్యోగం, దారిద్ర్యం పెరుగుతుందని విమర్శించారు. కనీస వేతనాలు ధరలకు అనుగుణంగా పెరగకపోవడం వల్ల కొనుగోలు శక్తి క్షీణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు గణనీయ లాభాలు, కార్మికుల వేతనాలు క్షీణించడం ఒక ధోరణిగా ప్రభవించిందన్నారు. వ్యవసాయరంగం గత ఐదేండ్లుగా సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. ఈ సంక్లిష్ట పరిస్థితుల్లో ఈ నెల 16న గ్రామీణ భారత్ బంద్, కార్మిక సమ్మెకు సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్మిక సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కరించలేక రామాలయ నిర్మాణం పేరుతో భావోద్వేగాల ఆధారంగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తున్నదన్నారు. బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం దేశంలోని 139 కోట్ల మంది ప్రజల హక్కులను పణంగా పెడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ముందుగా ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ స్వాగత ఉపన్యాసం చేశారు. పోరాటాల గడ్డ, చారిత్రక నగరం హన్మకొండలో జాతీయ సమావేశాలు నిర్వహించడం సంతోషం అన్నారు.

ఈ సమావేశాలను ఉపయోగించుకొని రాబోయే కాలంలో ప్రజా, కార్మిక సమస్యల మీద పోరాటాలు చేస్తూ సీఐటీయూని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, భూపాల్, ఎస్. రమ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య, జిల్లా నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి, మెట్టు రవి, బొట్ల చక్రపాణి, సారంగపాణి, బి.సంపత్, రజితలతోపాటు జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ధరణి కమిటీ
సమావేశం

వక్ఫ్‌బోర్డు, దేవాదాయ భూములపై సమీక్ష.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి కమిటీ శనివారం సచివాలయంలో సమావేశం కానుంది. వక్ఫ్ బోర్డు, దేవాదాయ భూములపై ఆయా శాఖలతో కమిటీ ప్రతినిధులు చర్చించనున్నారు. ఆ రెండు విభాగాలకు రాష్ట్రంలో వేలాది ఎకరాల భూములున్నాయి. అయితే వీటి సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోక పోవడంతో కాలక్రమంలో వేల ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఎండోమెంట్, వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న భూములు, ఆస్తులను కాపాడటానికి, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సర్వే, సెటిల్మెంట్ విభాగం ద్వారా రికార్డుల నిర్వహణ, భూ భారతి కార్యక్రమం, ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లు, ధరణి పోర్టల్ కింద తీసుకున్న మ్యాప్‌ల స్థితిపై ఆరా తీయనున్నారు. ఈ సమవేశంలో సీసీఎల్ కమిషనర్, కమిటీ కన్వీనర్ నవీన్ మిట్టల్, సభ్యులు ఎం. కోదండరెడ్డి, రేమండ్ పీటర్, వి. లచ్చిరెడ్డి, సునిల్, మధుసూదన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొంటారు.

రాష్ట్రంలో దొంగలు
అధికారంలోకి వచ్చారు

మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో కేటీఆర్

నవతెలంగాణ-ఘట్‌కేసర్



రాష్ట్రంలో దొంగలు అధికారంలోకి వచ్చారు.. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం కొర్రెముల చెరుకు బాలయ్య గార్డెన్‌లో ఎమ్మెల్యే మలారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన మేడ్చల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో కేటీఆర్ ప్రసంగించారు. లంకె బిందెలున్నాయని వచ్చి చూస్తే ఖాళీ కుండలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అనడం దురదృష్టకరమన్నారు. లంకె బిందెల కోసం రాత్రిపూట దొంగలు గడ్డపారలు, తట్టలు పట్టుకొని వస్తారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అదే దొంగలు అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. సచివాలయంలో లంకె బిందెలుండవని కంప్యూటర్లు, ఫైళ్ళు, జీవోలుంటాయని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే వెంటాడి భరతం పడతామని హెచ్చరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500 ఇస్తానని మాట ఇచ్చారని, దానికోసం రాష్ట్రంలో కోటి 57 లక్షల మంది ఆడపడుచులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 6.5 లక్షల మంది ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తల వెంట ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉంటారని భరోసా కల్పించారు. ఢిల్లీలో మన గొంతు వినిపించాలంటే మనం పార్లమెంటులో ఉండాల్సిందేనని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా గట్టిగా నిలబడి బీఆర్ఎస్ నాయకులను గెలిపించుకుందామన్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ వాట తేల్చే సమయం ప్రధాని మోడీకి లేదన్నారు. కృష్ణా జలాల కోసం పోరాటం బీఆర్ఎస్ వల్లే సాధ్యపడుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మన హక్కులను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమికి బీటలు పారిందని, ఇప్పుడు ఆ కూటమిలో ఎవరూ లేరన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి నిరంతరం మేడ్చల్ ప్రజల కోసం పరితపించే వ్యక్తి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు వాచ్‌మెన్‌గా పనిచేస్తానని మల్లారెడ్డి అన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మెన్ చామకూర భద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ప్రధానకార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపయోగం లేని
కేంద్ర బడ్జెట్

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తాత్కాలిక బడ్జెట్ ఎన్నికల ముందు ప్రచార ఆర్భాటం తప్ప మహిళలకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి విమర్శించారు. బీజేపీ ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు మహిళలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచకుండా గతేడాది సవరించిన బడ్జెట్ కంటే తక్కువ కేటాయింపులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు మహిళల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయనీ, పెరుగుతున్న ఆకలి, ఆర్థిక దుస్థితిపై బడ్జెట్లో దృష్టి సారించి తగిన విధంగా కేటాయింపులు చేయలేదని తెలిపారు. 2014-2021 మధ్య మహిళా కార్మికుల ఆత్మ హత్యలు 137 శాతం పెరిగాయనీ, ఇది మన ఆర్థిక దుస్థితిని తెలియచేస్తోందని ఆమె వివరించారు. అయినా మహిళాభివద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచకపోవడం మోడీ సర్కారు నైజాన్ని బయటపెడుతున్నదని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన బాలికల పొదుపు మొత్తాల పథకం ఇప్పటి వరకూ ప్రారంభం కాలేదనీ, జన్ ధన్ పథకంలో అనేక మోసాలు ఉన్నట్టు కాగ్ బట్టబయలు చేసినా మహిళా సాధికారత గురించి పాటు పడుతున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సరికాదని విమర్శించారు.

కూలగొడతామంటే కట్టేసి కొడతారు

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఇంద్రవెల్లి సభలో సీఎం ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన బీఆర్ఎస్ రాష్ట్రంలో ఎంపీ సీట్లు గెలవాలని అంటోందని.. ఎంపీ సీట్లు గెలిస్తే మోడీకి అమ్ముకుంటారని ఆరోపించారు. ఎన్డీఏకు మోడీ ఉన్నారని.. ఇండియా కూటమికి తాము ఉన్నామని.. ఎటూ లేని కేసీఆర్‌కు ఎందుకు ఓటేయాలని అన్నారు.

రాష్ట్రం మీద పడి దోచుకుతిన్నారు..

గత ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లలో ఆదివి బిడ్డల గురించి ఒక్కరోజైనా సమీక్ష చేశారా.. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలను ఆదుకోవాలని ఏనాడైనా చర్చించారా.. నీ కుటుంబం కోసమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందా.. నీ బిడ్డల కోసమే సోనియమ్మ రాష్ట్రాన్ని ఇచ్చారా అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. పదేండ్లలో కేసీఆర్ దుర్మార్గమైన పాలన సాగించారని, రాష్ట్రం మీద పడి దోచుకుతిని విధ్వంస రాష్ట్రంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పు తీసుకొచ్చిందని, వీటితో కడెం ప్రాజెక్టుకు కనీస మరమ్మతు చేయలేదని, సదర్‌మాట్ కూడా కట్టలేదని అన్నారు. మిషన్ భగీరథ పేరిట రూ.40వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. ఈ పథకం బాగా చేసినట్లయితే.. తాగునీటి అవసరాల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.65వేల కోట్లు కేటాయించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కోటి ఎకరాలకు నీళ్లిస్తామని చెప్పి లక్ష కోట్లు దోచుకున్నారని..హెలిక్యాప్టర్‌లో వస్తుంటే ఈ ప్రాంతమంతా ఎడారిలా కనిపిస్తోంది.. ఎక్కడ నీళ్లిచ్చారో కేసీఆర్ చెప్పాలని అన్నారు. ఎన్నికల్లో కూతురు ఓడిపోయినప్పటికీ దోపిడీ, పదవుల మీద వ్యామోహంతో మళ్లీ ఎమ్మెల్సీ ఇచ్చారని.. ఇక్కడి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. ప్రగతి భవన్ పేరిట గడి కట్టుకొని గద్దర్ అన్నను కూడా రానీయకుండా అడ్డుకున్నారని, ఆయన ఉసురు తగిలినందుకే ప్రభుత్వం కూలిపోయిందని ఎద్దేవా చేశారు.

ఇంద్రవెల్లి ఘటనలో అమరులైన కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున కేటాయించి ఇండ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైద్యఆరోగ్యశాఖలో 7వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని.. మరోపక్షం రోజుల్లో 15వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాలు తప్పనిసరిగా కల్పిస్తామని హామీనిచ్చారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని కొందరు సన్నాసులు మాట్లాడుతున్నారని, మీరు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ఏనాడైనా ఆలోచించారా అని సీఎం ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే తాము రూ.10లక్షలతో బీమా సౌకర్యం కల్పించామని.. త్వరలోనే రూ.500కే సిలిండర్ సౌకర్యాన్ని ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో లక్ష మంది ఆడబిడ్డల సమక్షంలో ప్రారంభిస్తామని చెప్పారు. ఆదిలాబాద్‌ను దత్తత తీసుకొని తుమ్మిడిహేటీ, సదర్‌మాట్, కుప్టి ప్రాజెక్టులు నిర్మిస్తామని, కడెంకు మరమ్మతులు చేపడుతామని భరోసా ఇచ్చారు. తండా, గూడేలకు తాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షల చొప్పున జమ చేస్తామని చెప్పిన ప్రధాని మోడీ ఒక్కరికైనా ఖాతాలో వేశారా అన్నారు. ఈ ప్రాంతానికి ఏమీ ఇవ్వలేని మోడీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, త్యాగధనుల కుటుంబానికి చెందిన రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు ఆదిలాబాద్ గడ్డ నుంచే కాంగ్రెస్ జెండా ఎగరాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండ సురేఖ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్, వివేక్‌వెంకటస్వామి, ఆది శ్రీనివాస్, వేం నరేందర్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లు రవి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, బల్మూర్ వెంకట్, మాజీ ఎంపీ హన్మంతరావు, పార్టీ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల అధ్యక్షులు కొక్కిరాల సురేఖ, విశ్వప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన కేరళా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జీ.ఆర్.అనిల్

మా రాష్ట్రానికి
బియ్యాన్ని పంపండి

మంత్రి ఉత్తమ్‌తో చర్చించిన కేరళ మంత్రి అనిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న బియ్యాన్ని కేరళ అవసరాలను తీర్చేందుకు వీలుగా అక్కడకు పంపాలని ఆ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జీ.ఆర్.అనిల్ కోరారు. ఇదే విషయమై ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. హైదరాబాద్‌కు విచ్చేసిన అనిల్ శుక్రవారం సచివాలయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ, కేరళ రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగేలా పరస్పర సహకరించుకునేలా ఒప్పందం చేసుకునేందుకు ఉన్న అవకాశాలపై వారిద్దరూ చర్చించారు.


వీటి సాధ్యాసాధ్యాలపై చర్చించి కార్యాచరణ ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయాలని పౌరసరఫరాల కమిషనర్ డీ.ఎస్.చౌహన్‌ను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఇందుకోసం కేరళ రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డాక్టర్ డి.సుజిత్ బాబుతో చర్చించాలని సూచించారు. ఒప్పందం కుదిరితే ఇరు రాష్ట్రాలకు మేలు కలుగుతుందనీ, అదే సమయంలో కేరళ రాష్ట్రంలో అధికంగా వస్తున్న ఆహార ఉత్పత్తులను తెలంగాణకు వాడుకునేందుకు వీలుంటుందని తెలిపారు.

సంపాదకీయం

'నాటో' యుద్ధోన్మాద విన్యాసాలు!

"నిలకడైన రక్షకుడు 2024" అనే పేరుతో ఈ ఏడాది మే నెల వరకు కొనసాగే 1998 తరువాత అతి పెద్ద సైనిక విన్యాసాలను నాటో కూటమి ప్రారంభించింది. ఇలాంటి బల ప్రదర్శనలు ఫలానా వారిని ఉద్దేశించి అని ఎక్కడా చెప్పరు గానీ ఏదో ఒక లక్ష్యం లేకుండా జరగవు. దేశాలు గాకపోతే తాము తయారు చేసిన ఆధునిక ఆయుధాల పాటవాన్ని పరీక్షించి ప్రపంచానికి వెల్లడించేందుకు చేస్తారు. నాటో కూటమి జరుపుతున్న బలప్రదర్శన తమకు ముప్పు తెచ్చేందుకే అని, ఇప్పటికే ఆయుధాలను తమ సరిహద్దులకు తరలించారని, తాము కూడా తగిన సన్నాహాలు చేసుకుంటున్నామని రష్యా ప్రకటించింది. సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్న స్వీడన్‌తో సహా 32దేశాలు జరుపుతున్న విన్యాసాలు మూడవ ప్రపంచ యుద్ధానికి సన్నాహాలు అని కొందరు వర్ణించారంటే నిజానికి ఇవి ఒక్క రష్యాకే కాదు, యావత్ ప్రపంచానికి సామ్రాజ్యవాదులు తెస్తున్న ముప్పుగా పరిగణించాలి. కొద్దిరోజుల్లో ఉక్రెయిన్ మీద రష్యా అమలు జరుపుతున్న సైనిక చర్య మూడవ సంవత్సరంలో ప్రవేశించనుంది. ఉక్రెయిన్‌ను అడ్డం పెట్టుకొని రష్యాను దెబ్బతీసేందుకు వందల కోట్ల డాలర్లను, ఆయుధాలను పశ్చిమ దేశాలు కుమ్మరిస్తున్నాయి. అది ఎప్పుడు తెగుతుందో తెలియదు. తమ దేశంలో పుతిన్ సర్కార్ ఉగ్రవాదాన్ని రెచ్చగొడుతున్నదని రష్యాను ఉగ్రదేశంగా ప్రకటించాలని ఉక్రెయిన్ చేసిన 2017లో చేసిన వినతిని హేగ్ నగరంలోని ఐరాస కోర్టు (ఐసిజె) తిరస్కరించింది. వచ్చిన ఆరోపణలపై మాస్కో దర్యాప్తు చేయటం లేదనే విమర్శ మాత్రమే చేసింది. ప్రస్తుతం జరుపుతున్న సైనిక చర్య మీద విచారణ జరిపేదీ లేనిదీ వేరే అంశమని పేర్కొన్నది. ఇప్పటికే దిక్కుతోచని స్థితిలో ఉన్న పశ్చిమదేశాలు ఈ పరిణామంతో జనాన్ని ఇంకేమాత్రం తప్పుదారి పట్టించలేవన్నది స్పష్టం. ఉక్రెయిన్‌కు ఎందుకు వందల కోట్ల డాలర్లను తగలేస్తున్నారని ప్రశ్నించే వారు నాటో కూటమి దేశాల్లో మరింతగా పెరుగుతారు. ఆ సంక్షోభం ముందుకు తెచ్చిన సమస్యలతో అనేక దేశాల్లో రైతాంగం ఇప్పటికే వీధులకు ఎక్కుతున్నది.

నాటో కూటమి తమ యుద్ధోన్మాదాన్ని, నేరాలను కప్పి పుచ్చుకొనేందుకు చైనా, రష్యాల నుంచి ప్రపంచానికి ముప్పు ఉందంటూ ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. తైవాన్ సమస్యకూ నాటోకూ ఎలాంటి సంబంధమూ లేదు. అయినప్పటికీ ఈ రోజు ఉక్రెయిన్ మీద రష్యా దాడి చేసింది రేపు తైవాన్ మీద చైనా అదే పని చేయవచ్చంటూ నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ తాజాగా అమెరికా పర్యటనలో లంకెపెట్టటం కుట్రలో భాగం తప్ప మరొకటి కాదు. నాటోతో చేతులు కలిపి తమ ముంగిటకు మిలిటరీని తెచ్చి ముప్పు తలపెడుతున్నదనే కారణంతోనే రష్యా మిలిటరీ చర్యకు పూనుకుంది.



నాటో కూటమి తమ యుద్ధోన్మాదాన్ని, నేరాలను కప్పి పుచ్చుకొనేందుకు చైనా, రష్యాల నుంచి ప్రపంచానికి ముప్పు ఉందంటూ ఒక పథకం ప్రకారం ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. తైవాన్ సమస్యకూ నాటోకూ ఎలాంటి సంబంధమూ లేదు. అయినప్పటికీ ఈ రోజు ఉక్రెయిన్ మీద రష్యా దాడి చేసింది రేపు తైవాన్ మీద చైనా అదే పని చేయవచ్చంటూ నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ తాజాగా అమెరికా పర్యటనలో లంకెపెట్టటం కుట్రలో భాగం తప్ప మరొకటి కాదు. నాటోతో చేతులు కలిపి తమ ముంగిటకు మిలిటరీని తెచ్చి ముప్పు తలపెడుతున్నదనే కారణంతోనే రష్యా మిలిటరీ చర్యకు పూనుకుంది. తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమని, రెండు చైనాలు లేవని ఐరాసతో పాటు అన్ని దేశాలూ గుర్తించాయి. విలీనానికి తగిన సమయం రాలేదని, బలవంతంగా విలీనం చేసుకుంటే సహించబోమని పశ్చిమ దేశాలు ప్రకటించటమే కాదు, తైవాన్‌లో ఉన్న తిరుగుబాటు ప్రభుత్వానికి మిలిటరీ సాయం చేస్తున్నాయి. అయినప్పటికీ గడచిన ఏడుదశాబ్దాలుగా చైనా ఎలాంటి బలప్రయోగానికీ పూనుకోలేదు.

ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిందని, తామే విజేతలమని అమెరికా ప్రకటించుకున్న తరువాత జరుపుతున్న అతి పెద్ద నాటో సైనిక విన్యాసాల్లో వివిధ దేశాల నుంచి 90వేల మంది మిలిటరీతో పాటు యాభైకి పైగా విమానవాహక యుద్ధ నౌకల మొదలు డిస్ట్రాయర్లు, ఎనభైకి పైగా ఫైటర్ జెట్‌లు, హెలికాప్టర్లు, డ్రోన్లు, 133 టాంక్‌లతో సహా కొండువందల వరకు మిలిటరీ వాహనాలు పాల్గొంటున్నాయి. తమ బల ప్రదర్శనను సమర్థించుకొనేందుకు, ఐరోపా జనాన్ని తప్పుదారి పట్టించుకొనేందుకు, భయాన్ని సృష్టించేందుకు అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఉద్రిక్తలను మరింతగా పెంచేందుకు వ్లదిమిర్ ఒక పథకాన్ని రూపొందించాడని, దాని ప్రకారం వచ్చే ఏడాది నాటో-రష్యాకు చెందిన ఐదు లక్షల మంది సైనికులు తలపడతారనే అంచనాతో కూడిన ఒక పథకం లీకైందంటూ ప్రచారదాడి ప్రారంభించారు. దానిలో రష్యా ఏయే దేశాల మీద దాడికి పథకాలు వేస్తున్నదో కూడా వివరాల మాప్ కూడా ఉందని ఆరోపించారు. రష్యాను ఎలా ఎదుర్కోవాలంటూ దశాబ్దాల తరబడి రూపొందించిన వివిధ పథకాలతో తమ సత్తా ఇది అని ప్రపంచాన్ని బెదిరించేందుకే నాటో విన్యాసాలు అన్నది స్పష్టం. ఈ బెదిరింపులకు లొంగేదేశాలేవీ లేదని తెలిసినప్పటికీ భయాన్ని సృష్టించి సొమ్ము చేసుకొనే ఈ దుష్ట క్రీడకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతిశక్తులు జనాన్ని సమీకరించి ఒత్తిడి తేవాలి.

నాటి మద్రాస్ నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సినిమా పరిశ్రమ రావడానికి, వచ్చి ఇక్కడ స్థిరపడడానికి, అప్పటి ప్రభుత్వం రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఉండి ఉంటే అది సాధ్యమయ్యేదేనా? ఆంధ్రాప్రాంతానికి మద్రాసు దగ్గరగా ఉండటంవల్ల అప్పట్లో ఆంధ్ర ప్రాంతం వారు సినిమా పరిశ్రమలో అవకాశాలను దక్కించుకోగలిగారు. కాబట్టి ఆ ప్రాంతానికి చెందిన రచయితలు, దర్శకులు అక్కడి సంస్కృతినే వెండితెరపై ఆవిష్కరించగలిగారు. ఆ సంస్కృతిలో ఇమిడే పాత్రలకు ఆ ప్రాంతానికి చెందిన నటీనటులకే ఎక్కువ అవకాశాలిచ్చారు, కాబట్టి సినిమా పరిశ్రమలో ఆంధ్రా ప్రాంతంవారు ఎక్కువ శాతం స్థిరపడిపోయారు. అక్కడి వ్యాపారవేత్తలు నిర్మాణ రంగంలో, పంపిణీ రంగంలో దూసుకుపోయారు. తెలుగు సినిమా పరిశ్రమలో కొంతమంది స్థిరపడ్డ తర్వాత, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను, ప్రోత్సాహకాలను, పన్ను మినహాయింపులను తొలగించేశారు. అందువల్ల, ఇక్కడ స్థిరపడ్డ వారు అంచెలంచెలుగా ఎదిగిపోయారు, అందులో కొంతమంది నిర్మాణ రంగాన్ని, పంపిణీ రంగాన్ని, థియేటర్లన్నీ తమ గుప్పిట్లో పెట్టుకుని మొత్తం సినిమా వ్యాపారాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయారు. అప్పటి ప్రోత్సాహకాలు, రాయితీలు అలాగే కొనసాగి ఉంటే, కొత్తవారికి పరిశ్రమలో రావడానికి, వ్యాపారాన్ని పెంచుకోవడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు ఎవరైనా సాహసం చేసి సినిమాలు తీసినా, థియేటర్స్‌లో చోటుదక్కక మళ్లీ గుత్తాధిపతులపై ఆధారపడవలసిన పరిస్థితి నెలకొన్నది. ఆ సినిమాకు గుత్తాధిపతి సహకరిస్తే గాని అది విడుదలకు నోచుకోవడం లేదు. గతంలో ఒక సినిమా తీస్తే డిస్ట్రిబ్యూటర్లు అడ్వాన్సులు తీసుకొని వచ్చి నిర్మాణానికి దోహద పడేవారు, థియేటర్ యజమానులు ఎంతోకొంత అడ్వాన్సులిచ్చి సినిమాను తమ థియేటర్లో విడుదల చేయుటకు అగ్రిమెంట్స్ చేసుకునేవారు. అలా మూడంచెల వ్యవస్థ ఉన్నంతకాలం సినిమా పరిశ్రమలో అందరూ సమతుల్యంగా ఎదిగేవారు. ఎప్పటినుంచైతే ఈ మూడంచెల వ్యవస్థ కనుమరుగైపోయిందో అప్పటి నుండి లోబడ్జెట్ సినిమాలు తీయడం, విడుదల చేయడం కష్టతరం అయిపోయింది. దీంతో ఎంతోమంది సినిమాలు నిర్మించడం మానేశారు.


తెలంగాణ సినిమాను బతికించుకుందాం...



ఇప్పుడు ఎవరైనా కొత్తవారు సినిమాలపై కసి, మోజు ఉన్న వారు మాత్రమే రిస్క్ తీసుకొని సినిమాలు నిర్మిస్తున్నారు. వాటిలో అరకొర సినిమాలు సవ్యంగా విడుదలై విజయవంతం కూడా అవుతున్నాయి. పూర్తి నిర్మాణం, ప్రింటు, పబ్లిసిటీ అన్ని నిర్మాత నెత్తిపైనే పడుతున్నవి. ఆ సినిమా ఒక గుత్తాధిపతికి నచ్చితే అది విడుదలవుతుంది. ఆ విడుదలైన సినిమా ప్రజలకు నచ్చితే, ఆ నిర్మాత బతికి బయట పడవచ్చు, లేకుంటే పెట్టిన పెట్టుబడి మొత్తం పోవచ్చు. ఇంత రిస్క్ తీసుకొని ఏ వ్యాపార వేత్త కూడా ఈ సినిమా బిజినెస్‌లో ముందుకు రాడానికి సాహసించడు. ఇది ఇప్పుడు కొనసాగుతున్న సినిమా పరిశ్రమ పరిస్థితి. ఈ పరిస్థితి మారాలంటే మొట్టమొదలు టికెట్ రేట్లు నియంత్రించాలి, క్యూబ్, యు ఎఫ్ ఓలకు చెల్లించే డిజిటల్ చార్జెస్ తగ్గించి ఒక్కొక్క షో చొప్పున నిర్ణయించాలి. టికెట్ రేట్లు పెరగడం వల్ల జనాలు థియేటర్లకు రాడానికి భయపడుతున్నారు ఓటీడీలో వచ్చినప్పుడు చూద్దామని నిర్ణయించుకుంటున్నారు. సినిమా నిర్మాణ వ్యయం అతిగా పెరిగిపోయిందనే కారణంతో టికెట్ రేట్లు విపరీతంగా పెంచేస్తున్నారు ఈ విధంగా సినిమా పరిశ్రమ తన గొయ్యి తానే తవ్వుకుంటున్నది. టికెట్ రేట్లు నియంత్రిస్తే ప్రజలు థియేటర్లో ఆస్వాదించుటకు మొగ్గు చూపుతారు, లేకుంటే నెమ్మదిగా ప్రజలు థియేటర్‌కి వచ్చే అలవాటును మానుకుంటారు. డిజిటల్ చార్జెస్ షో చొప్పున తీసుకుంటే సినిమా విడుదల సమయంలో నిర్మాతకు వెసులుబాటుగా ఉంటుంది. మొట్టమొదలే వారం చొప్పున చెల్లించుకుని సినిమా ఆడినా, ఆడకున్న ఆ డబ్బులు తిరిగివ్వకుండా ఉండే సంస్కృతి ఒక రకమైన దోపిడీయే కదా! ఈ నియంత్రణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున తప్పనిసరిగా జరగాలి లేదా ఈ డిజిటల్ స్క్రీనింగ్ ప్రక్రియ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మొదలుపెట్టి, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడుతూ, ఆ వచ్చే ఆదాయాన్ని సినిమా పరిశ్రమ అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఇప్పుడు స్థిరపడ్డ పరిశ్రమలో సమస్యల పరిష్కారానికి వేగవంతంగా ప్రభుత్వం చొరవ తీసుకొని, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది.

ఇప్పుడున్న పరిశ్రమకు సమాంతరంగా ఒక ప్రత్యామ్నాయ తెలంగాణ సినిమా పరిశ్రమ స్థాపన అవసరం. దానికోసం ఒక ప్రత్యేక తెలంగాణ సినిమా పాలసీ ప్రభుత్వం ప్రవేశపెట్టాలి. తెలంగాణ సాధనకు అన్ని రంగాలవారు కలిసి కట్టుగా పోరాటం చేశారు. ఏ మాటకామాట చెప్పాలంటే వట్టి రాజకీయ రంగానికే తెలంగాణ తెచ్చుకున్నట్టు కనపడింది. గత పదేళ్లలో అన్ని రంగాలలో కల్లా తెలంగాణ సినీ రంగంపై ఒక్క ఇంచు కూడా గత ప్రభుత్వం కదలలేదు. ప్రతిపాదించిన కొన్ని డిమాండ్లను గత టీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ, ఈరోజు వరకు ఒక్క డిమాండ్ కూడా అమలు కాలేదు. పదేళ్ల వట్టి ప్రకటనలతోనే కాలయాపన చేశారు, ఒక్క అభివృద్ధి కూడా సినిమా పరిశ్రమలో జరగలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. మాలాంటివారు తెలంగాణ ఉద్యమం కోసం సినిమాలు తీశాము. ప్రతి పిలుపునకు కదిలి ఉద్యమంలో పాలు పంచుకున్నాము. విలువైన సమయాన్ని, డబ్బును వెచ్చించాము. ప్రత్యేక రాష్ట్రమొస్తేనైనా సినిమా పరిశ్రమ మెరుగుపడుతుందని ఆశించాము. ఏదీ జరగలేదు కాబట్టి, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి పౌర సమాజంతో పాటు మా మద్దతు కూడా తెలిపి అధికారంలోకి వచ్చేలా కృషి చేశాము. ఈ కొత్త ప్రభుత్వం తక్షణమే కాలయాపన చేయకుండా తమను పిలిపించి, ఒక కమిటీ ఏర్పాటు చేసి ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మా సూచనలను తీసుకొని, పెండింగ్‌లో ఉన్న తెలంగాణ సినిమా పరిశ్రమ స్థాపనకు పునాది వేస్తారని ఆశిస్తున్నాము.

ఇప్పటికే తెలుగు సినిమా పరిశ్రమ ఉన్నది కదా ఇంకొక పరిశ్రమ ఏమిటి? ఇంకా అభివృద్ధి ఏమిటనే ప్రశ్న కొంతమందికి ఉత్పన్నం అవ్వచ్చు. ఇప్పుడు స్థిరపడ్డ సినిమా పరిశ్రమ అప్పుడు స్థిరపడ్డవారితో, వారి ఆధిపత్యంలో కొనసాగుతున్నది, తెలంగాణ భూమి పుత్రులు, తెలంగాణ కళాకారులు, తెలంగాణ సాంకేతిక నిపుణులు, తెలంగాణ నిర్మాతలు తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలపై, తెలంగాణ చరిత్రపై, తెలంగాణ జీవితాలను ఆవిష్కరిస్తూ తీసే సినిమాలకు మునుపటిలాగా మళ్లీ రాయితీలు, ప్రోత్సాహకాలు, పన్ను మినహాయింపులు ఇచ్చి ప్రోత్సహించడం అవసరం. అలాంటి సినిమాలకు థియేటర్లలో రెండు షోలు కేటాయించాలి. పన్ను మినహాయింపులివ్వాలి. అవార్డులూ ప్రకటించాలి. అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌కి పంపించాలి. అప్పుడుగాని తెలంగాణలో ఉన్న కళాసంపదకు ప్రయోజనం చేకూరుతుంది. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా కళాకారులకు సాంకేతిక నిపుణులకు ట్రైనింగ్ సౌకర్యం కల్పించాలి. పూనే ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ మాదిరిగా ఒక ఇనిస్టిట్యూట్ స్థాపించాలి. మంచి కథ తయారు చేసుకుని ఉన్న యువతకు కెమెరా, ఎడిటింగ్ సౌకర్యాలు ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ సమకూర్చి ప్రోత్సహించాలి. తెలంగాణ వారు స్టూడియోలు నిర్మించుకోవడానికి గతంలో లాగా స్థలాలు కేటాయించాలి. సినిమా నిర్మాణానికి కొంతవరకు రుణసౌకర్యం కల్పించాలి. అప్పుడే తెలంగాణ వారు సినిమా రంగం వైపు మొగ్గు చూపించి సినిమాలు నిర్మించి, సినిమా పరిశ్రమలో అభివృద్ధి చెందగలుగుతారు. భూమి పుత్రులకు పుష్కలంగా అవకాశాలు దక్కుతాయి. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలు వెండితెరపై ఆవిష్కరించడానికి అవకాశం దొరుకుతుంది. ఈ ప్రత్యామ్నాయ, సమాంతర తెలంగాణ సినిమా పరిశ్రమ స్థాపనతో ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. ప్రపంచ వ్యాప్తిగా ఖ్యాతి దక్కుతుంది.



- సయ్యద్ రఫీ, 9966025325

హత్రాస్: మనువాద అన్యాయానికి ప్రతీక

"మేమే, నేరస్తులం. మా చెల్లిపై సామూహిక అత్యాచారానికి పాల్పడి, హత్య చేసినవారు స్వేచ్ఛగా ఉన్నారు. ఊళ్లో వారు విజేతల్లాగా తిరుగుతున్నారు. కానీ మేము మా ఇంటి బయటికి అడుగు వెయ్యలేకపోతున్నాం" అని హత్రాస్ బాధితురాలి 33 ఏళ్ల సోదరుడైన సతీందర్ కుమార్, జనవరి 17న వారి గ్రామం బుల్‌గర్హికి వెళ్లిన నాతో, సుభాషిణి అలీతో అన్నాడు. వారి సంక్షేమం గురించి తెలుసుకుందామని అక్కడికి వెళ్ళాం. సిగ్గుమాలినతనంతో న్యాయం అణచివేతను, కులనియమావళి అమలును అక్కడ గమనించాం. నేటి ఉత్తరప్రదేశ్‌లో ఒక దళితుడికి న్యాయం జరగాలని పోరాడటం చాలా కష్టమనే నిజం మాకు అర్థమైంది. కుటుంబ కష్టాల్ని తెలుసుకునే క్రమంలో, మనువాద కుల నియమావళి అమల్లో నాలుగు దశలున్నాయని తెలిసింది.



బృందా కారత్

మొదటిదశ - నేరం : మొదటిది, సెప్టెంబర్ 2020లో జరిగిన నేరం-ఒక పేద దళిత కుటుంబానికి చెందిన 19 ఏళ్ల అమ్మాయిపై అగ్రవర్ణానికి చెందిన నలుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేసి, హత్య చేశారు. కుల, వర్గ, పితృస్వామిక దోపిడీలు, అణచివేత కలిసిన అసాధారణ "మేడ్ ఇన్ ఇండియా" కేంద్రంగా ఆమె ఉనికి ఉంది. బాల్మీకి, దళిత, పేద, మహిళ. పందొమిదేళ్ల వయసు. ఇదొక కుల నేరం. మహిళకు వ్యతిరేకంగా జరిగిన నేరం. పేద మహిళకు వ్యతిరేకంగా బలమైన గ్రామీణ ఉన్నత శ్రేణులు జరిపిన వర్గ నేరం. ఇది, ఒక యోగ్యత ఆధారంగా జరిగిన నేరం అందుకే దీనిని నేరంగా పరిగణించరు.

రెండవ దశ - ప్రభుత్వ పక్షపాతం : రెండో దశలో పాలనా విభాగం, యూపీ ప్రభుత్వం ద్వారా నేరాన్ని కులంతో కప్పివేశారు. సెప్టెంబర్ 2020లో నేరం జరిగింది. పాలనా విభాగం, ప్రభుత్వం, విచారణను బలహీనపర్చడానికి సాధ్యమైనంత కృషిచేశాయి. మొదటి నుండి కూడా అత్యాచారం అసలు జరుగలేదనీ, ఏది జరిగినా అంగీకారంతోనే జరిగిందనే అబద్ధాన్ని బయట పెట్టారు. ఐదు రోజులపాటు అసలు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. వైద్య పరీక్షల్ని ఆలస్యంగా చేసి, ముఖ్యమైన రుజువును లేకుండా చేశారు. అత్యవసరంగా అందించాల్సిన వైద్యాన్ని అందించక పోవడంతో ఆ అమ్మాయి ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆలస్యంగా ఆమెను ఓ ఢిల్లీ ఆసుపత్రికి తరలించారు. ఆమె మరణం తరువాత పోలీసులే మృతదేహాన్ని బలవంతంగా తీసుకెళ్ళి, కుటుంబసభ్యుల అనుమతి లేకుండానే రాత్రికి రాత్రే అంత్యక్రియలు నిర్వహించారు. అంత్య క్రియలు నిర్వహించడం ద్వారా రెండో పోస్ట్‌మార్టం చెయ్యాలనే డిమాండ్ లేకుండా పోలీసులు అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా నిరసనలు, ఆగ్రహజ్వాలలతో కేసును సీబీఐకి అప్పగించారు.

యూపీలో ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ కులానికి చెందిన సోదర సభ్యులు, శిక్ష మినహాయింపు ప్రత్యేకతల్ని అనుభవిస్తున్నారు. కుల సమీకరణలు తారుమారై, ఒకవేళ బాధితురాలు అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి అయి, నేరం చేసిన వారు దళితులు లేదా ఇతర మైనార్టీలై ఉంటే, ఒకవేళ ఆ అమ్మాయి హత్రాస్ బాధితురాలి వలెనే ఒక మరణ వాంగ్మూలం ఇచ్చి ఉండి ఉంటే, ఎలాంటి వాదనల్లేకుండా అది అంగీకరించబడి ఉండేది, నేరస్తులకు జీవిత ఖైదీ విధించి ఉండేవారు. మరణ వాంగ్మూలానికి కోర్టు ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుంది. కానీ హత్రాస్‌లో బాధితురాలు బాల్మీకి కులానికి చెందింది. రాజీ చేసి, తీర్పును అంగీకరించడానికి ఆ కుటుంబంపై ఒత్తిడి తెచ్చారు.

మూడవ దశ - న్యాయ పోరాటం : న్యాయ ప్రక్రియలో, ప్రభుత్వ పక్షపాత ధోరణి కొనసాగింపులో మనువాద కుల నియమావళి మూడవదశగా ఉంటూ వచ్చింది. ఆ యువతిపై జరిగిన అఘాయిత్యాల వివరాలన్నీ సీబీఐ చార్జిషీట్‌లో ఉన్నాయి. గ్యాంగ్ రేప్, హత్య, కుట్ర సంబంధిత నిబంధనల కింద అభియోగాలు మోపారు. బాధితురాలి మరణ వాంగ్మూలంపైన చార్జిషీట్ ఆధారపడింది, ఈ విషయాన్ని తీవ్రంగా బాధపడుతున్న అమ్మాయిని మొదట గమనించిన తల్లి కూడా తెలిపింది. అట్రాసిటీల నిరోధక చట్టం కింద ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా జరిగిన కేసుల్ని విచారించేందుకు నియమించబడిన ప్రత్యేకకోర్టు ఈ కేసును విచారించింది. ఎలాంటి కారణా ల్లేకుండా కోర్టు, బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని కొట్టివేసి, తల్లి చెప్పిన విషయాల్ని పక్కన పెట్టింది. ఆ అమ్మాయి పేర్కొన్న నలుగురిలో ముగ్గుర్ని నిర్దోషులుగా విడుదల చేసి, సెక్షన్ 304 కింద తక్కువ నేరం చేశాడని నాలుగో వ్యక్తికి శిక్ష వేశారు. ఇది నేరపూరిత నరహత్య.

యూపీలో ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ కులానికి చెందిన సోదర సభ్యులు, శిక్ష మినహాయింపు ప్రత్యేకతల్ని అనుభవిస్తున్నారు. కుల సమీకరణలు తారుమారై, ఒకవేళ బాధితురాలు అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి అయి, నేరం చేసిన వారు దళితులు లేదా ఇతర మైనార్టీలై ఉంటే, ఒకవేళ ఆ అమ్మాయి హత్రాస్ బాధితురాలి వలెనే ఒక మరణ వాంగ్మూలం ఇచ్చి ఉండి ఉంటే, ఎలాంటి వాదనల్లేకుండా అది అంగీకరించబడి ఉండేది, నేరస్తులకు జీవిత ఖైదు విధించి ఉండేవారు. మరణ వాంగ్మూలానికి కోర్టు ఎప్పటికీ ప్రాధాన్యత ఇస్తుంది. కానీ హత్రాస్‌లో బాధితురాలు బాల్మీకి కులానికి చెందింది. రాజీ చేసి, తీర్పును అంగీకరించడానికి ఆ కుటుంబంపై ఒత్తిడి తెచ్చారు. ఇలాంటి అన్యా యమైన తీర్పుపై ప్రభుత్వం అప్పీలు చేస్తుంది అనుకున్న వారి ఆశలు అడియాశలు అయ్యాయి. యూపీ ప్రభుత్వం అప్పీల్ చేయడానికి నిరాకరిం చింది. ఇలాంటి పూర్వ నమూనాలు ఏమైనా ఉన్నా యా? గ్యాంగ్ రేప్, కుట్ర, హత్య లాంటి సీబీఐ నమోదు చేసిన భయంకరమైన అభియోగా లుండి, కింది కోర్టు తిరస్కరించిన చార్జిషీట్‌ను తమ సొంత కేసును సమర్థించుకోడానికి అప్పీల్ చేయడానికి సీబీఐ నిరాకరిస్తుందా? సీబీఐ, కేంద్ర హోంశాఖ ఆధీనంలో పనిచేస్తుంది. అప్పీలు చేయ కూడదనే నిర్ణయం వెనుక హోంశాఖ, దాని బలమైన మంత్రి అమిత్ షా అంగీకారం ఉంటుంది. అప్పీల్ చేయ డానికి ప్రభుత్వం, సీబీఐ నిరాకరించడంతో, దాన్ని సవాల్ చేస్తూ బాధిత కుటుంబం అలహాబాద్ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆ కేసు ఇప్పుడు పెండింగ్‌లో ఉంది.

రెండో కేసు లక్నో బెంచ్‌కి సంబంధించింది. సెప్టెంబర్ 2020లో ఘోరమైన నేరం జరిగిన తర్వాత లక్నో బెంచ్ ఈ కేసును సుమోటోగా స్వీకరించింది. అక్టోబర్ 2020లో బాధిత కుటుంబాన్ని కోర్టుకు పిలిపించింది. ప్రభుత్వం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఆ కుటుంబానికి భద్రత కల్పించి, సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిందితుల్ని నిర్దోషులుగా విడుదల చేస్తూ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అప్పీలు చేయడానికి నిరాకరించి, లక్నో కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి, కుటుంబానికి ప్రత్యామ్నాయంగా గృహ వసతి ఏర్పాటుకు వ్యతిరేకంగా యూపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తుంది. బాధిత కుటుంబం ఆ కేసును సుప్రీంకోర్టులో ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చింది. ఏప్రిల్ 2023లో ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన ధర్మాసనం, లక్నో కోర్టు తీర్పుపై స్టే కోరుతూ దాఖలైన ప్రభుత్వ అప్పీల్‌ను తిరస్కరించింది. అయితే ప్రభుత్వం ఆ తీర్పును అమలు చేయకుండా నిరాకరించింది. సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జనవరి 2024 తరువాత జరుగుతుంది. ఈ రెండు కేసుల్లో కూడా భారం, ఆందోళన, న్యాయ ప్రక్రియకు అయ్యే ఖర్చును ఆ కుటుంబమే భరిస్తుంది. రెండు కేసుల్లోనూ వారు ప్రభుత్వంతోనే పోరాడాల్సి వస్తుంది.

నాల్గవ దశ - బతుకు పోరాటం : కొనసాగుతున్న నాల్గవ దశలో, గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వరకూ ఉన్న అధికార శక్తులతో రోజువారీ బతుకు పోరాటం జరుగుతోంది. గతేడాది నిందితులు విడుదల అయినప్పుడు జరిగిన దృశ్యాల గురించి సోదరులు సతీందర్, సందీప్‌లు మాతో చెప్పారు. బిల్కిస్ బానో కేసులో రేపిస్టులు, హంతకులు విడుదలైనప్పుడు వీహెచ్‌పీ ఉత్సవాల నిర్వహణను ఇది, మనకు గుర్తుకుతెస్తుంది. మార్చి 3, 2023న తీర్పు వెలువడిన వెంటనే వారిని విడుదల చేశారు. హెూళీ పండుగకు కొద్ది రోజుల ముందు ఇది జరిగింది. కానీ హోలీ పండుగను జరుపుకున్న విధంగా ఉత్సవంగానే ఇది జరిగింది. వారిని మేళతాళాలతో, పూలవర్షం కురిపిస్తూ, వారి సంఘ సభ్యులు పూలదండలు వేసి ప్రదర్శనగా స్వాగతం పలికారని వారన్నారు. బుల్‌గర్హి గ్రామంలో కేవలం ఆరు దళిత కుటుంబాలే ఉన్నాయి. ఆ గ్రామంలో మెజారిటీ కుటుంబాలు ఠాకూర్లు. నిందితులంతా ఈ కులానికి చెందినవారే. బ్రాహ్మణ కుటుంబాల సంఖ్య చాలా ఎక్కువ. తమను భయపెట్టి, ఒంటరిని చేస్తున్నారని బాధితులు తెలిపారు.

మొదట్లో ఆ కుటుంబానికి నష్టపరిహారంగా ప్రభుత్వం 25 లక్షల రూపాయలిచ్చింది. కుటుంబానికి 24 గంటలు భద్రత ఏర్పాటు చేయాలన్న కోర్టు ఆజ్ఞల్ని అమలు చేసింది. మేము ఆ కుటుంబం వద్దకు వెళ్ళేసరికి, వారుంటున్న ఇంటి ఆవరణలోని ఒక భాగంలో కేంద్ర బలగాల క్యాంపు కనిపించింది. కుటుంబ రక్షణ కోసం ఒక కంపెనీని కేటాయించారనీ, వారి భద్రత కోసం 15 మంది సిబ్బందిని కేటాయించారని చెప్పారు. వారక్కడ లేకుంటే, కుటుంబాన్ని చంపి ఉండెడివారని ఒక కానిస్టేబుల్ మాతో అన్నాడు. ఈ కుటుంబం కోర్టులో పోరాటం చేస్తుందని, వీరిపై గ్రామంలో చాలా కోపం ఉందని వారన్నారు.



అయితే భద్రత కూడా రెండువైపులా పదునైన కత్తి అని రుజువైంది. ఇద్దరు సోదరులూ వారి ఉద్యోగాలు కోల్పోయారు. సతీందర్ నోయిడాలోని ఒక మాన్యుఫాక్చరింగ్ ఫ్యాక్టరీలో, అతని తమ్ముడు సందీప్ ఘజియాబాద్‌లోని ఒక మొబైల్ కంపెనీలో పనిచేసేవారు. వారి తల్లిదండ్రుల సంరక్షణ కోసం గ్రామంలోని ఇంటికి రావాల్సి వచ్చేది. భద్రతా సిబ్బంది లేకుండా ఇప్పుడు వారు ఇల్లు విడిచి బయటికి వెళ్లలేరు. వారి వెంట సాయుధ పోలీసులుంటారు. కాబట్టి వారికెవరూ ఉద్యోగాలివ్వడానికి ఇష్టపడటం లేదు. కొన్ని దశాబ్దాల క్రితం దళితుల భూపంపిణీ కార్యక్రమంలో వారికి ఐదు భిగాల భూమినిచ్చారు. రెండు భిగాల భూమిని అగ్ర వర్ణాలవారు చట్టవ్యతిరేకంగా ఆక్రమించుకున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో కూడా పోలీసులు వెంట ఉంటున్నారనీ, ఆఖరికి కూరగాయలు కొనేందుకు కూడా వారు ఇంటి నుండి బయటకి అడుగుపెట్టలేకపోతున్నామనీ, మార్కెట్‌కు వెళ్ళేటప్పుడు ముందు ఇద్దరు, వెనుక ఇద్దరు పోలీసులు ఉండడం వల్ల అందరి దృష్టి మాపైనే పడిన ఫలితంగా మమ్మల్ని "హత్రాస్ కేసు" కుటుంబంగా గుర్తిస్తున్నారు. ఆ కుటుంబంలో శాంతీదేవి అనే 80 ఏళ్ల నాయనమ్మ, బాధితురాలి తల్లిదండ్రులు ఓం ప్రకాష్, రమాదేవిలు ఉంటారు. ఓం ప్రకాష్ దశాబ్దాలుగా అసన్సోల్‌లో కార్మికునిగా పనిచేస్తూ ఉన్నాడు, అతనికి ఎర్రజెండాతో అనుబంధం ఉంది. జ్యోతీబసు నాయకత్వంలోని బెంగాల్‌లో ఇలాంటి అన్యాయం ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నాడు. ఇంకా సతీందర్ భార్య సంధ్య, వారి ముగ్గురు పిల్లలు, 23 ఏళ్ల వారి తమ్ముడు సందీప్ ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా వారి పిల్లలు స్కూల్‌కు వెళ్ళడం లేదు. పెద్ద పాపను సంధ్య తల్లిదండ్రుల వద్దకు పంపించారు. మిగిలిన ఇద్దరు పిల్లలకు చదువుకునే హక్కును ఈ పరిస్థితులు ఆటంక పరిచాయి. కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. ఈ మూడేళ్ల కాలంలో నష్టపరిహారంగా ఇచ్చిన డబ్బును కేసు కోసం ఖర్చు చేస్తున్నారు. వీరిపట్ల సానుభూతితో ఉన్న న్యాయవాదులు ఫీజు తీసుకోకపోయినప్పటికీ కోర్టుకు వెళ్లిన ప్రతిసారీ వేల రూపాయలు ఖర్చవుతాయి. వారు కుటుంబ సభ్యుల కోసమే కాక భద్రతా సిబ్బందికి కూడా వాహనాన్ని అద్దెకు తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో, ముఖ్యంగా తొలి రోజుల్లో వారు

భద్రతా సిబ్బంది లేకుండా ఇప్పుడు వారు ఇల్లు విడిచి బయటికి వెళ్లలేరు. వారి వెంట సాయుధ పోలీసులుంటారు. కాబట్టి వారికెవరూ ఉద్యోగాలివ్వడానికి ఇష్టపడటం లేదు. కొన్ని దశాబ్దాల క్రితం దళితుల భూపంపిణీ కార్యక్రమంలో వారికి ఐదు భిగాల భూమినిచ్చారు. రెండు భిగాల భూమిని అగ్ర వర్ణాలవారు చట్టవ్యతిరేకంగా ఆక్రమించుకున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో కూడా పోలీసులు వెంట ఉంటున్నారనీ, ఆఖరికి కూరగాయలు కొనేందుకు కూడా వారు ఇంటి నుండి బయటకి అడుగుపెట్టలేకపోతున్నామనీ, మార్కెట్‌కు వెళ్ళేటప్పుడు ముందు ఇద్దరు, వెనుక ఇద్దరు పోలీసులు ఉండడం వల్ల అందరి దృష్టి మాపైనే పడిన ఫలితంగా మమ్మల్ని "హత్రాస్ కేసు" కుటుంబంగా గుర్తిస్తున్నారు.

వివిధ కోర్టులకు వెళ్ళాల్సి వచ్చేది. లక్నో, అలహాబాద్‌లకు నెలలో చాలాసార్లు వెళ్ళాల్సి వచ్చింది. ప్రతి సందర్భంలో కుటుంబం సామాజిక కార్యక్రమాలకు వెళ్ళాలి, అప్పుడు కూడా ఇలాంటి ఖర్చులే. ప్రయాణపు ఏర్పాట్లన్నింటినీ కుటుంబమే చూసుకోవాలి. ఫలితంగా అసలు కుటుంబం బయటకు వెళ్లడమే మానేసింది. గతేడాది సంధ్య తీవ్ర అనారోగ్యం పాలైంది. ఆమెను ఆగ్రాలోని ఆసుపత్రిలో చేర్చాల్సి వచ్చింది. ఆమె వైద్య ఖర్చులే కాక, భద్రతా సిబ్బందికి ఖర్చుతో కూడిన ప్రత్యేక గదిని కూడా కుటుంబం ఏర్పాటు చేయాల్సి వచ్చింది. మాతో మాట్లాడుతున్నప్పుడు రమాదేవి చాలాసార్లు విరుచుకొని పడిపోయింది. తనకు తన కూతురి శరీర క్రూరమైన చిత్రాలు కనిపిస్తున్నాయనీ, ఈ హింసకు పాల్పడిన వారిని విడుదల చేస్తూ, మాకు చేసిన అన్యాయాన్ని అంగీకరిం చడం కష్టంగా ఉందని చెప్పింది. ఇది కేవలం తన కూతు ర్ని మాత్రమే కాక, మొత్తం కుటుంబాన్ని కూడా నాశనం చేసిందని విలపిస్తూ చెప్పింది. తన కొడుకుల వైపు చూపి స్తూ, వారేమి నేరం చేశారని, సాధారణ జీవితాలకు దూర మయ్యారు, వారికి ఏ ఉద్యోగం లేకుండా మేమెలా బత కాలని ఆమె అంటుంది. నష్టపరిహారంగా ఇచ్చిన డబ్బు దాదాపు అయిపోయిందని సతీందర్ అన్నాడు. కొంత డ బ్బును కేసు ఖర్చుల కోసం పక్కకు పెట్టి, ఇతర ఖర్చుల్ని తగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నాడు. మా తిండికి, కనీస ఖర్చులకు నెలకు కనీసం 15వేల రూపా యలు అవసరమని, అయితే ఆదాయం లేకుండా పరిస్థితి దారుణంగా ఉంటుందని అతడు అన్నాడు. తాను ధరిం చిన దుస్తులను చూపిస్తూ, ఇవి తమ బంధువులు ఇచ్చా రని, మా కష్టాల గురించి మాట్లాడటం మాకు సిగ్గని పిస్తుందని అన్నాడు.

ఇక్కడి లోక్‌సభ స్థానం ఎస్సీలకు రిజర్వ్ చేయబడింది. ప్రస్తుత ఎంపీ, బీజేపీకి చెందిన రజ్వీర్ దిలర్. ఆయన ఒక్కసారి కూడా బాధిత కుటుంబాన్ని సందర్శించలేదు. వారి బాధల గురించి అడిగితే, ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చింది, ఇంకా ప్రభుత్వం ఏమి ఇస్తుందని అన్నాడు. తమ ఇళ్ళల్లో టీ తాగడానికి ఉపయోగించే గ్లాసుల్లో దళితులకు టీ ఇవ్వని అగ్రవర్ణాల వారి ఇండ్లకు ఆ ఎంపీ వెళితే, తన తోపాటు స్వంత టీ గ్లాసు తీసుకొని, ఆ గ్లాసులోనే టీ తాగుతాడనే కథనాన్ని మాకు చెప్పారు. ఆ విధంగా తన నియోజకవర్గంలోని అగ్రవర్ణాల వారిని అవమానానికి గురికాకుండా చూస్తాడు. ఇవి, ఒక బీజేపీకి చెందిన ఎస్సీ ఎంపీ అవమానకరంగా అంటిపెట్టుకుంటున్న కుల నియమావళి. ఇవే నియమాల్ని దళితులు అంతా అనుసరించాలని కోరుకుంటున్నారు.

ఈ దారుణమైన పరిస్థితి ఒక దళిత కుటుంబానికి పడిన శిక్ష. వారి చెల్లెలిపై అత్యాచారం చేసి, హత్య చేసిన వారితో రాజీకి నిరాకరించిన కారణంగానే వారికి ఈ శిక్ష పడింది. దళితులు, మహిళలకు వ్యతిరేకంగా బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వ క్రూరత్వానికి, మనువాద అన్యాయానికి హత్రాస్ ఒక ప్రతీక.

("పీపుల్స్ డెమోక్రసీ" సౌజన్యంతో)

అనువాదం : బోడపట్ల రవీందర్, 9848412451

తెలంగాణకు మళ్లీ నిరాశే?

సామాజిక న్యాయం, సమానత్వాన్ని ప్రోత్సహిస్తూనే మన దేశం శీఘ్ర, సమతుల్య ఆర్థిక వృద్ధిని సాధించడం కేంద్ర బడ్జెట్ లక్ష్యం. రెండు నెలల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. కేంద్రం ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ అందరికీ ఆనందాన్ని పంచలేకపోయింది. కొన్ని వర్గాలకు కాస్త ఊరట లభించగా, ఎక్కువ వర్గాలను నిరుత్సాహానికి గురిచేసింది. సమర్థవంతమైన వనరుల కేటాయింపును నిర్ధారించడం, నిరుద్యోగం, పేదరికాన్ని తగ్గించడం, సంపద, ఆదాయ అసమానతలను తగ్గించడం, సబ్సిడీ తగ్గించుకొని కష్టజీవులపై ఎరువుల భారం మోపింది. ధరలను అదుపులో ఉంచడం, పన్ను వ్యవస్థను సంస్కరించడం చేస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకుంటే బడ్జెట్ ఉసూరు మనిపించింది. ప్రధానంగా పేదలకు కూలి పనులు కల్పించే ఉపాధి చట్టానికి ఐదు శాతం నిధులు తగ్గించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యంతర బడ్జెట్ ఆశించినంత ఆకర్షణీయంగా లేనప్పటికీ గతంతో పోలిస్తే మౌలిక సదుపాయాలు, తదితర రంగాలకు కేటాయింపులు పెంచారు, మరికొన్ని రంగాలకు తగ్గించారు.

2023-24లో తెలంగాణకు పన్నుల వాటా కింద 23,400 కోట్లు కేటాయించగా. ఈ మధ్యంతర బడ్జెట్‌లో దీనికి మరో రూ.2,239 కోట్లు చేర్చారు. దీంతో బడ్జెట్ రూ. 25,639 కోట్లకు చేరింది. ఎన్నికల సంవత్సరం కావడంతో బడ్జెట్ మొత్తం రూ. 47,65,768 కోట్లతో ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా తెలంగాణకు రూ. 25,639 కోట్లు కేటాయించారు. కొత్త పథకాలేవి లేవు. తెలంగాణకు కేటాయించిన బడ్జెట్ కూడా కేంద్ర పన్నుల వాటా కింద మాత్రమే ప్రకటించారు. ఇక రాష్ట్రానికి కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.19,760.59 కోట్లు వస్తాయి. ఇక మరో రూ.3200 కోట్లు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు స్థానిక సంస్థల మంజూరు కింద రానున్నాయి. ఈ మూడు మాత్రమే పెద్దపద్దులు. తప్ప రాష్ట్రానికి చెప్పుకోదగిన కేటాయింపులు పెద్దగా లేవు. ఈ బడ్జెట్‌లో తెలంగాణ కేంద్రం నుంచి ఎక్కువగానే ఆశించింది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి - ప్రాజెక్టుకు జాతీయ హోదా, బయ్యారం స్టీల్‌ప్లాంట్‌కు ఆమోదం, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద మూడేళ్లకు రూ. 1800 కోట్లు విడుదల చేయాలని కోరింది. దీంతో పాటు హైదరాబాద్- నాగపూర్ పారిశ్రామిక కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఒక వేళ దీనికి కనుక అనుమతులు ఇస్తే రాష్ట్రానికి రూ.2,300 కోట్లు విడుదలవుతాయని అంచనా వేశారు. దీంతోపాటు అదనంగా రూ.90 కోట్లు సైబర్ సెక్యూరిటీకి, మరో రూ. 88 కోట్లు యాంటీనార్కోటిక్ బ్యూరో పటిష్టతకు ఇవ్వాలని కోరారు. దీంతో పాటు మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు మెట్రో రైలు రెండో దశకు నిధులు ఆశించారు. కానీ మధ్యంతర బడ్జెట్‌లో వీటి మీద ఎలాంటి ప్రస్తావన లేదు. కేంద్రం ఎలాంటి హామీ లివ్వలేదు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు అత్యధికంగా రూ.14 వేల 209 కోట్లు కేటాయించినట్లు. రైల్వే బడ్జెట్ విషయానికి వచ్చే సరికి తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలు భద్రతా ప్రాజెక్టులకు రూ.5071 కోట్లు ఈసారి కేటాయించినట్లుగా కేంద్ర రైల్వే మంత్రి తెలిపారు.



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైల్వే శాఖకు కేటాయింపుల్లో తెలంగాణకు ఊరట కలిగించే అంశాల్లేవు. నూతన రైల్వేలైన్లు, రైల్వే టెర్మినల్, డబ్లింగ్, భారీ ప్రాజెక్టు లేవీ అందించబడలేదు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్నవి, పాత ప్రాజెక్టులకే నిధులు కేటాయించారు. గతేడాది రాష్ట్రానికి ఇచ్చిన రూ.4,418 కోట్లతో ఈసారి దాదాపు 12.8 శాతం పెంచి రూ.5,071 కోట్లు కేటాయించారు. 2021-22 బడ్జెట్లో రూ.2420కోట్లు కేటాయిస్తే ఇప్పుడు రెండు సార్లు పెంచామని గుర్తు చేశారు. ఇప్పుడు 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ 109శాతం పెరిగిందని. అలా రూ.571 కోట్లు అని తెలిపారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని శంకుస్థాపన చేశారని చెబుతూనే రాష్ట్రంలో రైల్వేలకు పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని, తెలంగాణలో వందశాతం విద్యుద్దీకరణ పూర్తయ్యిందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం రెండు రాష్ట్రాలకు చాలా హామీలిచ్చింది. పదేండ్లయినా నేటికీ హామీలు అమలు కాలేదు. ఎన్నికల వేళ అని ఎదురుచూసినా వాటికి మోక్షం లభించలేదు. విభజన ప్రక్రియ అమలు విషయంలో కేంద్రం తాత్సారం చేస్తోంది. ప్రత్యేక నిధులు, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులకు చోటే లేదు. ఇది రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనుంది.

- తీగల అశోక్ కుమార్, 7989114086

మేడిగడ్డపై కౌంటర్ వేయండి

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మేడిగడ్డ రిజర్వాయర్ కుంగిపోయిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును సీబీఐకి ఇవ్వాలనే అభ్యర్థనతో దాఖలైన పిల్‌లో ప్రభుత్వ వాదన ఏమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అదే విధంగా రూ.86 వేల కోట్ల రుణం తీసుకున్న వ్యవహారంపై దర్యాప్తునకు ఇవ్వాలనే అంశంపై కూడా ప్రభుత్వ వైఖరిని తెలియజేయాలని ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్‌లతో దర్యాప్తునకు ఆదేశించాలంటూ కాంగ్రెస్ నేత నిరంజన్ దాఖలు చేసిన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. విజిలెన్స్ దర్యాప్తు నివేదిక రావాల్సి ఉందని ప్రభుత్వం చెప్పింది. గడువు కావాలని కోరడంతో విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

రక్తంతో దందా..

- పట్టుకున్న డీసీఏ : అక్రమార్కులను వదలం
- కమలాసన్ రెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. చివరకు మనిషికి ప్రాణం పోసే రక్తం, రక్తంలోని పదార్థాలను కూడా అక్రమ దందాకు ఉపయోగించుకుంటున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అత్యవసరంగా ఉపయోగపడే వాటిని తక్కువ ధరలకు సేకరించి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. తాజాగా అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించిన డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు దాన్ని సీజ్ చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూసాపేట, భవానీ నగర్‌లో నివాసిత ప్రాంతంలో అనుమతి లేకుండా నిల్వ ఉంచిన హ్యూమన్ ప్లాస్మా, బ్లడ్, బ్లడ్ సీరం బ్యాగ్‌లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు స్వాధీనం చేసుకున్నారు. దీన్ని నిర్వహిస్తున్న ఆర్.రాఘవేంద్ర నాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాటిని హైదరాబాద్ లోని మియాపూర్‌లోని శ్రీకర హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, దారుల్ షిఫా న్యూలైఫ్ బ్లడ్ సెంటర్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ధర్మపేట్, భాగ్యనగర్, ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నుంచి సేకరిస్తున్నట్టు నాయక్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలా 2016 నుంచి బ్లడ్ బ్యాంకుల ద్వారా 6 వేలకు పైగా యూనిట్లను సేకరించినట్టు గుర్తించారు. ఒక హ్యూమన్ ప్లాస్మా బ్యాగ్ (150 ఎంఎల్)ను బ్లడ్ బ్యాంకుల నుంచి రూ.700కు సేకరించి వాటిని రాఘవేంద్ర నాయక్ రూ.3,800కు అమ్ముకుంటున్నట్టు గుర్తించారు. అదే ప్రాంగణంలో హెచ్‌ఐవీ, హెచ్‌సీవీ, హెచ్‌బీఎస్‌ఏజీ, వీడీఆర్ఎల్, మలేరియల్ ప్యారాసైట్ టెస్ట్ కిట్ల స్టాకు ఉన్నట్టు గుర్తించి వాటిని సీజ్ చేశారు.

ఈనెల 5 నుంచి 8 వరకు పల్లెకుపోదాం..

- బస్తీకి పోదాం కార్యక్రమం :రాష్ట్రంలో బస్సు యాత్ర చేపడుతాం : డీకే అరుణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఈ నెల ఐదో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు పల్లెకు పోదాం..బస్తీకి పోదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో బస్సు యాత్ర చేయబోతున్నామని చెప్పారు. ఎన్నికల రూట్ మ్యాప్‌పైనా చర్చించామన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా సంఘాలను జాగృతం చేసేందుకు క్షేత్రస్థాయిలో మీటింగ్‌లు పెడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందుతున్న వారిని కలిసేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కాంగ్రెస్ తెలుసునని తెలిపారు. మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు అప్పులున్నాయ్..అప్పులున్నాయ్ అని ప్రచారం చేస్తూ ప్రజల నుంచి సానుభూతి పొందాలని చూస్తోందని విమర్శించారు. గెలుస్తామన్న ధీమా ఉంటే సర్పంచి ఎన్నికలు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ఎ.మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రులు, అధికారుల మీద చర్యలెందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల కోసం బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నదనీ, దీనికి ఓవైసీ సోదరులు మధ్యవర్తిత్వం వహిస్తున్నారని విమర్శించారు.

కల్లు దుకాణాలపై పిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కల్లు చెట్లు లేని 50 కిలోమీటర్ల పరిధిలో కల్లు దుకాణాలు ఏర్పాటు చేయరాదన్న జీవోను 2014 సెప్టెంబర్‌లో అప్పటి ప్రభుత్వం రద్దు చేయడాన్ని సవాల్ చేసిన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. హైదరాబాద్ సిటీ ఏరియాలో వంద కల్లు దుకాణాలకు అనుమతి ఇవ్వడాన్ని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అనే ఎన్జీవో హైకోర్టులో సవాల్ చేసింది. కల్లు ఉత్పత్తి లేకపోయినా కల్తీ కల్లును అమ్ముతున్నారనీ, దీంతో ఎంతోమంది ఆరోగ్యం దెబ్బతింటోందనీ, పలువురు మరణించారని పిల్‌లో వివరించారు. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణ వచ్చే నెలకు వాయిదా పడింది.

పీపీగా పల్లె బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర హైకోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పల్లె నాగేశ్వర్‌రావు (హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మెన్‌గా కూడా ఉన్నారు) శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన నియామకం కోసం ప్రభుత్వం జీవో 65ను జారీ చేసింది. అదే విధంగా హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదులుగా పొట్టిగారి శ్రీధర్‌రెడ్డి, ఐవీ సిద్ధివర్ధన, రాహుల్‌రెడ్డి సొంటిరెడ్డి, రామకృష్ణ మల్లోజల, స్వరూప్ ఊరిళలను నియమిస్తూ రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి పేరుతో మరో జీవో 66 వెలువడింది.

డిప్యూటీ కలెక్టర్ల సంఘం డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం 2024 డైరీని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో రెవెన్యూ ఉద్యోగులదే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీఆర్‌వోలు, వీఆర్ఏలు, ఇతర రెవెన్యూ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చంద్రమోహన్, నాయకులు భాస్కర్‌రావు, వంగా రవీందర్‌రెడ్డి, గోల్కొండ సతీష్, శ్రీనివాస్, ఉపేందర్‌రెడ్డి, చంద్రావతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఆ చిరుతను పట్టుకోండి..

- నారాయణపేట, వనపర్తి ఫారెస్టు అధికారులకు ఎం.సీ.పర్గెయిన్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్న చిరుతను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆ జిల్లాల ఫారెస్టు అధికారులను చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎం.సీ.పర్గెయిన్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొంత కాలంగా ఆ రెండు జిల్లాల పరిధిలో తిరుగుతున్న చిరుతపులి పలుమార్లు రైతుల కంట పడింది. పెంపుడు జంతువులపై దాడి చేస్తున్నది. దీంతో పొలాల్లోకి వెళ్లేందుకు జంకుతున్న రైతులు, అటవీ అధికారులను కలిసి సమస్యను విన్నవించుకున్నారు. రెండు జిల్లాల పరిధిలో తిరుగుతున్న చిరుతను బంధించేందుకు చర్యలు తీసుకోవాల్సిలని అటవీ అధికారులను చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆదేశించారు. స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఏర్పాట్లపై ఆరాతీశారు.

రేపు ఎస్వీకేలో ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జాతీయ సమావేశాలు

తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అఖిల భారత మత్స్యకారులు, మత్స్యకార్మికుల సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్) సమావేశాలను ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎస్వీకేలోని టీపీఎస్‌కే హాల్‌లో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పు పద్మ హైదరాబాద్ డీఎఫ్‌సీఎస్ జిల్లా అధ్యక్షులు అరుణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆదివారం జరిగే జాతీయ సమావేశాలకు కేరళ మత్స్యశాఖ ఫెడరేషన్ చైర్మెన్ వి.మనోహరన్, ఏఐఎఫ్ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేబశిస్ బర్మన్, పి.స్టాన్లీ, ఇతర జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. మత్స్యకారులకు రూ.6 లక్షల ఎక్స్‌గ్రేషియో, ఉచిత చేప పిల్లలివ్వాలనీ, పంచాయతీల పరిధిలోని చెరువులు, కుంటలను మత్స్యశాఖ పరిధిలోకి తేవాలనే డిమాండ్లపై తమ సంఘం తరపున పోరాడి విజయం సాధించామన్నారు. ప్రతి మత్స్యకారుడికి ద్విచక్ర వాహనాలు, మొబైల్ మార్కెటింగ్ వాహనాలు ఇప్పించడంలోనూ, చెరువుల లీజులను తగ్గించడంలోనూ తమ సంఘం కృషి మరువలేనిదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖకు వెంటనే మంత్రిని నియమించాలని కోరారు. గత ప్రభుత్వంలో మత్స్య శాఖలో ఉచిత చేప పిల్లల పేరుతో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల, కలుషితమైన నీరు రావడం వల్ల చనిపోయిన మత్స్య సంపదకు ఇన్సూరెన్స్ కల్పించాలనీ, 50 ఏండ్లు నిండిన మత్స్యకారులకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



విద్యకు మొండిచేయి

- కేంద్ర బడ్జెట్‌పై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విమర్శించారు. రూ.47.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో విద్యకు రూ.1.21 లక్షల కోట్లు (2.54 శాతం) కేటాయిం చిందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2014కు ముందు కేంద్ర బడ్జెట్‌లో 3.5 శాతానికిపైగా విద్యకు కేటాయింపులుండేవని గుర్తు చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి విద్యకు నిధుల కేటాయింపు క్రమంగా తగ్గుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని వదిలేస్తున్నారని తెలిపారు. ఇది ప్రయివేటు విద్యారంగానికి మేలు జరగాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతున్నదని విమర్శిం చారు. నూతన విద్యావిధానం-2020 గొప్పలు చెప్పిన మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపిందని పేర్కొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య గురించి గొప్పగా చెప్పి అమలు కోసం నిధుల కేటాయింపులేవని ప్రశ్నించారు. 15 లక్షల ప్రభుత్వ పాఠశాలల్లో 25 కోట్ల మంది విద్యార్థులు చదువుతుంటే రూ.73,498 కోట్లు కేటాయించారని తెలిపారు. ఉన్నత విద్యలో పది కోట్ల మంది విద్యార్థులుంటే రూ.47,619 కోట్లు కేటాయించారని వివరించారు. నేటి సవాళ్లకు అనుగుణంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. ఆదాయపు పన్ను శ్లాబులను యథాతథంగా కొనసాగించడమంటే ఉద్యోగులు, ఉపాధ్యాయుల నిజవేతనాలను తగ్గించడమే అవుతుందని తెలిపారు. ద్రవ్యోల్బణానికి అనుగుణంగానైనా ఆదాయపు పన్ను శ్లాబులను పెంచాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లు, సంపన్న వర్గాలకు రాయితీలు పెంచడం వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గుతున్నదని పేర్కొన్నారు. రూ.16.85 లక్షల కోట్లతో దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. సామాన్యులకు అప్పుల భారం మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తున్నారని తెలిపారు.

నత్తనడకన.. రూ.44 కోట్ల పనులు..!

- అధికారుల బాధ్యతా రాహిత్యం..కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం !
- మేడారం నాటికి అందుబాటులోకొచ్చేనా?

వాజేడు-వెంకటాపురం రహదారి పనుల్లో నాణ్యతా లోపం..



నవతెలంగాణ-వెంకటాపురం

ములుగు జిల్లా వాజేడు మండలం వై జంక్షన్ నుంచి వెంకటాపురం మండలం ఎదిర వరకు రూ.44 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నారు. ఇంజినీరింగ్ అధికారుల బాధ్యతా రాహిత్యం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో పనుల్లో నాణ్యత లోపించి నట్టు ఆరోపణలొస్తున్నాయి. గత బీఆర్ఎస్ పాలనలో రోడ్డు పనులు దక్కించుకున్న వరంగల్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి రోడ్డు పనులు ప్రారంభించినప్పటి నుంచి పనుల్లో నాణ్యత చేవట్టట్లేదని విమర్శలొస్తున్నాయి. అసంపూర్తి పనులతో వెంకటాపురం-వాజేడు మండలాల్లో ప్రధాన రహదారిపై గుంతలు, కంకరతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.

భద్రాచలం-చంద్రుపట్ల ఆర్అండ్‌బీ రహదారి రెండు మండలాల పరిధిలో 65 కి.మీ నుంచి 113 కి.మీ వరకు విస్తరించి ఉంది. ఇసుక క్వారీల నిర్వాహణ, అధిక లోడు వాహనాల రాకపోకలతో రోడ్డు ధ్వంసమైంది. రహదారి మరమ్మతులకు సంబంధిత శాఖ రూ.23.80 కోట్ల అంచనాను రూపొందించింది. ఐదు బిట్లుగా విభజించిన ఈ రహదారి పనులను వరంగల్‌కు చెందిన ఓ నిర్మాణ సంస్థ దక్కించుకుంది. పనుల్లో జాప్యం, గోదావరి వరదలతో ఈ మార్గం పూర్తిగా ధ్వంసమైంది. ఈ క్రమంలో ఆ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి దాదాపు 46 కి.మీ మార్గాన్ని పూర్తి స్థాయిలో ఆధునికీకరించేందుకు రూ.44 కోట్లకు అనుమతి ఇచ్చినట్టు తెలిసింది. ఈ పనులను సైతం అదే గుత్తేదారుతో చేయించేందుకు ప్రణాళిక చేపట్టినా ఆధునికీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. జగన్నాథపురం వై జంక్షన్ నుంచి వెంకటాపురం, చొక్కాల నుంచి పాత్రాపురం శివారు వరకు దాదాపు 18 కి.మీ పనులు పూర్తయ్యాయి. ఇంజినీరింగ్ అధికారి పర్యవేక్షణ లేకపోవడం, గ్యాంగ్‌మెన్‌ల ఆధ్వర్యంలో పనులు కొనసాగడంతో గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలేసినట్టు తెలుస్తోంది. దాంతో కొత్తగా వేసిన రోడ్డు పొడై దాని కింద ఉన్న పాత రోడ్డు దర్శనమిస్తోంది. లోపాలను కప్పిపుచ్చుకునేందుకు ఓవర్ లోడ్ వాహనాల రాకపోకలను అధికారులు సాకుగా చూపుతున్నట్టు సమాచారం. మరోవైపు పాత్రాపురం నుంచి ఎదిర గుట్టల వరకు 28 కి.మీ మేర మార్గంలో అనేక చోట్ల తారు తొలగించి కంకర పరిచి వదిలేశారు. దాంతో పెద్ద మొత్తంలో దుమ్ము లేస్తూ వాహనాదారులను ఇబ్బందుకుల గురిచేస్తోంది.

జాతరలోపు పూర్తయ్యేనా..?

మేడారంలో ఫిబ్రవరి 21 నుంచి 24 తేదీ వరకు సమ్మక్క, సారలమ్మ మహాజాతర జరగనున్న నేపథ్యంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల సందర్శకులు ఈ రహదారినే ఉపయోగిస్తారు. ప్రస్తుతం రోడ్డంతా అసంపూర్తి పనులతో గుంతలు ఉండటంతో ప్రయాణం ఆలస్యం అవుతోంది. జాతర ప్రారంభం నాటికి ఈ మార్గాన్ని పూర్తి స్థాయిలో బాగుచేస్తే ప్రయాణికులు, సందర్శకులకు ఇక్కట్లు తప్పనున్నాయి. ఆ దిశగా ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది. మంత్రి సీతక్క దృష్టి సారించి రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వెంకటాపురం నుంచి వై జంక్షన్ వరకు రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నాసిరకంగా పోసిన తారునూ ఇటీవల మళ్ళీ తవ్వారు. కానీ

పగుళ్లతో ఇబ్బందులు

పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొప్పుల రఘుపతి, జగన్నాథపురం



అసంపూర్తి పనుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డుపై తారు తొలగించి కంకర పోయడంతో దుమ్ము, దూళి అంతా మా ఇండ్లలోనే ఉంటోంది. పెద్ద పెద్ద

ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి

గుంతల వల్ల వాహనదారులూ ఇబ్బందులు పడుతున్నారు. అసంపూర్తి రోడ్ల కారణంగా చాలా ప్రమాదాలు జరిగాయి.

వంకా రాములు, అంకన్నగూడెం

ఏమీ చేయకుండానే నమ్మించడం కాంగ్రెస్‌కు అలవాటు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చేయని పని చేసినట్టుగా చెప్పుకోవడం కాంగ్రెస్ అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయనప్పటికీ తానే చేసినట్టుగా ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నదని తెలిపారు. నర్సుల నియామకాలకు సంబంధించి శుక్రవారం కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.

రాష్ట్రంలో 6,956 స్టాఫ్ నర్సులు, 15,750 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి గత కేసీఆర్ ప్రభుత్వం నియామక ప్రక్రియను పూర్తి చేసిందనీ, అయితే ఎన్నికల కోడ్ కారణంగా ఫలితాలను విడుదల చేయలేకపోయామని గుర్తుచేశారు. ఇలాంటి వాస్తవాలను విస్మరించిన సీఎం రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా అబద్ధాలాడుతున్నారని ఎద్దేవా చేశారు.

జీవన్‌ధాన్ తెలంగాణకు ..

- 'హయత్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ ఫ్రేమ్‌వర్క్' పురస్కారం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మరణించిన వారి అవయవాలను సేకరించి అవయవ మార్పిడికి అసాధారణమైన కృషి చేయడం.. సంబంధిత అధికారుల విజయాలకుగాను అంతర్జాతీయ స్థాయిలో జీవన్‌ధాన్ తెలంగాణకు 'హయత్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ ఫ్రేమ్‌వర్క్' పురస్కారం లభించింది. జనవరి 27వ తేదీన హోటల్ కాన్రాడ్ దుబాయ్ మెయిన్ హాల్‌లో జరిగిన వార్షిక యూఏఈ ఆర్గాన్ డొనేషన్, ట్రాన్స్‌ప్లాంట్ కాంగ్రెస్- 2024 లో జీవన్‌ధాన్ తెలంగాణకు ఈ పురస్కారం ప్రధానం చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్గాన్ డొనేషన్, ట్రాన్స్‌ప్లాంటేషన్ నేషనల్ కమిటీ చైర్మెన్ డాక్టర్ అలీ అబ్దుల్ కరీమ్ అల్ ఒబైద్లీ, మానవుల అవయవాలను విరాళం అండ్ మార్పిడిని నియంత్రించే నేషనల్ సెంటర్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ ఎక్స్‌పర్ట్ డైరెక్టర్ డాక్టర్ పౌలా గోమెజ్, యూఏఈ ఆరోగ్య మంత్రిత్వ శాఖ చేతుల మీదుగా ప్రముఖ నిమ్స్ నెఫ్రోలాజిస్ట్ అండ్ జీవన్‌ధాన్ తెలంగాణ ఇన్‌చార్జి ప్రొఫెసర్ స్వర్ణలత పురస్కారం అందుకున్నారు.

సుపరిపాలనకు రేవంత్ శ్రీకారం

- సినీ నిర్మాత బండ్ల గణేష్
- మల్కాజిగిరి పార్లమెంటుకు దరఖాస్తు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని సినీనిర్మాత బండ్ల గణేష్ వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో ఆయన మల్కాజిగిరి పార్లమెంటు టిక్కెట్‌ను ఆశిస్తూ... గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రెండు నెలల రేవంత్ రెడ్డి పరిపాలనపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ సీట్లు గెలువబోతున్నదని ధీమావ్యక్తం చేశారు. మాజీ మంత్రి మల్లారెడ్డికి మతిభ్రమించిందని ఆరోపించారు. అందుకే ఆయన సీఎం రేవంత్‌పై ఇష్టమెచ్చినట్టు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తన విద్యాసంస్థల ద్వారా ఆయన విద్యార్థుల రక్తాన్ని పీల్చిఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ పరిపాలన చూసి కాంగ్రెస్ కార్యకర్తగా తానేంతో గర్వపడుతున్నట్టు తెలిపారు.

వందకు చేరిన దరఖాస్తులు

- రిజర్వుడ్ నియోజకవర్గాలకు అత్యధిక డిమాండ్
- డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ గడాల శ్రీనివాసరావు దరఖాస్తు

కాంగ్రెస్ నుంచి పార్లమెంటు టికెట్లు ఆశిస్తున్న ఆశావహుల సంఖ్య పెరుగుతున్నది. శుక్రవారం ఏకంగా వంద దరఖాస్తులు వచ్చాయి. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ గడాల శ్రీనివాసరావు కూడా దరఖాస్తు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సికింద్రాబాద్, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏదో ఒకటి ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. వీవీసీ గ్రూప్ సంస్థల ఎండీ రాజేంద్రప్రసాద్ కూడా ఖమ్మం పార్లమెంటు స్థానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలైన వరంగల్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, ఆదిలాబాద్‌కు అత్యధికంగా డిమాండ్ ఉన్నది. వీటితోపాటు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి కూడా దరఖాస్తులు వస్తున్నాయి. ఆయా నియోజకవర్గంలో బీసీ సామాజిక తరగతి అత్యధిక శాతం ఉండటంతో ఆ తరగతుల నుంచి ఎక్కువ మంది నేతలు ఆసక్తి చూసుతున్నారు.

జీవో 55ను వెంటనే రద్దు చేయాలి

- విద్యార్థుల నిరసన.. పరీక్షల బహిష్కరణ
- మద్దతు తెలిపిన బీఆర్ఎస్వీ

నవతెలంగాణ-రాజేంద్రనగర్

జీవో 55ను వెంటనే రద్దు చేయాలని, కుమారి ఆంటీ విషయం లో స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. యూనివర్సిటీ సమస్యపై ఎందుకు స్పందించడం లేదని అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రశ్నించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ధర్నా శుక్రవారం ఉద్రిక్తతకు దారితీసింది. రెండో సంవత్సరం పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థులను అడ్డుకున్నారు. యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకూ ఎలాంటి పరీక్షలూ రాయబోమని విద్యార్థులు బహిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పరిపాలన భవనానికి తాళం వేసి టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. విద్యార్థుల నిరసనకు బీఆర్ఎస్వీ యూత్ స్టేట్ ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ప్రాంతాన్ని పూర్తిగా రియల్ ఎస్టేట్ హబ్‌గా మార్చడానికి సీఎం రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మేలో పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు

- ఫిబ్రవరి 16 గ్రామీణ, పారిశ్రామిక బంద్‌కు మద్దతు
- పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పీఓడబ్ల్యూ రాష్ట్ర ఆరో మహాసభలు హైదరాబాద్‌లో మే నెలలో జరుగుతాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ ప్రకటించారు. ట్రేడ్‌యూనియన్లు, ఎస్‌కేఎం సంయుక్త పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా తలపెట్టిన గ్రామీణ, పారిశ్రామిక బంద్‌కు మద్దతిస్తున్నామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మార్క్స్ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడాన్ని స్వాగతించారు. మహిళా కమిషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్‌లను వెనక్కి తీసుకోవాలనీ, రైతులకు ఇచ్చిన హామీ మేరకు కనీస మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ మాట్లాడుతూ..మార్చి, ఏప్రిల్ నెలల్లో గ్రామ, మండల, జిల్లా మహాసభలను పూర్తిచేస్తామన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు. ఆ సంఘం కోశాధికారి గీత మాట్లాడుతూ..వికారాబాద్‌లో దేవాలయం ముందు భిక్షాటన చేసే కుటుంబానికి చెందిన ఆరేండ్ల బాలికపై దేవాలయంలో ఉండే కుటుంబానికి చెందిన వ్యక్తి లైంగిక దాడి చేశాడనీ, దీన్ని పోలీసులు కప్పిపుచ్చేందుకు యత్నించారని విమర్శించారు. కార్యదర్శి సీత మాట్లాడుతూ..రాష్ట్రంలోని బెల్టుషాపులు కుటుంబాలను ఆగం చేస్తున్నాయనీ, వాటిని ఎత్తేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు జానకి, కావేరి, ఉపేంద్ర పాల్గొన్నారు.

ఒకటో తేదీ దాటింది.. గ్రూప్-1 నోటిఫికేషన్ ఏది? : కిషన్‌రెడ్డి


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఫిబ్రవరి ఒకటో తేదీ దాటిందనీ, గ్రూపు-1 నోటిఫికేషన్ ఏమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ విస్మరించడంతో ప్రజలను మోసం చేయడంలో ఘనమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మరోమారు నిరూపించారని తెలిపారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీన తెలంగాణ నిరుద్యోగ యువతకోసం కోసం గ్రూపు-1 నోటిఫికేషన్ వేస్తామని అట్టహాసంగా వార్తాపత్రికల మొదటిపేజీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఇప్పుడు యువతను మోసం చేసిందని విమర్శించారు. ఇతర వాగ్దానాలనూ వ్యూహాత్మకంగా దాటవేసే ప్రయత్నం జరుగుతున్నదని పేర్కొన్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	63,600	▲	160
22 క్యారెట్లు	58,300	▲	150
కిలో వెండి	78,000	▲	200



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	99
రిటైల్ (లైవ్)	రూ.	121
స్కిన్‌తో	రూ.	175
స్కిన్‌లెస్	రూ.	200

మానవాభివృద్ధికి జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించాలి

ప్రకృతి సంపదకై ప్రతి జీవినీ కాపాడాలి : పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-గండిపేట్

మానవ అభివృద్ధి కోసం జీవ వైవిధ్యాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ ప్రకృతి సంపదను పెంచాలని దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపల్ పరిధిలోని నేక్నాంపూర్ పెద్ద చెరువు వద్ద రాష్ట్ర జీవ వైవిధ్య బోర్డు, ధ్రువాస్ సంస్థ సహకారంతో చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవ వేడుకలకు ఆమె హాజరై మాట్లాడారు.

చిత్తడి నేలలు జీవవైవిధ్యం, మానవ శ్రేయస్సు గురించి కమ్యూనిటీలు, పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. మానవ అభివృద్ధికి భూమిపై ఉన్న ప్రతి జీవరాశిని కాపాడాపాలని తెలిపారు. నీటి నుంచి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేయగల దీర్ఘకాలిక సామర్థ్యం చిత్తడి నేలలకు ఉంటాయన్నారు. వ్యర్థాలు, ప్లాస్టిక్, డ్రయినేజీ వేయకుండా చిత్తడి నేలలను రక్షించే బాధ్యత అందరూ తీసుకోవాలని సూచించారు. రామ్‌సర్ ఒప్పందంలో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా దేశంలో 74 వెట్ ల్యాండ్ స్పాట్స్ ఉండగా.. తెలంగాణలో ప్రస్తుతానికి అమీన్‌పూర్‌లో వెట్ ల్యాండ్ స్పాట్‌ను గుర్తించినట్టు తెలిపారు. టూరిస్టులు సేదతీరడానికి వెట్ ల్యాండ్ స్పాట్ చాలా ఆహ్లాదకరంగా ఉంటాయని, అందుకే వాటిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాంటేషన్ డ్రైవ్‌లో ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పోస్టర్ పోటీ, ప్రాజెక్టు ఎగ్జిబిషన్, జీవవైవిధ్యంపై ఫొటో ఎగ్జిబిషన్, పర్యవరణ జీవన శైలిపై ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో అధికారి వాణిప్రసాద్, జీవవైవిధ్య మండలి అధికారి ఖార్తాడే, కలెక్టర్ శశాంక, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ధృవాస్ సంస్థ డైరెక్టర్ మధులిక, పాల్గొన్నారు.

తాగు, సాగు కోసం నీరు విడుదల చేయండి

సాగర్ ఎడమ కాలువకు, ఎస్ఎల్‌బీసీ, వరద కాల్వకు నీరు వదలాలి



- మంత్రి ఉత్తమ్‌కు రైతు సంఘం వినతి
- చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్పీ ఎస్ఈకి మంత్రి ఆదేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ

తాగు, సాగు నీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, ఎస్ఎల్బీసీ, వరద కాలువకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి శుక్రవారం హైదరాబాదులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తీవ్ర వర్షాభావం కారణంగా తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో తాగునీటి ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. భూగర్భ జలాలను పెంచేందుకు తక్షణమే చెరువులు, కుంటలు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని కోరారు. చెరువులు కుంటలు నింపితే ఉమ్మడి జిల్లాలో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. స్పందించిన మంత్రి సంబంధిత ఎన్ఎస్పీ ఎస్ఈకి ఫోన్ చేసి నీటి విడుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో సీపీఐ(ఎం) నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం, పారేపల్లి శేఖర్‌రావు ఉన్నారు.

ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరా బాద్‌లోని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మహిళా కూలీల రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీల్లో మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలనీ, రూ. 500లకే గ్యాస్‌సిలిండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబపోషణ చూసుకుంటూ పురుషులతో సమానం గా పనిచేస్తున్న మహిళలకు కూలీ చెల్లింపుల్లో వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంక ట్రాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి హామీ పథకం వరం లాంటిదన్నారు. పోరాడి సాధించుకున్న ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి రూ. 86వేల కోట్లు కేటాయించడం సరైందికాదన్నారు. రెండువందల రోజులు పనులు కల్పించాలనీ, రోజు కూలీ రూ. 600లు చేసిందన్నారు. అటువంటి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా తీసుకొచ్చిన 'పర్యవేక్షణ'ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలులో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటరాజ్యం, స్వరూప, సరోజ, స్వరాజ్యం, కుమారి, శివలీల, జయమ్మ, సమ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన విజయేందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒలంపిక్ గోల్డ్ మెడలిస్ట్ (బాక్సింగ్) విజయేందర్ సింగ్ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరితో కలిసి ఆయన సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయేందర్‌ను సీఎం అభినందించారు.

గవర్నర్‌కు పొంగులేటి శుభలేఖ అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్, డాక్టర్ తమిళిసై సౌందర రాజన్‌కు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాధురి దంపతులు శుభలేఖ అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసిన పొంగులేటి తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహానికి రావాలంటూ ఆమెను ఆహ్వానించారు.

రేపు హైదరాబాద్‌లో పాలస్తీనా సంఘీభావ సభ

సీఎం రేవంత్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలస్తీనా సంఘీభావ సభను ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా హాజరవుతారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా పాల్గొంటారని తెలిపారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ మారణహోమం సాగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాలస్తీనా పౌరులకు ప్రపంచమంతా అండగా ఉన్నదని వివరించారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో పాలస్తీనా సంఘీభావ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.

యువతను మోసం చేసిన మోడీ ప్రభుత్వం

- కేంద్ర బడ్జెట్‌పై డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ దేశంలో కోట్లాది మంది యువతను మోసం చేసే విధంగా ఉందని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఉద్యోగాల సృష్టి అంటూ ఆర్థికమంత్రి పదేపదే ప్రస్తావించినా వాస్తవంగా ఎన్ని కొలువులు కల్పించారో అస్పష్టంగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు ఖాళీలతో నిండిపోయాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు నెరవేరని వాగ్దానాలను ఇచ్చి ఉద్యోగావకాశాలను కల్పించకుండా మోసం చేసిందని విమర్శించారు. అంతర్జాతీయ ఆకలి సూచీలో 125 దేశాల్లో భారత్ 111వ ర్యాంకు పొందిందని వివరించారు. ఇది భారత్‌లో తీవ్రమైన ఆకలి తీవ్రతను సూచిస్తున్నదని తెలిపారు. ఈ బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందని పేర్కొన్నారు. యువతను, ప్రజలను కేంద్రం విస్మరించిందని విమర్శించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తామని తెలిపారు.

గడల చూపు... కాంగ్రెస్ వైపు

- ఖమ్మం, సికింద్రాబాద్ నుంచి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజకీయాలపై తనకు ఆసక్తి ఉన్నట్టు ప్రకటించిన డాక్టర్ గడల శ్రీనివాస రావు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. గతంలో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులుగా విధులు నిర్వర్తించిన గడల కొత్తగూడెం నుంచి బీఆర్ఎస్ టికెట్‌ను ఆశించారు. అయితే పలు రాజకీయ సమీకరణాలతో ఆ పార్టీ ఆ సీటును వనమాకు కేటాయించిన సంగతి తెలిసిందే. గత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 60 స్థానాల్లో కొత్త అభ్యర్థులను కాంగ్రెస్ నిలబెట్టింది. రాజకీయాలపై ఆసక్తి ఉండి, ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న విద్యావంతులకు టికెట్లు ఇచ్చి ప్రోత్సాహించింది. దాంతో52 మంది కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలోనే ప్రజాసేవ, రాజకీయాలపై ఆసక్తి ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావు కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి పెంచుకున్నారు. శుక్రవారం తన సన్నిహితుడు రాము ద్వారా గాంధీభవన్‌లో సికింద్రాబాద్, ఖమ్మం పార్లమెంటు స్థానాల్లో ఎక్కడి నుంచైనా పోటీకి ఆసక్తి చూపిస్తూ దరఖాస్తు సమర్పించారు.

NETTLINX
Your Power to Communicate

NETTLINX LIMITED, Registered office: 5-9-22, 3rd Floor, My Home Sarovar Plaza, Secretariat Road, Saifabad, Hyderabad - 500 063 Telangana State. India.
Tel:+91-40-23232200 | Fax. +91-40-23231610, URL: www.nettlinx.com,
E-mail:info@nettlinx.org | CIN: L67120TG1994PLC016930

పార్ట్ 1 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

పూర్తి మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్‌డాటా మినహా

నం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన త్రైమాసికం		
		31-Dec-23	30-Sep-23	31-Dec-23	31-Dec-23	30-Sep-23	31-Dec-23
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	426.74	471.78	1,365.00	640.48	746.02	2,094.03
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	155.59	186.00	568.12	173.58	238.76	658.71
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	155.59	186.00	568.12	173.58	238.76	658.71
4	పన్ను వ్యయాలు						
	ఎ) ప్రస్తుత పన్ను	54.89	51.06	167.84	62.10	70.97	197.75
	బి) ముందరి కాలవ్యవధి పన్నులు	-	-	-	-	-	-
	సి) వ్యత్యాస పన్ను	(6.27)	0.11	(6.56)	(6.06)	0.15	(6.46)
	మొత్తం పన్నులు	48.62	51.17	161.29	117.54	70.82	191.29
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	106.98	134.84	406.83	117.54	167.93	467.42
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	106.98	134.84	406.83	117.54	167.93	467.42
	(కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం)						
	ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)						
7	ఈక్విటీ వాటా మూలధనం	2,417.66	2,417.66	2,417.66	2,417.66	2,417.66	2,417.66
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (వార్షికం కానిది)						
	1. బేసిక్	0.44	0.56	1.68	0.49	0.70	1.94
	2. డైల్యూటెడ్	0.44	0.56	1.68	0.49	0.70	1.94

గమనిక:
ఎ) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ (యుఆర్‌ఎల్ ఆఫ్ ఫైలింగ్స్: www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.nettlinx.com) పై కూడా లభించును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For NETTLINX LIMITED
సం/-
డా.మనోహర్ లోకా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00140229

ప్రదేశం: హైదరాబాద్
తేది: 2 ఫిబ్రవరి, 2024

---

kaveri seed company limited

kaveri seeds®

STATEMENT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31 DECEMBER 2023

(₹ In Lakhs)

S. No.	Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended
		31-12-2023	30-09-2023	31-12-2022	31-12-2023	31-12-2022	31-03-2023
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total Income from Operations	14,263.16	17,132.16	14,400.39	1,05,005.72	99,667.45	1,07,035.53
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	1,481.67	1,873.16	3,988.44	31,735.37	30,014.39	28,589.44
3	Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	1,481.67	1,873.16	3,988.44	31,735.37	30,014.39	28,589.44
4	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	1,106.71	1,396.64	3,815.33	30,028.53	28,853.69	27,264.49
	Attributable to:						
	Equity Share Holders of the Company	1,177.92	1,371.68	3,809.32	29,901.35	28,721.50	27,172.55
	Non Controlling Interest	(71.21)	24.96	6.01	127.18	132.19	91.94
5	Total Comprehensive Income for the period	1,140.51	1,462.74	2,283.14	30,165.70	27,667.40	26,077.63
	Attributable to:						
	Equity Share Holders of the Company	1,211.72	1,437.42	2,277.13	30,038.15	27,534.31	25,985.49
	Non-Controlling Interest	(71.21)	25.32	6.01	127.55	133.09	92.14
6	Equity Share Capital	1,118.44	1,118.44	1,118.44	1,118.44	1,118.44	1,118.44
7	Reserve (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year .	-	-	-	-	-	1,35,387.29
8	Earnings Per Share (of Rs. 2/- each) (* not annualised):						
	Basic (Rs.)	2.52*	2.65*	7.42*	54.27*	50.14*	47.89
	Diluted (Rs.)	2.52*	2.65*	7.42*	54.27*	50.14*	47.89

Additional Information Related to Standalone Financial Results

(₹ In Lakhs)

S. No.	Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended
		31-12-2023	30-09-2023	31-12-2022	31-12-2023	31-12-2022	31-03-2023
		Unaudited	Unaudited	Unaudited	Unaudited	Unaudited	Audited
1	Total Income from Operations	11,847.48	9,612.22	12,348.81	98,189.20	93,992.56	1,00,056.43
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	1,563.45	1,395.40	3,888.01	30,322.68	28,927.70	27,725.43
3	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	1,165.71	1,072.06	3,753.87	29,021.61	28,093.33	26,704.45

NOTES

1 The above is an extract of the detailed format of quarterly financial results filed with the Stock Exchanges under 33 of the SEBI (Listing and disclosure requirements) Regulations, 2015. The full format of the quarterly financial results are available on the company's website: www.kaveriseeds.in

2 The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company in their respective meetings held on 2nd February 2024.

3 The company and its subsidiaries are engaged in the business of sale of Seeds & Micronutrients and there are no other reportable segments under Ind AS 108 "Operating Segments".

4 In respect of one of the Subsidiary Company, the accumulated losses incurred of Rs. 533.87 Lakhs on December 31, 2023 (31.03.2023: Rs. 531.34 Lakhs) have resulted in the negative net worth of Rs. 491.94 Lakhs (31.03.2023: Rs. 489.41 Lakhs). The Subsidiary's current liabilities, as on 31.12.2023, exceed its current assets by Rs. 526.03 Lakhs (31.03.2023: Rs. 523.51 Lakhs) and turnover during the nine months ended December 31, 2023 is Rs. NIL (FY 2022-23: Rs. NIL). Due to the lack of working capital required the operations of the Subsidiary Company have been substantially curtailed and its ability to continue as a going concern is solely dependent upon the infusion of funds for its operations.

Place : Secunderabad
Date : 02-02-2024

By Order of the Board
for **kaveri seed company limited**
Sd/-
G.V. Bhaskar Rao
Managing Director

Regd. Off: 513B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500 003, Telangana, India. CIN: L01120TG1986PLC006728 www.kaveriseeds.in

---

భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(రిజిస్ట్రేషన్ నెం.టి.బి.469)
హెడ్ ఆఫీస్: 13-23-30/3, కృష్ణవేణి నగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్-35.
ఫోన్: 040-24050476, 24050477, 80081000090.
Email : ceo@bhavanabank.com, bhavanabank@yahoo.com. Visit : www.bhavanabank.com

రుణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి యల్లా సూర్యకుమారి భర్త వై.లక్ష్మీకాంత్, ఫ్లాట్ నెం.210, పిజిఆర్ డివైన్, నలంద నగర్ కాలనీ, రోడ్ నెం.11, సిరిమల్లెనగర్ కాలనీ, ఉప్పర్‌పల్లి, హైదరాబాద్-500030. మొబైల్ నెం. 7036500333

హామీదారుల పేరు & చిరునామా: 1) శ్రీ.యల్లా లక్ష్మీకాంత్, తండ్రి వై.వీర స్వామి, ఫ్లాట్ నెం.210, పిజిఆర్ డివైన్, నలంద నగర్ కాలనీ, రోడ్ నెం.11, సిరిమల్లెనగర్ కాలనీ, ఉప్పర్‌పల్లి, హైదరాబాద్-500030. మొబైల్ నెం. 9849088818, 2) శ్రీ.రావుల వేణుగోపాల్ తండ్రి ఆర్.త్రిమూర్తులు, ఇ.నెం.10-2-107, స్ట్రీట్‌నెం.1, నేతాజీ నగర్, ఫతే నగర్, బాలానగర్, హైదరాబాద్-500018. మొబైల్ నెం.8466955877. 3) శ్రీ డా.క్రిష్ణశర్మ గంటి తండ్రి శ్రీ.జి.సూర్యానారాయణ, ఫ్లాట్ నెం.735, బ్లాక్-8, మనోసరోవర్ హైట్స్-3, సాయిసాగర్ ఎన్‌క్లేవ్, మనోవికాస్‌నగర్, సికింద్రాబాద్-500009, మొబైల్ నెం.9849055887.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన స్వాధీనతా ప్రకటన

ఏదైతే క్రింది సంతకందారు భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హెడ్ ఆఫీస్: 13-23-30/3, కృష్ణవేణి నగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సెక్షన్13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ నోటీసులో పేర్కొనబడిన మొత్తం 15.08.2022 నాటికి **రూ.49,81,567/-** (రూపాయలు నలభైతొమ్మిది లక్షల ఎనభైఒకవేల ఐదువందల అరవైఏడు మాత్రమే) ప్లస్ ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోకలిపి సదరు మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటుతో 16.08.2022 నుండి లెక్కించని వడ్డీని తిరిగిచెల్లించమని రుణగ్రహీత: శ్రీమతి యల్లా సూర్యకుమారి భర్త వై. లక్ష్మీకాంత్ (ఎన్‌పిఏ ఖాతా నెం.21) వారిని కోరుతూ తేది:20.09.2022నాటి డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు.

రుణగ్రహీత మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ వివరించిన ఆస్తిని **29 జనవరి, 2024**న స్వాధీనం చేసుకొన్నారు.

ప్రధానంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హెడ్ ఆఫీస్: 13-23-30/3, కృష్ణవేణి నగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్ వారికి మొత్తాలు 16.01.2024 నాటికి **రూ.25,46,982/-** (రూపాయలు ఇరవైఐదులక్షల నలభైఆరువేల తొమ్మిది వందల ఎనభైరెండు మాత్రమే) ప్లస్ ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, లీగల్& ఇతర చార్జీలతోకలిపి సదరు మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటుతో 17.01.2024 నుండి లెక్కించని వడ్డీని చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

స్థిరాస్తి యొక్క వివరణ: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేసాపువానిపాలెం గ్రామం, సీతమ్మధార, నార్త్ ఎక్స్‌టెన్షన్ లేఅవుట్‌లోని 1617చ.అ.లు లేదా 150.25 ప్లింత్ ఏరియాతో పూర్తి మొదటి అంతస్తు మరియు 282చ.అ.లు లేదా 26.33చ.మీ.ల ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తుతోసహా 489చ.గ.లు లేదా 408.86చ.మీ.ల పూర్తి విస్తీర్ణంకుగాను 326చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని& పేర్కొనబడని 2/3వభాగంతో ఫ్లాట్ నెం.ఎంజిజి-128, డోర్ నెం.50-116-18, సర్వే నెం.6, గ్రౌండ్, మొదటి& రెండవ అంతస్తులు కలిగియున్న దానిపై ఆర్‌సిసి బిల్డింగ్‌తోసహా 489చ.గ.లు లేదా 408.86చ.మీ.ల విస్తీర్ణం మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ఎంజిజి ఫ్లాట్ నెం.129, దక్షిణం: ఎంజిజి ఫ్లాట్ నెం.127, తూర్పు: ఎంజిజిఫ్లాట్ నెం.125, పడమర: 30అ.ల వెడల్పు రోడ్డు. **కొలతలు:** 489చ.గ.లు లేదా 408.86చ.మీ.ల పూర్తి విస్తీర్ణంనకుగాను 163చ.గ.లలేదా 136చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని& పేర్కొనబడని 1/3వ భాగం. **ఆస్తి యజమాని:** శ్రీ.యల్లా లక్ష్మీకాంత్, తండ్రి లేట్ యల్లావీర స్వామి, దీని ప్రకారం
(1) 1812చ.అ.ల ప్లింత్ ఏరియాతో పూర్తి గ్రౌండ్ ఫ్లోర్‌తోసహా (163చ.గ.ల) స్థలంలో 1/3వ భాగం జాయింట్ సబ్-రిజిస్ట్రార్, ఆర్.ఓ.విశాఖపట్నంలో రిజిస్టరైన రేసపువానిపాలెం, విశాఖపట్నంలోని సర్వే నెం.6 క్రింద గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్-పత్రం నెం.3694/2015, తేది.20.05.2015
(2)1617చ.అ..ల ప్లింత్ ఏరియాతో పూర్తి మొదటి అంతస్తు మరియు 282చ.అ.ల ప్లింత్ ఏరియాతో రెండవ అంతస్తుతోసహా (స్థలం-326చ.గ.లలో 2/3వ భాగం)తో జాయింట్ సబ్-రిజిస్ట్రార్, ఆర్.ఓ.విశాఖపట్నంలో రిజిస్టరైన రేసపువానిపాలెం, విశాఖపట్నంలోని సర్వే నెం.6 క్రింద గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్-పత్రం నెం.5234/2015, తేది.24.07.2015

తేది: 29.01.2024
ప్రదేశం: హైదరాబాద్

ఏ.విజయ్ కుమార్, అధీకృత అధికారి
భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,
హెడ్ ఆఫీస్: హైదరాబాద్. మొబైల్ నెం.8885501031

భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(రిజిస్ట్రేషన్ నెం.టి.బి.469)
హెడ్ ఆఫీస్: 13-23-30/3, కృష్ణవేణి నగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ పక్కన, సరూర్‌నగర్,
హైదరాబాద్-35. ఫోన్: 040-24050476, 24050477, 80081000090.
Email : ceo@bhavanabank.com, bhavanabank@yahoo.com. Visit : www.bhavanabank.com

రుణగ్రహీత పేరు & చిరునామా: శ్రీ.యల్లా లక్ష్మీకాంత్, తండ్రి వై.వీర స్వామి, ఫ్లాట్ నెం.210, పిజిఆర్ డివైన్, నలంద నగర్ కాలనీ, రోడ్ నెం.11, సిరిమల్లెనగర్ కాలనీ, ఉప్పర్‌పల్లి, హైదరాబాద్-500030. మొబైల్ నెం. 9849088818

హామీదారుల పేరు & చిరునామా: 1. శ్రీ.మల్లంపల్లి సాయి బుచ్చిరావు, తండ్రి ఎం.గంగా రాజు, ఫ్లాట్ నం.103, శ్రీ సాయి ప్యాలెస్, మహేష్ నగర్, ఈసిఐఎల్ పోస్ట్, ఎన్ఎస్‌జిసి ఎదురుగా, హైదరాబాద్-500062. 2. శ్రీ.కన్నోజు భాస్కర్ తండ్రి శ్రీ. కె.బ్రహ్మానందం, ఇ.నెం.16-11-11/57, ఫ్లాట్ నం.103, శ్రీ వృద్ధి రెసిడెన్సీ, సలీమ్ నగర్ కాలనీ, మలక్‌పేట్, హైదరాబాద్. 3. శ్రీ. మోర్ల కిషోర్ కుమార్, తండ్రి ఎం.రాములు, ఇ.నెం.9-1-19/29, వినాయక్ నగర్, లంగర్ హౌస్, హైదరాబాద్-500 008

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద జారీచేసిన స్వాధీనతా ప్రకటన

ఏదైతే క్రింది సంతకందారు భావనా రిషి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హెడ్ ఆఫీస్: 13-23-30/3, కృష్ణవేణి నగర్, జిహెచ్ఎంసి జోనల్ ఆఫీస్ పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8తో చదవగల సెక్షన్13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ నోటీసులో పేర్కొనబడిన మొత్తం 15.08.2022 నాటికి **రూ.43,06,154/-** (రూపాయలు నలభైమూడు లక్షల ఆరువేల ఒకవంద యాభైనాలుగు మాత్రమే) ప్లస్ ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలతోకలిపి సదరు మొత్తాలపై కాంట్రాక్చువల్ [illegible]

ఫారం ఏ
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా
(వాలెంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2017 యొక్క రెగ్యులేషన్ 14)
రితేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ యొక్క వాటాదారులు శ్రద్ధ వహించుట కొరకు

1.	కార్పొరేట్ పర్సన్ పేరు	రితేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్
2.	కార్పొరేట్ పర్సన్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	24-03-1992
3.	ఇన్‌కార్పొరేటెడ్/ రిజిస్టర్డ్ చేయబడిన కార్పొరేట్ పర్సన్ క్రింది అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4.	కార్పొరేట్ పర్సన్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నంబరు/ లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నెంబరు	U18100TG1992PLC014028
5.	కార్పొరేట్ పర్సన్ యొక్క నమోదిత కార్యాలయం చిరునామా & ప్రధాన కార్యాలయం చిరునామా	604, స్వప్నలోక్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, హైదరాబాద్, సికింద్రాబాద్-50003. తెలంగాణ, ఇండియా. Email: md@riteshgroup.com
6.	కార్పొరేట్ పర్సన్ యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	02-02-2024
7.	లిక్విడేటర్ యొక్క పేరు, చిరునామా, ఇమెయిల్ అడ్రస్, టెలిఫోన్ నెంబరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	పేరు: కోటేశ్వర రావు కారుచోల, చిరునామా: ఫ్లాట్ నెం.101, పవిత్ర రెసిడెన్సీ, ప్లాట్ నెం.36, ప్రగతినగర్, హైదరాబాద్-500090, తెలంగాణ, ఇండియా. ఇమెయిల్: kkraoirp@gmail.com Registration No.: IIBI/IPA-003/IPN00039/2017-18/10301
8.	క్లెయింలు దాఖలు చేయుటకు ఆఖరి తేది	03-03-2024

ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమేమనగా **02.02.2024**న **రితేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్** యొక్క వాలెంటరీ లిక్విడేషన్ ప్రారంభమైనది.
రితేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ యొక్క వాటాదారులను వారి క్లెయింల ధృవీకరణలను **03.03.2024**న లేదా ముందుగా నిర్దేశిత రూపంలో **ఐటం నెం.7** ఎదురుగా పేర్కొన్న చిరునామాలో లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసినది తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతో క్లెయింలను నేరుగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.
తప్పుడు లేదా తప్పుదోవ పట్టించు క్లెయింలు దాఖలుచేసినచో జరిమానా విధించబడును.

తేది: 02-02-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/-
కోటేశ్వర రావు కారుచోల
లిక్విడేటర్
రితేష్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్

---

kotak® కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల, కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
బ్రాంచి ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువగల అనుబంధం 4 ప్రకారం)

ఏదైతే, క్రింది సంతకందారు, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఒక బ్యాంకింగ్ కంపెనీ అనగా., బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949తో దీని రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి-27, జి-బ్లాక్, బంద్ర కుర్ల, కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051 మరియు బ్రాంచి ఆఫీసు: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ [illegible]

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, లరికె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడినది, అది దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిలరికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" 20-02-2024న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 20-02-2024న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, లరికె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్‌కాలనీ, సర్వీస్‌రోడ్, స్వీట్ మ్యాజిక్‌దగ్గర, ఎస్‌బిఐబిల్డింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 19-02-2024న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
1.	9715498 & 9850652	బోయిని బాలయ్య విజయలక్ష్మి బోయిని	అగ్రిమెంట్ నెం.9715498 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.28,44,302/- మరియు అగ్రిమెంట్ నెం.9850652 కింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి రూ.29,13,923/- మీరు చెల్లించాల్సిన మొత్తం రూ.57,58,225/- & 27-08-2018	ఫ్లాట్ నెం.718- రూ.84,00,00/- మరియు ఫ్లాట్ నెం.856- రూ.84,00,000/-	ఫ్లాట్ నెం.718- రూ.8,40,000/- మరియు ఫ్లాట్ నెం.856- రూ.8,40,000/-	భౌతిక ప్రాయంగా

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి నెం.1: టి.ఎస్.జి.ఓ.స్ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, జిహెచ్ఎంసి లిమిట్స్‌లోపు, రాజేంద్రనగర్ సర్కిల్, హైదరాబాద్ వద్దగల సర్వే నెం.156/1/2 యొక్క పార్ట్‌లో 300చ.గ.లు (250.8చ.మీ.లకు సమానమైన) విస్తీర్ణపు ప్లాట్ నెం.718 మొత్తం భాగం మరియు **సరిహద్దులు దిగువ విధంగా కలవు: ఉత్తరం:**ప్లాట్ నెం.719, **దక్షిణం:** ప్లాట్ నెం.717, **తూర్పు:** ప్లాట్ నెం.711, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.
స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి నెం.2: టి.ఎస్.జి.ఓ.స్ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, జిహెచ్ఎంసి లిమిట్స్‌లోపు, రాజేంద్రనగర్‌సర్కిల్, హైదరాబాద్ వద్దగల సర్వే నెం.156/1/2 యొక్క పార్ట్‌లో 300చ.గ.లు (250.8చ.మీ.లకు సమానమైన) విస్తీర్ణపు ప్లాట్ నెం.856 మొత్తం భాగం మరియు **సరిహద్దులు దిగువ విధంగా కలవు: ఉత్తరం:** 40'అ.లరోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.845, **తూర్పు:** ప్లాట్ నెం.855, **పడమర:** 40' వెడల్పు రోడ్డు.
బిడ్డరుదారులు బిడ్ సమర్పించుటకు ముందుగా తగిన శ్రద్ధ వహించాల్సిందిగా సలహా ఇవ్వడమైనది. వేలం లిటిగేషన్ నోటీసుకు లోబడి ఉంటుంది.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారిబిడ్(లు) దాఖలువేయువలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. [illegible]

మెట్రో రైల్ ఉద్యోగులకు కనీస వేతనాలివ్వాలి

- సీఐటీయూ నాయకుల డిమాండ్
- సీఎం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైల్లో ఐదేండ్లుగా పనిచేస్తున్న టికెట్, క్యాష్ మేనేజ్‌మెంట్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. శుక్రవారం సీఐటీయూ నాయకత్వం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయ అధికారికి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు, హైదరాబాద్ నగర అధ్యక్షులు జి.కుమారస్వామి మాట్లాడుతూ.. వేతనాలు పెంచాలని గత సంవత్సరం మెట్రో రైలు ఉద్యోగులు సమ్మెలోకి వెళ్తే కార్మికశాఖ అధికారులుగానీ.. గత ప్రభుత్వంగానీ ఉద్యోగులకు సహకరించకపోగా.. యాజమాన్యానికి సహకరించాయని చెప్పారు. కనీస వేతన చట్టం ప్రకారం మెట్రో రైల్లో పనిచేస్తున్న అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ.19,526, సెమీస్కిల్డ్ కార్మికులకు రూ.21,632, స్కిల్డ్ కార్మికులకు రూ.23,730, హైస్కిల్డ్ కార్మికులకు రూ.25,792 వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెట్రో రైల్ యాజమాన్యమైన ఎల్అండ్‌టీ కంపెనీ వారు ఉద్యోగుల వ్యవహారాలను ఒక కంపెనీకి అప్పగిస్తే.. ఆ కంపెనీ ఒక్కొక్క తరగతి ఉద్యోగులను ఒక్కొక్క కంపెనీకి అవుట్‌సోర్సింగ్‌కి ఇచ్చిందని చెప్పారు. దీంతో ఉద్యోగులు తమ సమస్యలను ఎవరికి చెప్పాలనే గందరగోళంలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు కమీషన్లు తీసుకోగా.. మిగిలిన వాటిని ఉద్యోగులకు జీతభత్యాలుగా ఇస్తుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అందువల్ల మెట్రో రైల్ యాజమాన్యమే నేరుగా ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ జమలో జరుగుతున్న అవకతవకలను సరిచేయాలని వినతిపత్రంలో వారు కోరారు.

బీజేపీ హఠావో..దేశ్‌కో బచావో

అధ్యక్ష తరహా పాలన కోసమే ఒకేదేశం... ఒకే ఎన్నికలు

- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం
- దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి
- మోడీ ప్రభుత్వం నుంచి ప్రజలకు విముక్తి కావాలి : సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 'బీజేపీ హఠావో... దేశ్‌కో బచావో'అన్న నినాదంతో ప్రజల్లోకి వెళ్తామని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. అధ్యక్ష తరహా పాలన కోసమే ఒకేదేశం ఒకే ఎన్నికలను బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం నుంచి దేశానికి, ప్రజలకు విముక్తి కల్పించడమే లక్ష్యమని ప్రకటించారు. మూడు రోజులపాటు జరగనున్న సీపీఐ జాతీయ సమితి సమావేశాలు హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. రామకృష్ణ పండా, కూనంనేని సాంబశివరావు, నిషా సిద్ధూ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రారంభోపన్యాసంలో డి రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అంతమొందించి, ఏకస్వామ్య, ఫాసిస్టు, నియంతృత్వ వ్యవస్థను తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామ్య విలువలతో పనిచేసే పార్టీలు గెలవాలని ఆకాంక్షించారు. బీజేపీని గద్దెదించడమే ప్రజల ముందున్న కర్తవ్యమని అన్నారు. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర పార్టీలు, ఇతర శక్తులు ఐక్యంగా పనిచేయాలని కోరారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

కార్పొరేట్ల బడ్జెట్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పేదల కోసం కాదనీ, కార్పొరేట్లు, బడా పారిశ్రామికవేత్తల కోసమేనని డి రాజా విమర్శించారు. కార్పొరేట్ పన్నులను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించారని చెప్పారు.

పన్నులు కట్టే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపశమనం కలిగించలేదన్నారు. యువకులు, మహిళలు, రైతులు, పేదలపై దృష్టి పెట్టామంటూ కేంద్రం ప్రకటించిందనీ, ఆ వర్గాలకు మోడీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారనీ, ఈ పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిచ్చారా?అని ప్రశ్నించారు. నిరుద్యోగం తీవ్రంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేశారా? మహిళలపై లైంగిక వేధింపులు, దాడులను అరికట్టారా? అని ఆయన నిలదీశారు. మోడీ హయాంలో భారతదేశం ప్రపంచంలో ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మళ్లీ అధికారంలోకి వస్తే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని బీజేపీ నాయకులు చెప్తున్నారని వివరించారు. కానీ దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉందన్నారు. ఈ పదేండ్లలో పేదల జీవన ప్రమాణాలు ఏమాత్రం మారలేదని విమర్శించారు. పేద ప్రజలను పట్టించుకోని మోడీ ప్రభుత్వం, బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు దాసోహమైందని చెప్పారు. అదానీ, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నదనీ, వారి కోసమే పని చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని బీజేపీ నాయకులు చెప్తున్నారని అన్నారు. అంతర్జాతీయ ఆకలి సూచీలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందని చెప్పారు. రాముని పేరు చెప్పి రాజకీయం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మోడీ చెప్పే రాముడు, గాంధీ చెప్పే రాముడికి తేడా ఉందన్నారు. ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ప్రతిపక్షాలకు ఉందన్నారు. కానీ పార్లమెంటు సమావేశాల్లో ప్రశ్నించిన ఎంపీలను మోడీ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కబంధహస్తాల నుంచి దేశాన్ని, ప్రజలను విముక్తి చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆ దిశగా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేయాలని పార్టీ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

గంజాయి దందాలో ఇద్దరు ఏపీ పోలీసులు

- 22 కిలోల గంజాయి పట్టివేత







నవతెలంగాణ-దుండిగల్

ఏపీలో విధులు నిర్వహించే పోలీసులు సెలవుల మీద హైదరాబాద్‌కు వచ్చి గంజాయి రవాణా చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీసులకు చిక్కారు. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్ మూడో బెటాలియన్‌కు చెందిన పోలీస్, మరొక కానిస్టేబుల్ రెండ్రోజులు విధులకు సెలవు పెట్టారు. హైదరాబాద్‌కు కారులో 22 కిలోల గంజాయి తీసుకొచ్చారు. బాచుపల్లిలో గంజాయిని అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా పక్కా సమాచారం తెలుసుకున్న బాలానగర్, బాచుపల్లి ఎస్ఓటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. దాంతో పోలీసులే అక్రమ సంపాదనే మార్గంగా ఎంచుకొని గంజాయిని అమ్ముతున్నట్టు నిర్ధారించారు. గంజాయి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశారు.

గిరిజనులకు నిరాశ మిగిల్చిన కేంద్ర బడ్జెట్

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్ గిరిజనులకు తీవ్ర నిరాశ మిగిల్చిందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మనాయక్, ఆర్. శ్రీరాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత పదేండ్లలో గిరిజనుల అభివృద్ధికి నూతన పథకాలను ప్రవేశ పెట్టక పోగా ఉన్న పథకాలకు సైతం అరకొరా నిధులు కేటాయించారని విమర్శించారు. 2022-23 బడ్జెట్లో రూ.8,451 కోట్లు కేటాయించి, రూ.7,273 కోట్లు మాత్రమే ఖర్చు చేసి మిగిలిన రూ.1,178 కోట్లను కేంద్రం దారిమళ్లించిందని తెలిపారు. అలాగే గతేడాది బడ్జెట్లో రూ.12,461 కోట్లు కేటాయించి సవరించిన అంచనాలో రూ. 7,605 కోట్లకు తగ్గించి గిరిజనులను దగా చేసిందని విమర్శించారు. తాజా బడ్జెట్లో కేవలం రూ.13 వేల కోట్లు కేటాయించిన మోడీ సర్కార్... దేశంలో ఉన్న 15 కోట్ల మంది గిరిజనులను ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం గిరిజనులకు కేటాయించాల్సిన నిధులను సైతం తగ్గించడం అన్యాయమని అన్నారు. గతంలో ప్రధానమంత్రి పీవీటీజీల అభివృద్ధి మిషన్ పేరుతో కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన రూ.15 వేల కోట్లు, షెడ్యూల్ ట్రైబ్ అభివృద్ధి యాక్షన్ ప్లాన్ పేరిట రూ. లక్ష 17 వేల కోట్లు గత రెండు సంవత్సరాలుగా ఖర్చు చేయకపోవడం గిరిజనుల పట్ల కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని విమర్శించారు. గిరిజనుల్లో ఆకలి, దారిద్ర్యం గతం కంటే గణనీయంగా పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి సైతం ఆందోళన వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. వారి అభివృద్ధికి ఆటంకంగా మారిన బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడం ద్వారానే న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

- హెచ్ఎండీఏ అసిస్టెంట్ సైట్ ఇన్‌చార్జి గౌతమ్
- మియాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-మియాపూర్

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్ఎండీఏ అసిస్టెంట్ సైట్ ఇన్‌చార్జి గౌతమ్ హెచ్చరించారు. హైదరాబాద్ మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101 ప్రభుత్వ భూముల్లో కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టగా.. శుక్రవారం హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులు ఆ అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం ఎవరు చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. అమాయక ప్రజలు కొంతమంది రియల్టర్ల మాటలు నమ్మి ప్రభుత్వ భూములు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఎవరూ మధ్యవర్తుల మాటలు నమ్మి ప్రభుత్వ భూములు కొనుగోలు చేయొద్దని సూచించారు. నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం ఎవరు చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సందర్శించిన వారిలో.. శేరిలింగంపల్లి ఆర్ఐ శ్రీనివాస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై సంతోష్‌రెడ్డి, రెవెన్యూ హెచ్ఎండీఏ సిబ్బంది ఉన్నారు.

16న ఆర్టీసీ కార్మికుల సమ్మె

- కేంద్రం వైఖరికి నిరసనగా...ఎమ్‌డీకి సమ్మె నోటీసు ఇచ్చిన ఆరు కార్మిక సంఘాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని ఆర్టీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో తామూ భాగస్వాములం అవుతున్నట్టు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)లోని ఆరు కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు సమ్మె నోటీసు అందచేశాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భారత న్యాయ సంహితలోని సెక్షన్ 106 (హిట్ అండ్ రన్) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం అమల్లోకి తెచ్చిన మోటార్ వాహన చట్టం-2019ని సవరించాలని కోరారు. టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్), ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ), స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌డబ్ల్యుయూ), బహుజన వర్కర్స్ యూనియన్ (బీడబ్ల్యుయూ), బహుజన కార్మిక యూనియన్ (బీకేయూ), కార్మిక పరిషత్ (కేపీ) సంఘాలు ఎమ్‌డీకి సమ్మె నోటీసు ఇచ్చాయి. సంస్థలోని కార్మిక సంఘాలు కూడా సమ్మె నిర్ణయం తీసుకొని, కార్మిక ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశాయి. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రవాణా రంగ ఫెడరేషన్లు ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. దానిలో భాగంగానే రవాణా రంగాన్ని, ఆర్టీసీలను రక్షించుకోవాలని, డ్రైవర్లను జైళ్లకు పంపే భారత న్యాయ సంహిత సెక్షన్ 106 (1,2) రద్దుచేయాలనే డిమాండ్లతో సమ్మెలోకి వెళ్తున్నామన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, కోశాధికారి గంగాధర్, ఈయూ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, బీడబ్ల్యుయూ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్, బీకేయూ ప్రధాన కార్యదర్శి కత్తుల యాదయ్య, కేపీ ప్రధాన కార్యదర్శి బీ యాదగిరి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా 22 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమ్మె నోటీసులకు జతచేశారు. మరికొన్ని సంఘాలు కూడా త్వరలో సమ్మె నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయని వారు తెలిపారు. విద్యుత్ బస్సులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలను ఆర్టీసీలకూ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

- రెండు నెలల్లో 15 మంది ఆత్మహత్యకు పాల్పడ్డారు
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలి
- ప్రతి కుటుంబానికి నెలకు రూ. 10 వేల ఆర్థిక సాయం అందించాలి
- సీఎం రేవంత్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ప్రజాపాలన తెస్తామంటూ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రజావ్యతిరేకిగా మారిపోయారని విమర్శలు గుప్పించారు. అనాలోచిత విధానాలతో, ఒక హామీ అమలుచేసే హడావుడిలో మరో వర్గాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్న తీరు ఆయన పాలనా వైఫల్యాన్ని కళ్లకు కడుతోందని దుయ్య పట్టారు. నిరుపేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోలకు గిరాకీ లేకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక ఇటీవలి కాలంలో 15 మంది డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. బతుకు బండి ఈడ్చలేక గురువారం బేగంపేటలోని ప్రజాభవన్ ముందు తనకు ఇంతకాలం బువ్వపెట్టిన ఆటోను ఒక డ్రైవర్ తగులబెట్టుకున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న 6.50 లక్షల మంది ఆటోడ్రైవర్లకు ప్రతినెలా రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుంటే త్వరలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మన సైబర్ సెక్యూరిటీ దేశంలోనే నెంబర్ వన్

- సైబర్ నేరాలపట్ల అప్రమత్తత అవసరం : డీజీపీ రవిగుప్తా



నవతెలంగాణ- సీటీబ్యూరో

మన సైబర్ సెక్యూరిటీ సిస్టం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తత అవసరమని రాష్ట్ర డీజీపీ రవిగుప్తా అన్నారు. ఎంత చదువుకున్న వారైనా సైబర్ నేరాలబారిన పడుతున్నారని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఐసీసీసీ భవనంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. దేశంలోనే టీ4సీని స్థాపించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని, అలాగే దేశంలో ప్రత్యేక సైబర్ బ్యూరోను ఏర్పాటు చేసింది కూడా తెలంగాణ అన్నారు. రాష్ట్రంలో సైబర్ నేరాలను సమగ్ర పద్ధతిలో బ్యూరో పరిశీలిస్తుందని, నేరాల పోకడలను విశ్లేషిస్తుందని, సైబర్ పోలీస్ స్టేషన్‌లకు మార్గనిర్దేశం చేస్తుందని చెప్పారు. సైబర్ నేరస్థులు చెప్పే మాయమాటలతో వారికి చిక్కుతున్నామని తెలిపారు. తాను సైతం ఓసారి సైబర్ నేరస్థుల మాయమాటలతో వారికి చిక్కానని, కానీ, అప్రమత్తతో బయటపడ్డానని చెప్పారు. సైబర్ నేరస్థులను పట్టుకోవడంలో, రికవరీలో మనం దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. బాధితుల నుంచి డబ్బులు కాజేసిన సమయంలో కూడా నేరస్థుల బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసి సొమ్మును రికవరీ చేస్తున్నామన్నారు.

టీఎస్‌సీఎస్‌బీ డైరెక్టర్, శిఖా గోయెల్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్‌లను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. టీ4సీకి ఇప్పటివరకు 90వేల ఫోన్లు వచ్చాయన్నారు. దాదాపు రూ.128 కోట్లకు పైగా అనుమానిత మొత్తాలను బ్యూరో స్తంభింపజేసిందని, బాధితులకు దాదాపు రూ.8 కోట్ల వరకు రీఫండ్ చేసిందని చెప్పారు. దేశవ్యాప్తంగా వివిధ కేసుల్లో 12,053 పీటీ వారెంట్లు జారీ చేయగా.. అందులో 2025 కేసులు తెలంగాణకు చెందినవి ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు చెందిన 870 మంది పోలీసు సిబ్బందికి బ్యూరో ప్రత్యేక శిక్షణ అందించినట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి నిందితుల సమాచారం, దేశవ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులతో పంచుకున్న సమాచారాన్ని సేకరించడం ద్వారా బ్యూరోలో మొత్తం 66,726 ఇంటర్‌స్టేట్ క్రైమ్ లింక్‌లు స్థాపించారనిన్నారు. మొత్తం సైబర్ సెక్యూరిటీ వ్యూహంలో భాగంగా, బ్యూరో దాదాపు 19000 అనుమానాస్పద యూఆర్ఎల్‌లను పరిశీలించి మోసపూరితమైనదిగా భావించిన 4481 లింక్‌లను తీసేసిందని తెలిపారు. అలాంటి లింక్‌లను హోస్ట్ చేస్తున్న లేదా ఈ లింక్‌ల నుంచి ల్యాండింగ్ చేస్తున్న 1638 వెబ్‌సైట్‌లను కూడా తీసేసినట్టు చెప్పారు. 2023-24 సంవత్సరానికి వివిధ ప్రభుత్వ విభాగాలకు 13 కీలకమైన సైబర్ సేఫ్టీ అడ్వైజరీలు జారీ చేయడం జరిగిందని, సైబర్ నేరగాళ్ల ఉపయోగించే 27,600 సిమ్ కార్డులను బ్లాక్ చేసినట్టు తెలిపారు. గత నెల నుంచి, ఐఎంఈఐ బ్లాకింగ్ కూడా ప్రారంభమైందని చెప్పారు. వ్యక్తిగత వివరాలను, రహస్య నెంబర్లను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్‌లను క్లిక్ చేయొద్దన్నారు. కొరియర్, ఇంటర్‌నెట్, బ్యాంకింగ్ పేర్లతో సైబర్ నేరస్థులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సీపీ కె.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోపల ఎస్..బయట నో!

(మొదటిపేజీ తరువాయి)


నిర్వహణ, నీటి వాటాల కేటాయింపు తదితర అధికారాలను కేఆర్ఎంబీకి కట్టబెట్టాలని కేంద్రం తెలుగు రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నది. దీన్ని ఏపీ స్వాగతించగా, తెలంగాణ ఒక సారి ఖండించినట్టు, మరోసారి అంగీకరించనట్టుగా వార్తలొస్తున్నాయి. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకుపోవడంలో ప్రభుత్వం చొరవచూపాలని సాగునీటిరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కేఆర్ఎంబీకి అధికారాలను కట్టబెట్టడం అంటే ఏపీకి మేలు చేయడమేననే వ్యాఖ్యానాలు వస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతుతో ఏపీ నిబంధనలకు విరుద్ధంగా సొంత అవసరాలను నెరవేర్చుకుంటుందనే ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి. దీన్ని అడ్డుకోవాలనే డిమాండ్లు వస్తున్నాయి. అయితే తెలంగాణ సాగునీటి శాఖ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రజలు, మీడియాలో వస్తున్న విమర్శల నేపథ్యంలో తెలంగాణ సాగునీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్ శుక్రవారం స్పందించారు. రాహుల్ బొజ్జ మీడియాతో చిట్‌చాట్ చేసి పత్రికా ప్రకటన విడుదల చేయగా, మురళీధర్ విలేకర్లతో మాట్లాడారు. వివరాలు వారి మాటల్లోనే..

పత్రికల్లో వచ్చింది వాస్తవం కాదు
ప్రజలు, పార్టీలు నిజాలు గ్రహించాలి : సాగునీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ



ప్రాజెక్టుల అప్పగింతపై ఢిల్లీలో జరిగిన సమావేశానికి కొనసాగింపుగానే హైదరాబాద్‌లో మరోసారి నిర్వహించారు. అప్పగింతకు కేఆర్ఎంబీ చైర్మెన్ ముందు అనేక షరతులు పెట్టాం. సమస్యలు పరిష్కరిస్తేనే ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించే విషయం ఆలోచిస్తాం. ఇరు రాష్ట్రాల మధ్య నీటి వాటా గతంలో 34:66 నిష్పత్తిలో ఉంది. అప్పుడు మనకు ప్రాజెక్టులు లేవు. ఇప్పుడు పెరిగిన దృష్ట్యా ఇప్పుడు దానిని 50:50 నిష్పత్తిలో చేయాలని డిమాండ్ పెట్టాం. ట్రిబ్యునల్-1 ప్రకారం స్థానిక అవసరాలకే తొలిప్రాధాన్యత ఇవ్వాలి. శ్రీశైలంకు విద్యుత్ ప్రాజెక్టుగానే ప్రణాళిక సంఘం తొలుత అనుమతి ఇచ్చింది. పోతిరెడ్డిపాడు ద్వారా కేవలం 34 టీఎంసీలను మాత్రమే తరలించడానికి ఏపీని కట్టడి చేయాలి. తాగునీటి కోసం వినియోగించే నీటిలో కేవలం 20 శాతాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకోవాలి. ఒక నీటి సంవత్సరంలో దాచుకున్న నీటిని వచ్చే సంవత్సరంలో వాడుకునేలా అవకాశమివ్వాలి. కృష్ణా బేసిన్‌లో అవసరమైన దాని కంటే ఎక్కువ ప్రాజెక్టులను కడుతున్న ఏపీని అడ్డుకోవాలి. ఇరు రాష్ట్రాలకు చెందిన కామన్ ప్రాజెక్టులను మాత్రమే కేఆర్ఎంబీకి అనుమతిస్తామని అనాడు చెప్పాం. ఆర్థికపరమైన అవసరాలకోసం సీడ్ మనీగా రూ. 200 కోట్లను ఇచ్చేందుకు గత బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్నాం. శ్రీశైలం, సాగర్‌లోని 15 అవుట్‌లెట్లలో 10 అవుట్ లెట్ల అప్పగింతకు ప్రభుత్వ అనుమతి పొందాల్సిన అవసరం ఉందని గతంలోనే చెప్పాం. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు 10 అవుట్‌లెట్ల ద్వారా నీటి వాటాలు తేల్చాల్సి ఉంది. పత్రికల్లో తప్పుడు సమాచారం వస్తున్నది. ఇది సరికాదు. అప్పగింత జరగాలంటే సమస్యలు పరిష్కరించాల్సిందే. ఢిల్లీలో జరిగిన సమావేశంలో తెలంగాణ చెప్పిన అంశాలు నమోదు చేయలేదు. దీంతో గందరగోళం ఏర్పడింది. చర్చల వివరాలను ప్రభుత్వానికి చెప్పి, ఆ తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పాం. సున్నితమైన అంశాల పట్ల మీడియా సమయమనం పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగించలేదు
నీటి వాటాలు తేల్చేది త్రిసభ్య కమిటీనే : రాష్ట్ర సాగునీటి శాఖ ఈఎన్సీ మురళీధర్



సాగర్‌ను కేఆర్ఎంబీకి అప్పగించలేదు. నీటి వాటాలు తేల్చేది త్రిసభ్య కమిటీనే. గతంలో చెప్పినట్టు 50:50 నిష్పత్తి డిమాండ్‌ను వదులుకో లేదు. షరతులు అంగీకరిస్తేనే అప్పగించే విషయం ఆలోచిస్తాం. విద్యుత్ కేంద్రాల అప్పగింత మా చేతుల్లో లేదు. అది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం. గత జనవరి 17వ తేదీన దిల్లీ సమావేశంలో మేము అంగీకరించని అంశాలు కూడా కేంద్ర జలశక్తి శాఖ మినిట్స్‌లో పేర్కొన్నది. ఇది సరికాదు. ఈమేరకు ఈ విషయమై అభ్యంతరాలను తెలియజేస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ కేంద్రానికి రాశారు. షరతులు అంగీకరించకుండా ప్రాజెక్టులు అప్పగించబోమనీ, అపెక్స్ కౌన్సిల్‌కు నివేదించాలని గతంలోనే స్పష్టంగా చెప్పాం. సీఆర్పీఎఫ్‌ను ఉపసంహరించుకోవాలని కోరాం. నీటి నిర్వహణ కృష్ణా బోర్డు, రెండు రాష్ట్రాలు సంయుక్తంగా చేస్తాయి. కేటాయింపులు త్రిసభ్య కమిటీనే చేస్తుంది. గతంలో కూడా ఇదే విధానం ఉంది, కొత్తగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించారనడం దురదష్టకరం. సాగర్‌కు చెందిన పది ఔట్ లెట్లను కృష్ణా బోర్డు నిర్వహిస్తుంది, రెండు రాష్ట్రాల ఇంజినీర్లు నిర్వహణలో ఉంటారు. ఇప్పుడు అప్పగింత, స్వాధీనం అంటూ ఏదీ లేదు. ఎంత మంది సిబ్బంది కావాలి, ఏం చేయాలన్న విషయమై ఇంకా కసరత్తు జరగాలి. స్పష్టత రావాలి. ఇప్పటికీ కొన్ని సమస్యలు వస్తున్నాయి, బోర్డుకు జవాబుదారీ తనం ఉండాలి. పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ 34 టీఎంసీలకు మించి నీరు తీసుకోకుండా నియంత్రించాలి. ప్రాజెక్టుల అప్పగింతపై చర్చ జరుగుతోంది, ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

ప్రేమ వివాహం.. యువకుని ఇంటికి నిప్పు..

- సిలిండర్ పేలి ఇంట్లో వస్తువులన్నీ దగ్ధం
- ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-నర్సాపూర్

ఒకే గ్రామం.. ఒకే కులానికి చెందిన యువతీయువకులు ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించుకుని కొద్దిరోజుల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. కాగా, వీరి పెండ్లి ఇష్టం లేని యువతి కుటుంబసభ్యులు, బంధువులు కోపోద్రిక్తులై యువకుని ఇంటికి నిప్పు పెట్టగా, ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన సోమగారి ప్రశాంత్, పిట్ల జ్యోతి ప్రేమ వివాహం చేసుకున్నారు. పెండ్లి విషయం తెలుసుకున్న యువతి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులతో కలిసి ప్రశాంత్ ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో డీజిల్ పోసి నిప్పు పెట్టారు. దాంతో ఇంట్లోని వస్తువులన్నీ పూర్తిగా కాలిపోవడంతో పాటు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు తూప్రాన్ సీఐ కృష్ణ, ఎస్ఐ రవికాంతరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. యువకుని తల్లి సోమగారి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డా. కళ్యాణ్, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యేలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి శుక్రవారం కలిశారు. తర్వాత బొకేలు అందచేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట బీజేపీ నేతలు ఎ. మహేష్, కే. సురేందర్, కె భాస్కర్, జగన్, కుమార్ మోతీలాల్, హరి, వేణు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్

సైదాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్



నవతెలంగాణ - సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిసర ప్రాంతాలల్లో కార్పొరేటర్ పర్యటించి, స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీ పరిసరాల ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తీయించారు. రోడ్లు, కాలనీ నివాస ప్రాంతాలలో చెత్తను తీసివేయించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఏమైన ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రైన్ పనులు పూర్తి చేయాలి : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

బాక్స్ డ్రెన్ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ పరిధిలోని న్యూ పద్మ నగర్ కాలనీ నందు జరుగుతున్న బాక్స్ డ్రైన్స్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు..బాక్స్ డ్రైన్స్ ఎత్తు తగ్గించాలని సుధీర్ రెడ్డిని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో చర్చించి, తరువాత నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే ఉదయ్ నగర్ కాలనీ బాక్స్ డ్రైన్స్ కూడా అతి త్వరలో జంక్షన్ దగ్గర కలపడం జరుగుతుందని తెలిపారు. ఈ పనులు సకాలంలో పూర్తి అయితే వరదనీటి ముంపు సమస్య నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, డివిజన్ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి, రవి ముదిరాజ్, మల్లేష్‌గౌడ్, ఉమ మాహేశ్వర్, నగేష్, శివ, నిష్కాంత్ రెడ్డి, జగదీష్ కాలనీ వాసులు శ్రవణ్ కుమార్ రెడ్డి, యాదయ్య విజయానంద్‌రెడ్డి, నారాయణ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

'వేసవికల్లా తాగునీరందించేలా పనులు జరగాలి'

- ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ - 2 రిజర్వాయర్లను పరిశీలించిన ఎండీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓఆర్ఆర్ - 2 ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్లను వేసవి కల్లా పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ ఆర్ ప్రాజెక్టు - 2, ప్యాకేజీ - 2లో రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని కిస్మత్ పూర్, మంచిరేవుల, భైరాగి గూడ, గంధం గూడ, బృందావన్ కాలనీ, ఎర్రకుంట అభ్యుదయ నగర్, గండిపేట్‌లలో నిర్మాణం పూర్తి చేసుకున్న పలు రిజర్వాయర్లను శుక్రవారం ఎండీ సందర్శించారు. రిజర్వాయర్లలో ఇన్‌లెట్, అవుట్ లెట్‌లు పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లను, కొత్తి రిజర్వాయర్ల వల్ల లబ్ది జరిగే ప్రాంతాల వివరాలను ఆరా తీశారు. మిగిలిపోయిన డిస్ట్రిబ్యూషన్ లైన్లు, ఇతర పనులను పూర్తి చేసి ఈ వేసవిలో వంద శాతం నీరు సరఫరా అందించే లాగా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రిజర్వాయర్ల వివరాలతో కూడిన సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని రిజర్వాయర్లు ఒకే శైలిలో బోర్డులు ఉండాలని సూచించారు. అలాగే నీరు పొదుపు చేయడంతోపాటు వృథాను అరికట్టే విధంగా రిజర్వాయర్లపై నినాదాలు రాయించాలన్నారు. అనంతరం ఉస్మాన్ సాగర్ జలాశయాన్ని సందర్శించారు. రిజర్వాయర్ గేట్లను పరిశీలించిన ఎండీ నీటి స్థాయి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉస్మాన్ సాగర్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించి జలాశయ నిర్మాణం పూర్తయిన నాటి నుంచి నీటి మట్టాల లాగ్ బుక్‌ని పరిశీలించారు. వందేండ్ల చరిత్ర కలిగి ఈ బుక్ నిచూసి ఆయన ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్/ప్రాజెక్టు డైరెక్టర్ - 2 రవికుమార్, సీజీఎం టీవీ శ్రీధర్, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్ డివిజన్‌లోని సాయి సూర్య కాలనీలో చేపట్టిన నూతన సీసీ రోడ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కాలనీలో మిగిలి ఉన్న రోడ్లకు వీలైనంత త్వరగా సీసీ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని స్థానికులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఈ చంద్ర శేఖర్, వర్క్ ఇనిస్పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అఖిల్, చంద్ర శేఖర్, సందీప్, గణేష్, అసిఫ్, వెంకన్న కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



'జీవో 46ను వెంటనే రద్దు చేయాలి'

నవతెలంగాణ - చైతన్యపురి

జీవో 46ను రద్దు చేస్తానని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ప్రకారం వెంటనే దానిని రద్దు చేయాలని బాధితులు కోరారు. ఈ మేరకు శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్‌లో మీడియా సమావేశం నిర్వహించిన బాధితులు తమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో జీవో 46ను బాధితులకు అనుకూల ప్రకటన ప్రభుత్వం నుండి రాకపోతే..మినిస్టర్ల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరి ఇదే విధంగా కొనసాగితే వచ్చే ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున నిలబడిన అభ్యర్థిని ఓడిస్తామని అన్నారు. మా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో మాకు అర్థం కావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, అనిల్, నవీన్, ప్రవీణ్, ఆకాష్, శంకర్, మధు, వెంకట్, రాముడు, శ్రీకాంత్, వసంత్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అనుభవాలు అవసరం



- కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-హయత్ నగర్

సీనియర్ సిటిజన్స్ అనుభవాలు సమాజానికి ఎంతో అవసరం అని కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండోర్ గేమ్స్ పోటీలలో గెలుపొందిన సీనియర్ సిటిజన్స్‌కు డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీ సంక్షేమ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ బహుమతులను అందజేశారు. తర్వాత డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కలిసి కట్టుగా, మానసిక ఉల్లాసంగా ఉండేందుకు ఈ ఆటల పోటీలు నిర్వహించుకోవడం, నేను సైతం పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ పి.సోమిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నర్సింహా రావు, ప్రతాప్ రెడ్డి, యాదిరెడ్డి, సుధాకర్, మధుసూదన్ రావు, అమృత్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రంగా రెడ్డి కోర్టులో పార్కు ప్రారంభం





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టులో శుక్రవారం పార్కును ప్రారంభించారు. గతంలో ఈ స్థలం పూర్తిగా పిచ్చి మొక్క లతో ఒక బావిలాగా ఉండేది. అందులో చెత్తా చెదార మంతా పేరుకుపోయి ఉండేది. దానిని పూర్తిగా చదును చేయించి అందంగా తీర్చిదిద్దడానికి పార్క్‌గా ఏర్పాటు చేశారు. అందుకోసం అడ్వకేట్ కో-ఆపరేటివ్ సొసైటీ వాళ్లు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా ఇదే కార్య క్రమంలో న్యాయవాదుల సమక్షంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం వాసవి క్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించారు. ఈ రెండు కార్యక్రమాలు ఉదయం ఆహ్లాదకర వాతా వరణంలో స్వచ్ఛందంగా ప్రారంభించారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ శశిధర్ రెడ్డి, మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పట్టాభిరామ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మాధవరెడ్డి, మిగతా కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పాత నేరస్థుడు అరెస్ట్



నవతెలంగాణ - చైతన్యపురి

రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసిన ఘటన చైతన్యపురి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇనిస్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. అల్కాపురిలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో గత నెల 31న రాత్రి సమయంలో చోరీ జరగడంతో ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు..నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడిపై గతంలో 12 కేసులు నమోదయ్యాయి. సూర్యాపేటలో 5 కేసులు, నార్సింగిలో 3 , కేతపల్లిలో 3, కోదాడలో 1 కేసు నమోదు అయిందని, అతడు సూర్యాపేటకు చెందిన గాజుల ప్రశాంత్ అని దర్యాప్తులో తేలింది. అతని వద్ద నుంచి 17 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యా సంస్థల ఇంటర్మీడియెట్ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న సీఓఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆదివారం 4/2/2024 తేదీన ఉదయం 9గంటల లోపు నాదర్‌గుల్‌లోని నోబుల్ పీజీ కాలేజీ నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల కేంద్రానికి హాజరు కావాలని ప్రిన్సిపాల్ రఘునందన్ రావు సూచించారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మద్యం మత్తులో వృద్ధుడి హత్య



నవతెలంగాణ- హయత్‌నగర్

తన తల్లిదండ్రులను తిట్టాడని తాగిన మత్తులో ఆటో డ్రైవర్ ఓ వృద్ధుడిని హత్య చేసిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం నిందితుడి వివరాలను హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. గత నెల 29న మునగానూర్ రోడ్‌కు వెళ్లే దారిలో అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధుడు మృతి చెందాడని ఫిర్యాదు స్వీకరించిన హయత్ నగర్ పోలీసులు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నందీపాటి నర్సయ్య(55) మునగానూర్ గ్రామంలో ఓ బిల్డర్ వద్ద వాచ్‌మెన్‌గా పని చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇతని స్వస్థలం ఖమ్మం జిల్లా. గత నెల 29న నర్సయ్య మునగానూర్ రోడ్‌కు వెళ్లే దారిలో ఉన్న సాయి బాబా గుడి పక్కన మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన నేనావత్ రాజు తన ఆటోలో బంజారా కాలనీ నుండి మునగానూర్ వైపు వస్తుండగా ఇద్దరి మధ్య కొంత మాటలు కలిశాయి. ఆ తర్వాత వాళ్లిద్దరు కలిసి ఆటోలో కూర్చుని మద్యం సేవిస్తుండగా..ఇద్దరి మధ్య మాట మాట పెరిగి భూతులు తిట్టుకోసాగారు. ఈ క్రమంలో నర్సయ్య రాజు తల్లిదండ్రులను తిట్టాడు. దీంతో కోపోద్రిక్తుడైన రాజు నర్సయ్య మెడకు ఉన్న కండువాతో అతన్ని చంపి, తగులబెట్టి ఊరికి పారిపోయాడు. లోతుగా విచారణ చేపట్టిన పోలీసులు అక్కడ ఉన్న సీసీ కెమెరాలను సైతం పరిశీలించారు. నేరస్తుడిని శుక్రవారం అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఆటో స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, హయత్ నగర్ ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ నిరంజన్, ఎస్ఐ సూర్య తదితరులు పాల్గొన్నారు.

'సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి'



నవతెలంగాణ - బడంగ్‌పేట్

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అల్మాస్‌గూడ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దన్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, గౌరవ అధ్యక్షులు లాలూ నాయక్ అన్నారు. శుక్రవారం అల్మాస్ గూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. భారత దేశంలో 13కోట్లు, తెలంగాణలో 40లక్షల మంది జరుపుకునే బంజారా జాతిపిత అయిన సంత్ సేవలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించడంతో పాటు ఆయన చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. సేవలాల్ మహారాజ్ ప్రజల కోసం ధర్మ ప్రచారం, మత మార్పిడిని అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటి అనేక ఉద్యమాలు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

' కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం'



నవతెలంగాణ - ధూల్‌పేట్

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్ అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె సన్నాహాల్లో భాగంగా కిషన్ గంజలోని సీఐటీయూ గోషామహల్ జోన్ కార్యాలయంలో శుక్రవారం హమాలీల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను కేంద్రం తెచ్చిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను మోసం చేస్తుందన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ గోషామహల్ జోన్ కన్వీనర్ కే.జంగయ్య, స్థానిక నాయకులు పి.చెన్నయ్య ఆర్.సాయిలు, జి.నర్సింహ, పి కురుమయ్య సిద్దులు, సత్తయ్య, బలరామ్, మచ్చయ్య, వెంకటేష్, శివాజీ, నిరంజన్ పాల్గొన్నారు.

ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి

- సీఐటీయూ జోన్ కార్యదర్శి ఎస్ కిషన్

కాంట్రాక్టు కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్ కిషన్ డిమాండ్ చేశారు. సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ బాబా నగర్ లేబర్ అడ్డా వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ అధికారంలో వచ్చినప్పటి నుంచి ధరలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు కృష్ణ, ముక్తార్, శ్రీకాంత్, లక్ష్మణ్, గోరె భాయి, పీపుడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ సౌత్ కమిటీ కార్యదర్శి శ్రావణ్ కుమార్

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలనీ సీఐటీయూ సౌత్ కమిటీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో హమాలీ కార్మికులు పాల్గొంటారని గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ సెక్రటరీకి సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సౌత్ కమిటీ అధ్యక్షురాలు ఎం.మీనా, హమాలీ యూనియన్ సౌత్ కమిటీ కార్యదర్శి బి.రాములు, నగర నాయకులు జి.విఠల్, కార్వాన్ జోన్ కన్వీనర్ కళ్యాణ్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





'స్వయం ఉపాధితో యువత రాణించాలి'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

యువత స్వయం ఉపాధితో రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన పాలమూరు గ్రిల్స్ మల్టీ క్యూసిన్ అండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, జిట్ట సురేందర్ రెడ్డి, నిర్వాహకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను నాణ్యతతో అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిషోర్ రెడ్డి, రమేష్ చంద్రారెడ్డి, పవన్ కళ్యాణ్, అర్జున్, వికాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదు

- బహదూర్‌పుర ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరుణ కుమార్
- 8 మందికి జైలు, జరిమానా..

నవతెలంగాణ - ధూల్ పేట్

తాగి వాహనాలు నడిపితే శిక్ష తప్పదని బహదూర్ పుర ట్రాఫిక్ ఇనిస్పెక్టర్ కరుణ కుమార్ అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో 8 మందికి జైలు శిక్ష, జరిమానాను న్యాయస్థానం విధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహదూర్‌పుర పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 8 మందికి నాంపల్లి 9వ మెట్రోపాలిటన్ కోర్టు నేరారోపణ చేస్తూ శిక్ష విధించిందని అన్నారు. వారిలో ఒక వ్యక్తికి 8 రోజులు, నలుగురు వ్యక్తులకు 4 రోజులు, ముగ్గురు వ్యక్తులకు 2 రోజుల శిక్షతో పాటు జరిమానా కూడా విధించిందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు.

మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శిగా చింతల రాజశేఖర్ నియామకం



నవతెలంగాణ-ఘట్కేసర్

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా చింతల రాజశేఖర్ ఎన్నికైయ్యారు. శుక్రవారం చింతల రాజశేఖర్ మాట్లాడు తూ.. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు ఆర్కే జైన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సహేరా భానుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధతో నిర్వర్తిస్తాననమి తెలిపారు.

రేపు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

- వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా 'మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్' ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

వరల్డ్ కాన్సర్ డే సందర్భంగా మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, ఆహ క్లినిక్స్ అనుసంధానంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరం ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు 'ఆహ క్లినిక్స్, టెలికాం నగర్, మెయిన్ రోడ్డు గచ్చిబౌలి'లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంటుంది. ఈ శిబిరంలో ప్యాప్స్ స్మెర్ టెస్ట్, మమోగ్రఫీ స్క్రీనింగ్, రాండమ్ బ్లడ్ షుగర్, క్యాన్సర్ స్పెషలిస్ట్ కన్సల్టేషన్, గైనకాలజిస్ట్ కన్సల్టేషన్ ఉచితంగా ఉంటుంది. ఈ లక్షణాలు దగ్గినప్పుడు రక్తం, తరచుగా కడుపునొప్పితో కూడిన జ్వరం, నమలడం లేదా మింగడంలో ఇబ్బంది, శరీరం మీద గడ్డలు, మలంలో రక్తం, అకారణంగా బరువు తగ్గడం, తరుచుగా దగ్గు రావడం, పొగాకు తాగడం, నమిలే అలవాటు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని మెడికర్ హాస్పిటల్ తెలిపింది. అపాయింట్మెంట్ కోసం 9888977712/ 9160884461 నెంబర్లను సంప్రదించవచ్చు.

టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు సత్తెమ్మ ఆర్.ఎల్ నగర్‌లో ఏర్పాటు చేసిన సుధా టిఫిన్ సెంటర్‌ను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తెమ్మకు శుభాకాంక్షలు తెలిపి, వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుదాస్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ ఫేజ్-1లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, నిస్సార్, అహ్మద్ ఘోరి తదితరులు పాల్గొన్నారు.

రాజేశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్యే బండారి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చర్లపల్లి డివిజన్‌కు చెందిన రాజేశ్వర్‌రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ ఏఎస్‌రావు నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాచారం డివిజన్ అధ్యక్షుడిగా బండారం శ్రీకాంత్‌గౌడ్ నియామకం



నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షుడిగా బండారం శ్రీకాంత్ గౌడ్ నియమితులయ్యారు. శుక్రవారం ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి శ్రీకాంత్‌గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పరమేశ్వర్ రెడ్డి సూచించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి , సత్తయ్య యాదవ్, బండారి రఘు, భద్రయ్య సేవాద వెంకటేష్, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, టోనీ ఫ్రాన్సిస్, సీహెచ్ నరేష్, గద్ద క్రాంతి, అజీమ్ భాయ్, రాకేష్, ఖుద్దూస్, కృష్ణ యాదవ్, అశోక్, నరేందర్ యాదవ్, మణికంఠ, ప్రవీణ్ చారి, శ్రీనివాస్ రెడ్డి, బండారి మోహన్, బండారం మధు, సందీప్, టిల్లు, జాఫర్, రహీం, శేఖర్, పవన్, బాలు యాదవ్, మదనచారి, బాలరాజు, సతీష్ ఉన్నారు.

ఘట్కేసర్‌లో బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుల నియామకం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్‌లో బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులను శుక్రవారం నియమించారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ బీసీసెల్ అధ్యక్షులుగా సారా మురళీ గౌడ్, 18వ వార్డు అధ్యక్షులుగా కూతాడి సతీష్, 15వ వార్డు అధ్యక్షులుగా సారా అరవింద్‌గౌడ్, 11వ వార్డు అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్, బీసీసెల్ ప్రధా న కార్యదర్శిగా దయ్యాల కుమార్‌లను ఘట్కేసర్ మున్సిపాల్టీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్‌గౌడ్ నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం బండారిశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మెన్ సారా శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి బర్ల హరిశంకర్ ముదిరాజ్, బబ్బురి శ్రీనివాస్ గౌడ్, నగేష్, శ్రీనివాస్ గౌడ్, నర్రా పోచయ్య ముదిరాజ్, బోయిని నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు సీతారాంరెడ్డి మంజుల దంపతులు శుక్రవారం ఆయన ఇంటి వద్ద కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు.
-నవతెలంగాణ,కాప్రా

మల్లారెడ్డి కాలేజీల్లో..
సరైన విద్యా ప్రమాణాల్లేవు

- కల్వకుంట్ల కుటుంబంలా.. మల్లారెడ్డి కుటుంబానికి పదవులు
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విద్యా నేరగాడు అని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మల్లారెడ్డి విద్యా సంస్థల్లో సరైన విద్యా ప్రమాణాలు పాటించకుండా విద్యార్థుల ఆత్మహత్యలు, మరణాలకు కారకుడయ్యారని విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. వందలాది ఎకరాల ప్రభుత్వ, పేదల భూములు ఆక్రమించుకుని కాలేజీలు, యూనివర్సిటీలు, బంగ్లాలు నిర్మించి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. సరైన విద్యా ప్రమాణాలు పాటించకుండా మల్లారెడ్డి రియల్ ఎస్టేట్, విద్యా నేరగాడుగా మారారని విమర్శించారు. ఆయన చేసినా భూ కబ్జాలు, అవినీతి నుంచి తప్పించుకోవడానికే సీఎం రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి అని దిగజా రుడు మాటలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ఇప్పటికే ఆయన, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉంటూ సిగ్గులేకుండా పదవులు అనుభవిస్తు న్నారన్నారు. ఆయన కుటుంబం కూడా కల్వకుంట్ల కుటుంబం లాగ కావాలని కలలు కంటూ, తన కొడుకును మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయించాలని చూస్తున్నారన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ప్రజలు చాలా చైతన్యవంతులని, మల్లారెడ్డి దిగుజారుడు మాటలు నమ్మే స్థితిలో వారు లేరని, మల్లారెడ్డికి చావు దెబ్బ తప్పదన్నారు. కీసర దేవస్థాన ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది తప్ప ఎమ్మెల్యే హెూదాలో ఉన్న వ్యక్తి ఎలా నిర్వహిస్తారని, అతను కూడా ఒక అతిథి మాత్రమే అని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకే ఇలా మాట్లాడుతున్నారన్నారు. ఎప్పటికైనా మల్లారెడ్డి, ఆయన కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

ఇంద్రవెల్లి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగా ణ పున:నిర్మాణ సభకు కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభా గం అధ్యక్షులు పత్తి కుమార్, రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ ఆర్షం అశోక్, సందీప్‌గౌడ్, ముఖేందర్, విజయ్ తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇంద్రవెల్లి ఒక సెంటిమెంట్ అని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇక్కడ సభ పెడితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఈ సభతో కేంద్రంలో అధికారంలోకి రాబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

బాలాజీ నగర్‌లో వ్యక్తి అదృశ్యం..కేసు నమోదు



నవతెలంగాణ-జవహర్‌నగర్

మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగించే వ్యక్తి అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రవి రాథోడ్ (33) సుక్కమ్మకుంట బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్నాడు. తన ఇంటికి తన మామా అయినా బిక్యానాయక్ రాథోడ్ (42) 27వ తేదీన వచ్చాడు. 01వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో తన స్నేహితులను కలవడానికి బాలాజీ నగర్ లేబర్ అడ్డాకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి రాలేదు. సమీప బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్య కార్మికులు ఆరోగ్య ప్రదాతలు



- కార్పొరేటర్ బండారు శ్రీవాణి

నవతెలంగాణ-ఉప్పల్

పారిశుధ్య కార్మికులు ఆరోగ్య ప్రదాతలని కార్పొరేటర్ బండారు శ్రీవాణి అన్నారు. రామ్‌శంకర్‌నగర్‌లో పనిచేసే జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులను వెంకటరావు, భగవద్గీత గంగాధర్ శాస్త్రీలతో కలిసి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులు వీధుల్లో రోడ్లలో పేరుకుపోయిన చెత్తను శుభ్రపరుస్తూ ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. కొంతమంది బాధ్యతారహితంగా తిని వదిలేసిన వర్ధాలను, చెత్తను రోడ్లపై మూటలు కట్టి పడేసి వెళ్లిపోవడం శోచనీయమన్నారు. అలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య విభాగం అధికారి సుదర్శన్, బాబురావు ఉన్నారు.

నాగారం మున్సిపాలిటీకి..
పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.1 కోటి 43లక్షల నిధులు మంజూర య్యాయి. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రఘునాథ్ స్వామి నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డికి మంజూరు లెటర్‌ను అందజేశారు. త్వరలోనే పనులు మొదలు పెడతామని చైర్మెన్ తెలిపారు.

మునీరాబాద్ ఉప సర్పంచ్ నర్సింగ్‌రావుకు సన్మానం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని మునీరాబాద్ గ్రామ ఉప సర్పంచ్ గుండ్రోళ్ల నర్సింగరావును జై భవానీయూత్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి ఐదేండ్లుగా ఎన్నో సేవలందించారని అన్నారు. అంకితభావంతో పనిచేసి గ్రామస్తుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారాని కొనియాడారు. భవిష్యత్తులో మరింతగా ఉన్నంతగా రాణించాలని పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నాగని నవీన్, సందగళ్ల శేఖర్, నాగని రవీందర్, సింగన్నగూడెం భిక్షపతి, కొక్కొండ సాయికిరణ్, ముక్కెర భిక్షపతి, నాగని నవీన్, బందల మహేష్, సన్నే మహేష్, యాటల అశోక్, వరిగంటి సురేష్, వరిగంటి రాజేష్, గడ్డమీది నవీన్, వరిగంటి బాలరాజు, షేక్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంపై అబద్ధాలతో కూడిన కేంద్ర బడ్జెట్

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- విద్య మెరుగుపడాలంటే బడ్జెట్‌లో కేటాయింపులు పెరగాలి
- నూతన విద్యావిధానం పేరుతో ప్రయివేట్, కార్పొరేట్లకు దారాదత్తం
- కేంద్ర విద్యా సంస్థలలో మౌలిక వసులు లేక విద్యార్థుల అవస్థలు



నవతెలంగాణ-మేడ్చల్

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి కేంద్ర ఓటాన్ బడ్జెట్‌లో విద్యారంగంపై కేటాయింపులు పూర్తి అబద్దాలతో కూడికుని ఉన్నదని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సంతోష్ రాథోడ్ విమర్శించారు. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వాస్తవాలకు బహుదూరంగా మాట్లాడారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యారంగంలో 28శాతం విద్యార్థినీల ఎన్రోల్‌మెంట్ పెరిగిందనడం అవాస్తవమన్నారు. సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో విద్యార్థినీల చేరిక 43శాతంగా ఉందని ప్రపంచంలోనే ఇది అత్యుత్తమమైనది అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టాక విద్యార్థినీలు చదువుకు దూరమయ్యారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, కేంద్రీయ పాఠశాలలు, నవోదయల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ ఇండియా ఏర్పాటు చేసి 1.8 కోట్ల మంది యువతకు స్కిల్డ్ యువతగా తీర్చిదిద్దామనని తెలిపారని, కానీ ఎన్ని లక్షల మంది యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారని ప్రశ్నించారు. నూతన ఐటీఐలు, ఐఐటీలు, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పారని, కానీ ఆయా కళాశాలలో మౌలిక సదుపాయాల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వమే 390కి పైగా ప్రయివేట్ యూనివర్సిటీలకు అనుమతులిచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకలవ్య పాఠశాలలు, సైనిక స్కూల్స్ తదితర ఏర్పాటు చేసినట్లు చెప్పారని, కానీ దేశంలో నూతన విద్యాసంస్థలు ఎక్కడా ప్రారంభం కాలేదని గుర్తుచేశారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగానికి ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు చేస్తుందన్నారు. దేశంలో విద్యాప్రమాణాలు మెరుగుపడాలంటే బడ్జెట్ కేటయింపులు పెరగాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి

- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్ కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-ఉప్పల్

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని.. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లెప్రాలజిస్ట్ కోశాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ కుష్ఠు వ్యాధి నివారణపై నిర్వహించిన అవగహనా సదస్సుకు కళాశాల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ చర్మవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శరీరంపై ఏర్పడే మచ్చలను గమనించి వాటికి స్పర్శ ఉందా? లేదా అని గమనించాలన్నారు. స్పర్శ లేకపోతే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా ఆరోగ్యకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుష్ఠు వ్యాధి లక్షణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను అవగాహన కల్పించారు. కళాశాల చైర్మన్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. సమయపాలనకు భోజనం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో విజయ లక్ష్మీ, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంటమాలజీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



- ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-ఉప్పల్

ఎంటమాలజీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఎంటమాలజీ కార్మిక విభాగం తరపున కార్మికుల సమస్యల మీద ఎంటమాలజీ జేఏసీ సభా అధ్యక్షులు పరమేష్ జేఏసీ అధ్యక్షులు రసూల్ పాషా, ప్రధాన కార్యదర్శి పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. ఎంటమాలజీ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేసి రూ.31వేల వేతనం ఇవ్వాలన్నారు. ఎంటమాలజీ కార్మికుల కష్టం, వారి సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు. 20 ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని ఆశతో ఉన్న కార్మికులను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి కార్మికుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జేఏసీ నాయకులు తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు కార్మికులను మోసం చేశాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. జీహెచ్ ఎంసీలో డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులందరూ జీహెచ్‌ఎంసీకి అన్ని విధాలుగా నష్టం చేకూర్చారని తెలిపారు.

హత్య కేసును ఛేదించిన జవహర్ నగర్ పోలీసులు

- వివాహేతర సంబంధమే కారణం
- ఏ-1 ప్రణయ్, ఏ-2 రోహిత్, ఏ-3 నాగేష్, ఏ-4 కావ్య





నవతెలంగాణ-జవహర్‌నగర్

ఇటీవల వికలాంగుల కాలనీ అటవీ ప్రాంతంలో హత్య చేసి, డెడ్ బాడీని కాల్చివేసిన కేసును జవహర్ నగర్ పోలీసులు, మల్కాజిగిరి ఎస్‌వోటీ ప్రత్యేక బృందం ఎట్టకేలకు ఛేదించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ అనే వ్యక్తి జనవరి 28వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కాలిపోయి ఉన్న డెడ్ బాడీని చూసి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఆర్ నెంబర్ -23 / 2024, యూ / ఎస్ 302, 201 ఐపీసీ సెక్షన్ల క్రింద కేసు రిజిస్టర్ చేసి రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆధ్వర్యంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఎస్‌వోటీ డీసీపీ గిరిధర్, కుషాయిగూడ ఏసీపీ రవీందర్, జవహర్ నగర్ సీఐ సీతారాం, డీఐ శ్రీనివాస్, జవహర్ నగర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో పలు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఫింగర్ ప్రింట్, సీసీ ఫుటేజ్, అడ్వాన్స్ టెక్నాలజీ ఆధారంగా ఏ1 ప్రణయ్, ఏ2గా రోహిత్, ఏ3గా నాగేష్, ఏ4గా కావ్య నలుగురిని నిందితులుగా గుర్తించారు. వీరిలో ఏ1, ఏ2, ఏ3లను అరెస్టు చేశారు. హత్యకు గల కారణం అక్రమ సంబంధమేనని తేల్చేశారు.

కేసు వివరాల్లోకి వెళితే సందిరి స్వామి తన భార్య కావ్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి ముత్తుస్వామి కాలనీ జవహర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు. స్వామి భార్య కావ్య ఇంటి ఎదురుగా ఉన్న ప్రణయ్ కుమార్‌తో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తెలుసుకున్న స్వామి తన భార్య కావ్యను మందలించాడు. దీంతో కావ్య ప్రణయ్‌లు కలిసి స్వామిని అంతమొందించాలని పక్కాగా ప్లాన్ వేశారు. అందులో భాగంగానే 26వ తేదీన బాలాజీ నగర్‌కు చెందిన నగేష్ సహాయంతో స్వామిని కారు డ్రైవర్‌గా పెట్టుకొని నిజామాబాద్, మాధవరంలో ఉన్న రోహిత్ దగ్గరకు వెళ్లారు. అక్కడ అందరూ కలిసి మద్యం సేవించారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటప్పుడు మార్గమధ్యంలో డ్రైవర్ పక్క సీటులో నిద్రిస్తున్న స్వామిని ప్రణయ్, రోహిత్ కత్తులతో పొడిచి చంపివేశారు. 27వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో వికలాంగుల కాలనీ అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని టార్పాలిన్ కవర్లో చుట్టి పెట్రోల్ పోసి తగలబెట్టారు. అనంతరం వైజాగ్ వెళ్లిపోయారు. వారి ఖర్చుల నిమిత్తం కావ్య రూ.43,000 గూగుల్ పే ద్వారా ప్రణయ్‌కు పంపించింది. పోలీసులు నిందితుల నుంచి టయోటా గ్లాజా కారు TS-29-TB4790, నాలుగు సెల్ ఫోన్లు, పెట్రోల్ బాటిల్, మ్యాచ్ బాక్స్, స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ శ్రీదేవి సమీక్ష



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తన నివాసంలో డివిజన్ పరిధిలోని విద్యుత్ సమస్యలపై EESLPE కరుణాకర్, సూపర్ వైజర్ రాకేష్, CCMS టెక్నీషియన్ శ్రీనివాస్‌తో సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా పలు కాలనీ లో ఉన్న పెండింగ్ కరెంట్ పోల్స్, నూతన కాలనీలకు విద్యుత్‌లైన్ ఏర్పాటుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ కోతలు ఏర్పడకుండా, ప్రజలు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు.

పల్లె నాగేశ్వర్ నియామకం పట్ల హర్షం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పల్లె నాగేశ్వర్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్ హర్షం ప్రకటించారు. తెలుగు నేలపై న్యాయ వ్యవస్థ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ గలిగిన పరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన న్యాయవాదిని హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించడం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



బీఆర్ఎస్ అధినేతను మాజీ సీఎం కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, తదితర నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-అంబర్‌పేట

అఖిల భారతీయ బంజారా సేవ సంఘ్ జాతీయ కార్యదర్శిగా రఘు నాయక్ రూడావత్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ధాడీ లంబాడి హక్కుల సాధన సమితి (డీఎల్ హెచ్ ఎస్ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రఘు నాయక్ రూడావత్‌ను అఖిల భారతీయ బంజారా సేవ సంఘ్ (ఏబీ ఎస్ఎస్) జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని విద్యుత్ గిరిజన భవన్ లో అఖిల భారతీయ బంజారా సేవ సంఘం నిర్వహించిన సమావేశంలో ఏబీఎస్-ఎస్ జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, రఘు నాయక్ రూడావత్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రఘు నాయక్ మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో బంజారా సమాజం అత్యంత వెనుకబడి ఉందన్నారు. బంజారాల అభివృద్ధికి వారి సమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. వారికి అన్ని రంగాల్లో తగిన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించాలని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసి అధికార, ప్రతిపక్ష రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్తానని, బంజారాల ఐక్యతే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తనను అఖిల భారతీయ బంజారా సేవ సంఘ్ జాతీయ కార్యదర్శిగా నియమించడానికి సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

డివిజన్‌లోని బస్తీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్ బస్తీల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తుమని డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. డివిజన్‌లోని వీవీ గిరి నగర్ బస్తీలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ జలమండలి అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. అక్కడి సమస్యల పరిష్కారం కొరకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీవీ గిరి నగర్ బస్తీలో పలుచోట్ల కలుషిత మంచి నీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలకు నూతన పైప్ లైన్ ఏర్పాట్లు, అలాగే బస్తీలో పెండింగ్ లో వున్న శాబాద్ బండల ఏర్పాటు పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు డివిజన్ లో పెండింగ్ లో వున్న మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని వివరించారు. ఈ పర్యటనలో బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ డీఈఈ, గీత, అసిస్టంట్ ఇంజినీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్ వారి సిబ్బంది, బస్తీ వాసులు సాయి కుమార్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం అవసరం

- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-అంబర్‌పేట:



అణగారిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం అవసరమని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన వారికి మా మద్దతు తప్పక ఉంటుందని చెప్పారు. బీసీల్లో అత్యంత వెనుకబడి రాజకీయాలకు దూరంగా ఉన్న పెరిక సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో పెరిక సామాజిక వర్గానికి చెందిన సురేష్ లాంటి యువ, బీసీ నేతలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. విద్యావేత్తగా వ్యాపారవేత్తగా, ధార్మిక నేతగా మంచి పేరున్న బీసీ నేత సురేష్‌కు తమ మద్దతు తప్పక ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధమని ప్రకటించారు.

మృతుడి కుటుంబ సభ్యులకు రూ.8లక్షల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కంట్రోల్ రూంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అంజలప్ప అనారోగ్యానికి గురయ్యారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి ఇటీవలే మృతి చెందాడు. ఈ క్రమంలో నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులకు పోలీస్ కమిషనర్ జీ. సుధీర్ బాబు రూ.8లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. భద్రత విభాగం నుంచి రూ. 8 లక్షల చెక్కును మృతుని భార్య లక్ష్మీకి రూ. 6 లక్షలు, కుమార్తె గాయత్రికి రూ. 2 లక్షల చొప్పున అందజేశారు. పెన్షన్, ఉద్యోగం త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రాచకొండ సీపీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్. భద్రారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యలను పరిష్కరించండి

- బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- అంబర్‌పేట

గోల్నాక డివిజన్‌లోని చాలా బస్తీలలో డ్రయినేజీ పైపులు నిండిపోవడం జరిగిందని, డ్రయినేజీ సమస్య చాలా చోట్ల ఉందని ఈ సమస్య వల్ల బస్తీలలో స్థానికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్ అదేశించారు. శివరేజ్ బండ్లు బ్లాక్‌లో ఉండడం వల్ల సమస్యలు ఉన్నాయని, అధికారు లు వివరించడం జరిగింది. సమస్యను తొందరగా పరిష్కరించాలని కార్పొరేటర్ తరపున బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ అధికారులకు తెలిపారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

- కార్పొరేటర్ ఇ.విజయకుమార్ గౌడ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఆజాద్ నగర్ స్థానిక బస్తీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించి బస్తీలలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులు డ్రైనేజీ పనులకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తిచేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా.. వ్యవహారం

- బ్రోతల్ హౌజ్‌లపై ప్రత్యేక నిఘా వేసిన పోలీసులు
- ఆన్‌లైన్ వెబ్‌సైట్లపై దృష్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. సులువుగా డబ్బులు సంపాదించాలని కొందరు బ్రోకర్లు ఆన్‌లైన్‌లో జోరుగా వ్యభిచార కార్యాకలాపాలు నిర్వహిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా నగరంతోపాటు నగర శివార్లలోని హోటళ్లు, ఫామ్‌హౌజ్‌లు, అపార్టుమెంట్స్, ఇండిపెండెంట్ ఇండ్లను అద్దెకు తీసుకుని దందా కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆబిడ్స్‌లో ఫార్చ్యూన్ లాడ్జిపై దాడి చేసిన పోలీసులు వెస్ట్ బెంగాల్‌తో పాటు ఢిల్లీకి చెందిన 16 మంది అమ్మాయిలను అదుపులోకి తీసుకుని బ్రోకర్‌ను, హోటల్ యజమానిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం



ఫార్చ్యూన్ హోటల్‌ను పోలీసులు సీజ్ చేశారు.

కాంట్రాక్ట్ పద్ధతిలో..

కోల్‌కత్తా, ముంబాయి, వెస్ట్ బెంగాల్, రష్యాతో పాటు తదితర ప్రాంతాలకు చెందిన అమ్మాయిలను కాంట్రాక్ట్ పద్ధతిలో నెలకు రూ.50వేల నుంచి రూ. 1.50లక్షల వరకు చెల్లించి నగరానికి తీసుకొస్తు న్నారు. అనంతరం విటుల నుంచి రోజుకు రూ.3 వేల నుంచి రూ. 5 వేల వరకు తీసు కొని వారి వెంట పంపిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న వ్యవహారంపై పోలీసులు దృష్టి సారిచారు.

వెబ్‌సైట్లపై ఆరా...

ఆన్‌లైన్‌లో జోరుగా వ్యభిచార కార్యకలాపాలు కొనసాగుతున్నారు. ముఖ్యంగా లొకాంటో, ఎస్కార్ట్ తదితర వెబ్‌సైట్లపై పోలీసులు దృష్టి సారించారు. అందులో జరుగుతున్న చీకటి వ్యాపారంతో పాటు తదితర అంశాలపై ఆరా తీస్తున్నారు. అవసరమైతే అలాంటి వెబ్‌సైట్లను తొలగించేందుకు గూగుల్ సంస్థకు లేఖలు రాయనున్నారని తెలిసింది.

'కోదండరామ్‌పై బీఆర్ఎస్ కుట్రలు'



- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ ఉద్యమ రథ సారథి, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్‌పై బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కోదండరామ్ లేకపోతే కేసీఆర్ సీఎం అయ్యేవారుకాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి కోదండరామ్ ఊపిరిపోశారని, ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని, టీ-జేఏసీ పేరిట అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను, యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చారని, ఇలాంటి నాయకుడిపై బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కోదండరామ్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత, సంతోష్ కుమార్ తదితరులకు పదవులు లభించాయని, కేసీఆర్ ఒక్కడి వల్లనే తెలం గాణ రాలేదని, ఆ భ్రమల్లోంచి బయటకు రావాల న్నారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి ఆహంభావంతో దశాబ్ద కాలంగా పాలించిన కేసీఆర్ ఆహంకారానికి తెలంగాణ ఉద్యమకారులు తగిన గుణపాఠం చెప్పారని స్పష్టం చేశారు.కోదండరామ్ కు ఎమ్మెల్సీ కేటాయించడంతో తెలంగాణ ఉద్యమకారులంతా తమకే పదవి వచ్చిందన్న ఆనందాన్ని వ్యక్తం చేశారని, కానీ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ పదవి రాకుండా అడ్డుకుంటున్నారని, కోదండరామ్ స్థాయికి బీఆర్ఎస్ నాయకులు సరితూగరని, వారు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు.సీఎం ఎ.రేవంత్ రెడ్డి కోదండరామ్‌ను రాజ్యసభకు నామినేటేడ్ చేసి గౌరవించుకోవాలని, ఆయనపై జరుగుతున్న కుట్రలను బీఆర్ఎస్ పార్టీ వెంటనే విరమించుకోవాలని, లేకపోతే వేలాది మంది ఉద్యమకారులతో బీఆర్ఎస్ పార్టీ భవన్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు వెంకటేష్ గౌడ్, వీరస్వామి, ఇంద్రకుమార్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడిగా కె.రామచందర్'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



తెలంగాణ హిందీ ప్రచార సభ నూతన అధ్యక్షుడిగా కె.రామచందర్, కార్యదర్శిగా ఏకే.రాజులు ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ హిందీ ప్రచార సభ సంయుక్త కార్యదర్శిగా కాల్వ సరిత, కోశాధికారిగా రామ్మోహనాచార్యులు, పరీక్షా సంచాలకులుగా మల్లారెడ్డి, ప్రచార సంచాలకులుగా శ్యామ్ సుందర్, కార్యవర్గ సభ్యులుగా విజయ్ వాగ్మోడే, రవి, ప్రతిభా మెహర్, దినేష్ ఆర్యలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను హిందీ ప్రచార సభ హైదరాబాద్ అధ్యక్షులు, ప్రొఫెసర్ చంద్రదేవ్ కావడే, ప్రధాన కార్యదర్శి గైబువల్లి, పరీక్షా సంచాలకులు, ప్రొఫెసర్ సురేష్ పురి తదితరులు ఘనంగా సత్కరించారు.హిందీ భాషాభివృద్ధికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులను కోరారు.

పథకాల అమలులో ప్రభుత్వాలు నిర్లక్ష్యం..

- విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళీ



నవతెలంగాణ-ముషీరాబాద్

పేదల పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మురళీ అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హమీ దినోత్సవాన్ని పురస్కరించుకొని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ ఉపాధి హమీ పథకాన్ని రక్షించాలని పట్టణ ఉపాధి పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకునూరి మురళీ మాట్లాడుతూ ఉపాధి హమీ పథకంలో గత సంవత్సరం 89 వేల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 86 వేల కోట్లు కేటాయించి 26శాతం నిధులు పెంచామనేది పచ్చి అబద్ధమన్నారు. ఉపాధి హమి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఆన్‌లైన్ హజరు, ఆధార్ బెస్ డ్ పెమెంట్ విధానం తీసుకువస్తూ ఉపాధి హమి పథకాన్ని ఎత్తి వేయడానికి మోడీ కుట్ర చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా పేదల వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారన్నారు. మానవ హక్కుల వేదిక జాతీయ సమన్వయ కర్త జీవన్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాలరాస్తుందన్నారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయన్నారు. ఉపాధి హమి పరిశోధకులు చక్రధర్ బుద్ద మాట్లాడుతూ ఉపాధి హమి పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నాడన్నారన్నారు. ఈ సదస్సులో ఉపాధి హమి కూలీలు, గృహ కార్మకులు, విధి వ్యాపారులు, ర్యాక్ పిక్కర్స్ , స్వామి వివేకనందా నగర్ బాధితులు తమ గోడు వినిపించారు. ఎన్ఎపీయం జాతీయ నాయకులు మీరా సంఘ మిత్ర, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, వివిధ సంఘాల నాయకులు ఇందిర, పిరోజ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

'పీఎంజే జ్యువెల్స్‌లో అతిపెద్ద వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దక్షిణాదిలోనే అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్ అయిన పిఎంజె జ్యువెల్స్‌లో ఆకర్షనీయమైన హస్తకళతో పాటు కాలాతీతమైన డిజైన్లతో ప్రసిద్ధి గాంచిన పిఎంజె జ్యువెల్స్ హైదరాబాద్ నగరంలోని హిమాయత్‌నగర్ స్టోర్‌ను నూతనంగా పున:ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం హిమాయత్ నగర్ స్టోర్‌లో జరిగిన కార్యక్రమానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేటి నుంచి ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 10 రోజుల పాటు నిర్వహించే అతిపెద్ద 'వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్'ను ప్రారం భించారు. హిమాయత్ నగర్‌లో పిఎంజె జ్యువెల్స్ గ్రాండ్ రీ-లాంచ్ లో భాగం కావడంతో పాటు కొత్త స్టోర్‌లో 10 రోజుల అతి పెద్ద వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను ప్రకటిం చడం నిజంగా గౌరవంగా భావిస్తున్నా మన్నారు. రీ-డిజైన్ చేయబడిన స్టోర్‌లో సాంప్రదాయ సౌందర్యాల సమ్మేళనం తో హస్తకళ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుందన్నారు. ఎగ్జిబిషన్‌లోని ఆభరణాల ప్రదర్శన కేవలం యాక్సెసరీలు మాత్రమే కాదని, కళ శాశ్వతమైన వ్యక్తీకరణలను రూపొందించడంలో బ్రాండ్ యొక్క అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంజె జ్యువెల్స్ క్లస్టర్ హెడ్ కుసుమ కిరణ్, స్టోర్ హెడ్ మహమ్మద్ తాహిర్ తదితరులు పాల్గొన్నారు.

'హైదరాబాద్‌ను రెండో రాజధానిగా ప్రకటించాలి'

- 12న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా, నిరాహార దీక్షలు
- మార్చి నెలలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు
- తెలుగు సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పి.సత్యారెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సూచించిన విధంగా హైదరాబాద్ నగరాన్ని దేశానికి రెండోవ రాజధానిగా వెంటనే ప్రకటించాలని తెలుగు సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు పి.సత్యారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని రెండో రాజధానిగా వెంటనే ప్రకటించాలని, లేకపోతే ఈ నెల 12వ తేదీన కలిసి వచ్చే పార్టీలు, వివిధ సంస్థలతో కలిసి ఇందిరా పార్కు ఎదుట, ధర్నా, నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు.అలాగే మార్చి నెలలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. దేశానికి హైదరాబాద్ నగరాన్ని రెండోవ రాజధానిగా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని స్పష్టం చేశారు.

విభిన్న భాషలు, సంస్కృతులకు నిలయమైన దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన హైదరాబాద్ లో అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో, దేశ రక్షణ దళాలు, మంచి వాతావరణం కలిగి ఉన్నాయని చెప్పారు. ఇటీవల అంబేద్కర్ సచివాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ సైతం హైదరాబాద్ నగరాన్ని దేశానికి రెండోవ రాజధానిగా చేయాలని కోరడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ పలు రాష్ట్రాల నుంచి పోటీ చేస్తుందని, తెలంగాణలో 10 లోక్ సభ స్థానాలకు, ఏపీలో 50 అసెంబ్లీ స్థానాలకు, లోక్ సభ స్థానాలకు పోటీ చేస్తుందని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడడానికి, తెలుగు వారిని ఐక్యం చేయడానికి తమ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కన్వీనర్ పులిగారి జగదీశ్వర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి వెంకట రామిరెడ్డి, జాతీయ బీసీ కన్వీనర్ గొట్టిపాటి కృష్ణ గౌడ్, ట్రెజరర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌ను రెండో రాజధానిగా ఏర్పాటుకు పోరాటం

హైదరాబాద్ స్టేట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అంజయ్య నేతాజీ



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాదును భారత రెండవ రాజధానిగా ఏర్పాటు చేయాలని హైదరాబాద్ స్టేట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గుండు అంజయ్య నేతాజీ డిమాండ్ చేశారు. హైదరాబాద్ స్టేట్ పార్టీని శుక్రవారం సుందర య్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఆ పార్టీ లోగోతో పాటు విధి విధానాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ స్టేట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గుండు అంజయ్య నేతాజీ మాట్లాడుతూ హైదరాబాద్‌ను భారత రెండవ రాజధానిగా ఏర్పాటు చేయాలని అందుకోసం తాము రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. దేశంలోనే మంచి గుర్తింపు పొందిన హైదరా బాద్‌ను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక మంది ప్రజలు వలసగా వచ్చి హైదరాబాద్ నగరంలో స్థిరపడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందించిన పలువురు ప్రముఖులను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ స్టేట్ పార్టీ రాష్ట్ర నాయకులు బి.వి. నాయక్, దళిత సంఘం నాయకులు జే.బి.రాజు, కళాసామ్రాట్ బిక్కి కృష్ణ, సామల లింగమూర్తి, భూక్యా శంకర్ నాయక్, ఎండి సాజహాన్, కళ్యాణ్ నాయక్, నవీనారాణి తదితరులు పాల్గొన్నారు.

వేల సంఖ్యలో నర్సుల రిక్రూట్మెంట్ చేయడం పట్ల హర్షం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పేద ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందేలా నర్సులు నియామకాలు జరిపిన తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ రిజిస్ట్రార్ నర్సెస్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం కోఠిలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షురాలు సుజాత రాథోడ్ స్వీట్లు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే 6956 నర్సింగ్ ఆఫీసర్ల నియామకాలు చేపట్టడం భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారీఅని హర్షం వ్యక్తం చేశారు. ఈ స్ఫూర్తితోనే కొత్తగా నియమితులైన నర్సులు కొత్త టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తామన్నారు. ఈ నియామకాలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్ సమయంలో నర్సులు చేసిన సేవలను గుర్తించి పోస్టులు ఇవ్వడం స్వాగతిస్తున్నామన్నారు. కేవలం రెండు నెలల్లోనే ఈ పోస్టులు రిక్రూట్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. 142 జీఓను రద్దు చేయాలని వారు కోరారు. ఇలాగే ప్రభుత్వానికి తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొంగు రమేష్ ,రామలక్ష్మి, కల్పన,హరిత, సౌమ్య, రామేశ్వరి విద్యాసాగర్, నిజాముద్దీన్, మూర్తి, శిరీషా రాణి, విజయనిర్మల, వెంకటేశ్వర్లు రెడ్డి, వేణు గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



స్వర్గీయ నందరాజు గౌడ్ వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు మాజీమంత్రి కృష్ణ యాదవ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్ నాయకులు కృష్ణ గౌడ్, ఈఎస్ ధనంజయ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

నాణ్యతలేని పనులు చేస్తే ఉపేక్షించేది లేదు

● కార్పొరేటర్ పి విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజక వర్గంలోని తుమ్మల బస్తీలో జరుగుతున్న నూతన సివరేజీ పైపులైన్ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరెడ్డి వాటర్ వర్క్స్ మేనేజర్ నదీమోతో కలిసి శుక్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే మట్టి కుప్పలను తొలగించి పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని, నాణ్యతలేని పనులు చేస్తే ఉపేక్షించేది లేదని ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే ఏ పనులు చేపట్టరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక బస్తీ వాసులు బాబురావు,బిక్షపతితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థిత్వానికి గజ్జెల కాంతం దరఖాస్తు



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సం దర్భంగా శుక్రవారం దరఖాస్తు ఫారాలను పార్టీ పరిశీలకులకు గాంధీ భవన్‌లో ఆయన అందజేసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిత్వం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారంగా పెద్దపల్లి పార్లమెంట్ (ఎంపీ) అభ్యర్థిత్వానికి దరఖాస్తు చేసుకున్న తనకు పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు.

విద్యార్థులు దళారీ చేతుల్లో పడి మోసపోవద్దు



● ఎల్మ్‌హర్స్ట్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ ట్రాయ్ వానాకెన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

విదేశాల్లో చదువుకోసం విద్యార్థులు దళారీ చేతుల్లో పడి మోసపోవద్దని ఎల్మ్‌హర్స్ట్ యూనివర్శిటీ ప్రెసి డెంట్ ట్రాయ్ వానాకెన్ తెలిపారు. శుక్రవారం యుఎస్‌ఏలోని ఎల్మ్‌హర్స్ట్ విశ్వవిద్యాలయంలో అవకాశాల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరియంట్ స్పెక్ట్రా కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యుఎస్‌ఏలోని ఎల్మ్‌హర్స్ట్ విశ్వవిద్యాలయంలో అందుబాటులో విద్యావకాశాలు గురించి విద్యార్థులకు పూర్తి అవగాహనా కల్పించే లక్ష్యంతో ఒక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇండియా కంట్రీ మేనేజర్ మనీష్‌బాలాజీ, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్.శ్రీనివాస్‌గౌడ్ అధ్య క్షతన ఏర్పాటైన ఈకార్యక్రమంలో గ్లోబల్ స్టూడెంట్ కమ్యూనిటీకి ఉపయోగపడే ఎల్మ్ హర్స్ట్ యూనివర్సిటీ అత్యాధునిక కోర్సుల వివరాణాత్మక అంశాలను వెల్లడించటంతో పాటుగా చైతన్యవం తమైన క్యాంపస్ జీవితంలో అవసరమైన అంశాలు, స్కాలర్‌షిప్ లకు సంబంధించిన పలు అంశాలు,ఆర్థిక అడ్డంకులను తగ్గించడంలో ఎల్మ్‌హర్స్ విశ్వవిద్యాలయం నిబద్ధతను వారు వెల్లడించారు.

భారతీయ విద్యార్థులకు దరఖాస్తు రుసుం మినహాయింపులు ప్రవేశ ప్రక్రియను క్రమబద్ధీకరించడం సహా పలు ఉపయోగపడే పలు అంశాలను సైతం వెల్లడించారు. భారతదేశం ఎల్మ్‌హర్స్ విశ్వవిద్యాలయం మధ్య విద్యా సంబంధాలను బలోపేతం చేయడానికి భవిష్యత్ సహకార ప్రయత్నాల కోసం చురుకైన ప్రణాళికను సైతం ఈ సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలియజేశారు.

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడి

పదవీ కాలం పొడిగింపు

● రక్షణ శాఖ జాయింట్ సెక్రెటరీ రాకేశ్ మిట్టల్ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ వేరీడ్ బోర్డును మరో ఏడాది పాటు పొడిగించినట్లు, ఈ మేరకు శుక్రవారం రక్షణ శాఖ జా యింట్ సెక్రెటరీ రాకేశ్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత వేరీడ్ బోర్డు పదవీ కాలం ఫిబ్రవరి 10 నాటికి ముగియనుందని, తాజా ఉత్తర్వులతో ప్రస్తుత వేరీడ్ బోర్డును వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగించనున్నారన్నారు. అంతకు ముందే కేంద్రం కంటోన్మెంట్ బోర్డులకు ఎన్నికలు నిర్వహిస్తే వేరీడ్ బోర్డు రద్దు అవుతుందని తెలిపారు. కానీ గత మూడేండ్లలో ఇది 9సార్లు పొడిగించినట్లు తెలిపారు.

చివరి ఎన్నికల 2015లో: 2015 జనవరిలో కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరిగాయని, దానిలో 16 మంది సభ్యులతో కూడిన సాధారణ బోర్డు పదవీ కాలం 2020 ఫిబ్రవరి 10 నాటికే ముగియగా, కేంద్రం ఆరు నెలల చొప్పున రెండుసార్లు సాధారణ బోర్డు పదవీకాలాన్ని పొడిగించినట్లు తెలిపారు. కంటోన్మెంట్ నిబంధనల మేరకు సాధారణ బోర్డు పదవీ కాలాన్ని గరిష్టంగా ఏడాది పాటే పొడిగించేందుకు అవకాశం ఉండటంతో బోర్డును 'వేరీ' చేస్తూ కేవలం ముగ్గురు సభ్యులతో కూడిన వేరీడ్ బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. స్టేషన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్న మిలటరీ ఉన్నతాధికారి అధ్యక్షుడిగా, సీఈఓ సభ్య కార్యదర్శిగా ఉండే బోర్డులో కేంద్రం ఒకరిని నామినేటెడ్ సభ్యుడు నియమిస్తుందని, 2021 నవంబర్ వరకు ఖాళీగా ఉన్న నామినేటెడ్ సభ్యుడి స్థానంలో బీజేపీ నేత రామకృష్ణను నియమించారన్నారు. మూడేండ్ల క్రితమే మను గడ లోకి వచ్చిన వేరీడ్ బోర్డును ఆరు నెలల చొప్పున ఆరుసార్లు పొడిగిస్తూ వచ్చిందని, తాజాగా ఏకంగా ఏడాది పాటు వేరీడ్ బోర్డు పదవీకాలాన్ని పొడిగించడం గమనార్హం. ప్రస్తుత బోర్డులో బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్, నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ సభ్యులుగా కొనసాగుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

ఎన్నికలపై స్పష్టత కరువు : డీమ్డ్ మున్సిపాలిటీ కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డుకు సాధారణంగా ఐదేండ్ల కొకసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. 16 మంది సభ్యులు గల బోర్డులో 8 మంది అధికారులు, 8 మంది ప్రజా ప్రతినిధులు ఉంటారు. 2020-2021లో కరోనా నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించకుండానే బోర్డును పొడిగిస్తూ వచ్చారని, దీనికి తోడు దికంటోన్మెంట్స్ యాక్ట్-2006 స్థానంలో నూతన చట్టానికి కేంద్రం రూపకల్పన చేసిందని, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిం దన్నారు. మూడేండ్లుగా ఈ బిల్లుకు మోక్షం లభించ లేదని, నూతన చట్టం ఆధారంగానే ఎన్నికలు నిర్వ హిస్తామంటూ చెబుతూ వచ్చిన కేంద్రం, గతేడాది ఫిబ్రవరిలో బోర్డు ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. సగం ప్రక్రియ ముగిశాక, ఎన్నికల నోటిఫికేషన్‌ను రద్దు చేసిందని, తాజాగా వేరీడ్ బోర్డునే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎన్నికల నిర్వహణపై మరోసారి సందిగ్ధత నెలకొంది. అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసే ప్రక్రియ కూడా మూల పడ్డదని, ఇప్పటివరకు కంటోన్మెంట్ బోర్డును మున్సిపల్‌లో విలీనం చేస్తామని కలబొల్లి కబుర్లు చెప్పిన కేంద్రం ఇప్పుడు ఆ ఊసే మర్చిపోయిందని పలువురు రాజకీయ నాయకులు విమర్శిస్తున్నట్లు తెలియజేశారు.

గద్దర్ అవార్డు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ-ఓయూ

గద్దర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం సినీ ప్రముఖులకు, కళాకారులకు, రచయితలకు అందించే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటించిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మెన్ కంచర్ల బద్రి అన్నారు. శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ఉద్యమ కారుల వేదిక సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఛైర్మెన్ కంచర్ల బద్రి మాట్లాడుతూ "జానపద కళా భండాగారం గద్దర్, తెలం గాణ భాష, యాస, వివిధ కళా రూపాలకు ప్రతిరూపం గద్దర్ అంతరించి పోతున్న వివిధ తెలంగాణ సామజిక సంస్కృతిక కళారుపాలను నిలబెట్టుకొని , తెలంగాణా కళావైభవాన్ని కాంగ్రెస్ ప్రజా పాలనలో తిరిగి నిర్మాణం చేసుకోవాల్సిన అవసర ఎంతైనా ఉందన్నారు.కన్వీనర్ కృష్ణలత మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక ప్రతిరూపమైన గద్దర్ పేరుతో సాంస్కృతిక యూనివర్సిటీని స్థాపించు కోవాల్సిన ఉన్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపైన కూడా సానుకూలమైన నిర్ణయాని తీసుకోవాలని కోరుతు న్నామన్నారు. గౌరవ సలహాదారులు డా.నలిగంటి శరత్, డా. మోడెం రవి,టివియస్ ప్రెసిడెంట్ పూదరి హరీష్ గౌడ్, వైస్ చైర్మెన్‌లు పి. రాధిక, దూడపాక సురేష్, పీఎస్‌టీయూ వైస్ చెర్మెన్ నారుమళ్ల మహదేవ్, పీయూ వైస్‌చైర్మన్ పుట్ట రంజిత్, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీకి డిప్యూటీ మేయర్ సత్కారం



నవతెలంగాణ-ఓయూ

లంబాడి జాతిని జాగృత పరిచి వారిని విద్య, ఆధ్యాత్మికం వైపు మళ్లించేందుకు పద్మశ్రీ గ్రహీత కేతావత్ సోమ్లాల్ నాయక్ చేసిన కృషి ఎంతో గొప్పదని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. సాహిత్యంలో ఇటీవల జానపద కళాకారుడైన కేతావత్ సోమ్లాల్ నాయక్ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా హబ్సిగూడలోని ఆయన నివాసంలో బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పద్మశ్రీ సోమ్లా నాయక్‌ను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ మాట్లాడుతూ తమ జాతిని ఆధ్యాత్మికం వైపు మళ్లిం చేందుకు లంబాడి భాషలో భగవద్గీతను రాసినట్లు, తన కృషిని భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సంజయ్ జైన్, హబ్సిగుడ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ లింగా నాయక్, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం వెంటనే జనగణనలో కుల గణన చేపట్టాలి



● పలు విద్యార్థి సంఘాల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

ఇటీవల తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కులగనణ చేసి సంపూర్ణ సామాజిక న్యాయం అందిస్తామని చెప్పిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ అదేవిధంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వెంటనే జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఓయూ హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయల సంయుక్త విద్యార్థి సంఘాలైన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఓబీసీఎస్ఏ ఎస్ఎస్‌యూఐ, ఏఎంఎస్ఏ, ఏఎస్ఏ,ఏఐఎస్ఏల ఆధ్వర్యంలోశుక్రవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన గణనలో కులగణన చేయాలని, కేంద్రంలో ఓబీసీ జనగణనపై ఎటువంటి స్పందనలేకుండా ఉన్నా బిజెపి పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు.అట్టడుగు వర్గాల సాధికారత కోసం సమర్థవంతమైన ప్రజా విధానాలను, సంక్షేమ పథకాలను రూపొందించి సంపూర్ణ సామాజిక న్యాయం సాధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పల్ ప్రొ. సిహెచ్.గణేష్, జాతీయ ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ హాజరై మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. చింత గణేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రభుత్వ విధానాలు రూపొందించడంలో కుల గణన ప్రాముఖ్యతను తెలియజేశారు. అదే సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. ఆళ్ల రామకృష్ణ మాట్లాడారు. ఒబిసిలు, ఇతర అణగారిన వర్గాల సంక్షేమం కోసం జాతీయ స్థాయి కుల గణనను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కిరణ్ కుమార్ (జాతీయ అధ్యక్షుడు, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్), సత్య నెల్లి (కార్యదర్శి, ఎఐఎస్ఎఫ్) లెనిన్ (అధ్యక్షులు ఎఐఎస్ఎఫ్) దివ్య రాయ్ (నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, ఎఐఎస్ఏ), రవి నాయక్ (కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ) ఆంజనేయులు, వికాస్ యాదవ్ తదితర స్టూడెంట్స్ యూనియన్ నాయకులు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పి. నాగేశ్వరరావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనతో పాటు పొట్టిగారి శ్రీధర్‌రెడ్డి, ఐ.విసిద్ధ వర్ధన, సొంటిరెడ్డి రాహుల్ రెడ్డి, మల్లోజుల రామకృష్ణ, స్వరూప్ ఊరిళ్లలను ప్రత్యేక న్యాయవాదులుగా నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.

గవర్నర్ ఇంద్రసేనరెడ్డికి 4న ఓయూలో సత్కారం

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థి, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత త్రిపుర రాష్ట్రగవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డికి ఈ నెల 04 సాయంత్రం 4గంటలకు ఓయూ దూర విద్య కేంద్రంలో ఆత్మీయ సత్కారం చేస్తున్నట్లు ఓయూ అలూమిని అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.శ్యామ్ మోహన్ ఓయూ ఫౌండేషన్ డైరెక్టర్ డా.డి. విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఓయూ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు.

బల్కంపేటలో బైక్‌ను ఢీకొన్న కారు

● ప్రమాదంలో ఒకరు మృతి..మరొకరి కిగాయాలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం నివాసులైన ఇద్దరు స్నేహితులు రాబిన్ కుమార్(24), తేజ ఇద్దరు కలిసి ప్రశాంతి నగర్ బల్కంపేటలోని వెంకటేశ్వర బాయ్స్ హాస్టల్‌లో ఉంటూ, అమెజాన్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు డ్యూటీ ముగించుకొని రూముకు వెళుండగా బల్కంపేట సాయిబాబా టెంపుల్ వద్ద సిగ్నల్ వద్ద వెళ్తున్న ద్విచక్ర వాహనం పల్సర్ బైక్‌ను కార్ నెంబర్ టీఎస్ 07సీటీఆర్/ 3815 అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలయినట్లు తెలిపారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆస్ట్రో ప్రైమ్ ఆస్పత్రికి తరలించారు. వెంటనే వైద్యులు ఒకరు మృతిచెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న ఎస్సార్‌నగర్ పోలీసులు చనిపోయిన మృత దేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి మృతుని తండ్రి వి.రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



శుక్రవారం బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.రాఘువేంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా శుక్రవారం మేకల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధి బస్తీలో శాంతిభద్రతలు కాపాడటానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

-నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సతీష్ బాధ్యతలు స్వీకరణ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఎస్సార్ నగర్‌పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సతీష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో డిపార్టు మెంట్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసినట్లు, అదే సిటీలోని పలు పోలీస్ స్టేషన్లలో పనిచేసి, ప్రస్తుతం బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్సార్ నగర్‌పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీగా వచ్చినట్లు తెలిపారు. బాధితులు ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని, వెంటనే స్పందించి న్యాయం చేస్తాన న్నారు. ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి, బెల్ట్‌షాపులు, నడిపిన, రౌడీయిజం చేసిన, రాత్రి సమయంలో అల్లర్లు చేసిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా కే.వెంకటేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా కే.వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 బ్యాచ్ ఎస్ఐగా సైబరాబాద్, పంజాగుట్ట, బంజారాహిల్స్‌లో తదితర పరిధిలో పనిచేసి గత రెండు సంవత్సరాల నుండి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పనిచేసినట్లు తెలిపారు. అదే విధంగా జూబ్లీహిల్స్‌లో ఉన్న బబ్బులు, బార్లు సమయానికి మూసివేయాలని, లేని యెడల కఠిన చర్యలు తప్పవని తెలిపారు. బాధితులు ఎవరైనా సరే సమస్యలు ఉంటే 24 గంటలు పోలీస్ స్టేషన్‌లో ఎప్పుడైన ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే పరిష్కరించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రావు



నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడుపల్లి పోలీస్ స్టేషన్ సీఐగా డి.శ్రీనివాస్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ ఉన్న తిమ్మప్ప ఉస్మానియా యూనివర్సిటీ పీఎస్‌కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో అక్కడి నుండి శ్రీనివాసరావు మారేడ్‌పల్లి సీఐగా బదిలీపై వచ్చినట్లు తెలిపారు..

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం బాధ్యతగా ఉంది



నవతెలంగాణ-ఓయు

తెలంగాణలో పలు యూనివర్సిటీలు-విధ్వంసమైన విద్య వ్యవస్థ త్వరలో సీఎంతో రివ్యూ మీటింగ్ నిర్వహించి సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం బాధ్యతగా ఉందని పలువురు ప్రొఫెసర్స్ అభిప్రా యపడ్డారు. శుక్రవారం "తెలంగాణలో ఉన్నత విద్య- యూనివర్సిటీల సమస్యలు పరిష్కారాలు" అనే అంశంపై ఓయూ దూరవిద్య కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేయాల్సి యూనివర్సిటీలు పేదరికంలో ఉన్నాయని, త్వరలో సీఎంతో రివ్యూ మీటింగ్ - సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వం బాధ్యతగా ఉం దన్నారు. తెలంగాణ అల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు - ప్రొ.గడ్డం మల్లేశం మాట్లాడుతూ విధ్వంసమైన తెలంగాణ విద్యా వ్యవస్థ-ఆవేదనతో కూడిన బోధన జరుగుతుందని, విచ్ఛిన్నం అవుతున్న విద్యార్థుల భవిష్యత్తు, అన్ని తెలంగాణ యూనివర్సిటీస్‌కి ఒకే రకమైన రూల్స్ ఉండాలన్నారు. ప్రో. శ్రీనివాస్ మాట్లాడుతూ.జీఓలు చదువుకొని ఆకలింపు చేసుకొని అర్థం చేసుకునే విధంగా పరిపాలన విభా గాలు పని చేయాలన్నారు. ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ఓయూలో చాలా సమస్యలు ఉన్నాయని, నిధులు లేకుండా ఫ్యాకల్టీ లేకుండా విద్య వ్యవస్థ పనిచేయడం లేదని, చాలా పేదరికంలో యూనివర్సిటీలు ఉన్నా యన్నారు. యూనివర్సిటీలలో మొదటిగా ఖాళీలను పూరించాలని, సర్వీస్ మ్యాటర్, నిధుల పరిష్కారం దిశలో వెళ్లాలని, అలాగే సీఎంతో మాట్లాడి తొందరలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీ తెలంగాణ అల్ యూనివర్సిటీస్ టీచర్ల అసోసియేషన్ (టీఏయూటీఏ) ప్రతినిధులు తెలంగాణలోని 11 రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు చెందిన అసోసియేషన్ ప్రతి నిధులు డాక్టర్.రజనీకాంత్, డా.చంద్రు నాయక్, (ప్రో. రెడ్డిశ్యమల), డా.శిరీష, ప్రొ.సైదా నాయక్, ప్రొ.మాధవి కుమారి, ప్రొ.రూప్‌సింగ్ నాయక్,ప్రొ. చిన్న సైదులు, డా. సబీనాహెరాల్డ్, డా.మాధురి), ప్రొఫెసర్ సరస్వతమ్మ తమ సమస్యలను వివరించారు.

సెమిస్టర్ పరీక్షను బహిష్కరించి విద్యార్థుల రాస్తారోకో



నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా యూనివర్సిటీ న్యాయకళశాలఇ-1 హాస్టల్ మెస్‌ను ప్రారంభించాలని, అదే విధంగా హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం విద్యార్థులు సెమిస్టర్ పరీక్షను బహిష్కరించి రోడ్డుపై బైటాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ గత 8 నెలలుగా మెస్ లను ప్రారంభించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, 2 సంవత్సరాలుగా నెల వారీ మెస్ బిల్లు లను నోటీస్ చేయలేదని , హాస్టల్‌లో నెలలు గడుస్తున్నా వాష్ రూములు సరిగ్గా లేకపోవడం, హాస్టల్లో కనీసం తాగు నీరు సదుపాయం కల్పించడం లేదని వారు తెలిపారు. సెమిస్టర్ పరీక్ష ఫీజులను ప్రతీ సెమిస్టర్ కి పెంచుకుంటూ పోవడం తో విద్యార్థుల పై అధిక భారం పడుతోందని, తమ సమస్యలను పరిష్కరించాలని సెమిస్టర్ పరీక్షను బహిష్కరించి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు పెద్ద ఎత్తున చేరుకుని అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్‌కి తరలించారు.అనంతరం విద్యార్థులు న్యాయ కళశాల ప్రిన్సిపాల్‌తో తీవ్రమైన వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు.

ఓయూ కెమిస్ట్రీ విభాగం బీఓఎస్‌గా ప్రొ.జె.రాంచందర్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వ విద్యాలయం, సైన్స్ కళాశాల కెమిస్ట్రీ విభాగం నూతన బోర్డ్ ఆఫ్‌స్టడీస్ చైర్మెన్ (బీఓఎస్‌గా జాదవ్ రాంచందర్ నియమితులయ్యారు. ప్రొ.రాంచందర్ పీజీ బిక్కునూర్ కళాశాలలో వార్డెన్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌గా, ఇన్‌చార్జిగా ప్రిన్సి పాల్‌గా పనిచేసినట్లు తెలిపారు. నిజాం కళశాల హెడ్‌గా పలు కమిటీల్లో సభ్యులుగా సేవాలు అందించారని, ఓయూలో ఫోరెన్సిక్ సైన్స్ బీఓఎస్‌గా పని చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభాగం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు పనులు వెంటనే నిలిపి వేయాలని హైకోర్టులో స్టే



నవతెలంగాణ-ఓయు

ఓయూలో నూతనంగా ఎన్‌సీసీ గేట్ నుండి ఆడిక్ మెట్ ఫ్లే ఓవర్ వరకు రూ.16 కోట్ల వ్యయంతో 1.2 కిలో మీటర్స్ మేరకు నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు వెంటనే నిలిపి వే యాలని ఓయూ ఔటా అధ్యక్షుడు కోర్టును ఆశ్ర యించిన విషయం తెల్సిందే. దీనితో శుక్రవారం సాయ ంత్రం రాష్ట్ర హైకోర్టు రోడ్డు పనులు నిలిపి వేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా ఈ రోడ్డు నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని,ఈ రహదారి నిర్మాణం కోసం పలు నిర్మాణాలు సహితం కూల్చివేసిన సంగతి తెలిసిందేన న్నారు.అక్టోబర్ 6న, ఓయూ వీసీ, నగర డిప్యూటీ మేయర్‌తో కలిసి భూమిపూజ చేసినట్లు తెలిపారు.

19న 'జవహర్‌నగర్' అవిశ్వాసం..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

మళ్ళీ తెరపైకి వచ్చిన అవిశ్వాస తీర్మానం వచ్చింది. జవహర్‌నగర్ మున్సి పల్ కార్పొరేషన్ మేయర్‌ను గద్దె దింపేందుకు అవిశ్వాస తీర్మానం తేదీ ఖరారైనట్టు సమాచారం. ఈ నెల 19న అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరగ నుంది. అవిశ్వాస పత్రాలను జవహర్‌నగర్ కమిషనర్ రామలింగ రాజు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి తీసుకెళ్లినట్టు తెలిసింది. గతేడాది జనవరిలో జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్యపై 20 మంది కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మాననికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసిన విషయం విధితమే. ఈ సమయంలో చట్ట పరమైన పత్రాలు సమర్పించకపోవడంతో దాన్ని జిల్లా కలెక్టర్ పరిగణించలేదు. దీంతో అవిశ్వాసం పెండింగ్‌లో పడింది. తాజాగా ఈ నెల 20వ తేదీన కార్పొరేటర్లు చట్టపరమైన పత్రాలతో దరఖాస్తును కలెక్టర్‌కు సమర్పించడంతో ఈ నెల 19న అవిశ్వాస తీర్మానం ఖరారైనట్టు తెలిసింది. కాగా అవిశ్వాసం పత్రాలపై సంతకాలు చేసిన జవహర్‌నగర్ కార్పొరేటర్లు వారం రోజుల నుంచి ఆంధ్రా టూర్‌లోనే ఉన్నారు.

13

నవతెలంగాణ

నమ్మిన తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

శనివారం | ఫిబ్రవరి 03, 2024 | www.navatelangana.com

ముజీబ్ ఆధ్వర్యంలో బాక్సర్‌కు రూ. 2 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిజామాబాద్ జిల్లా ముద్దుబిడ్డ బాక్సర్ మొహమ్మద్ హుసముద్దీన్‌కి డెస్టినీ గ్రూప్స్ ప్రకటించిన రూ.రెండు లక్షల చెక్కును శుక్రవారం టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) చేతుల మీదుగా మొహమ్మద్ ఎత్తేషాముద్దీన్, రతన్ కుమార్‌కు జిల్లా కార్యాలయం గృహకల్పలో అందజేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారతదేశానికి బాక్సర్‌గా మరింత మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని మనసారా భగవంతుని వేడుకున్నారు.



నులిపురుగుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో నులిపురుగుల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు వివిధ సూచనలు చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంతో సంబంధమున్న వైద్య, విద్య, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతులు, ట్రైబల్ వెల్ఫేర్, మైనార్టీ సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. 1 నుంచి 19 ఏండ్ల వరకు అందరి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. అన్ని పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు నిర్దేశించిన విధంగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కోరారు. గత సంవత్సరం ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోని పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. నులిపురుగుల నివారణ మాత్రలు ఉపయోగించుట కోసం తెలుగు, ఉర్దూ కరపత్రికలు ముద్రించి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. 100శాతం లక్ష్యం సాధించుటకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కోరారు. హైదరాబాద్ జిల్లాలో సుమారు పది లక్షలకు పైచిలుకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా సంస్థలతోపాటు ప్రయివేట్, అంగన్వాడి శిశు విహార్ కేంద్రాల్లోనూ ఈ మాత్రలు అందజేయాలన్నారు. ఒకటి నుంచి 19 ఏండ్ల వయసుగల పిల్లలకు ఈ నులి పురుగుల సమస్య ఉంటుందని, నులుపురుగుల వలన పిల్లలలో న్యూట్రిషన్ ఆహారాన్ని పిల్లలకి అందకుండా చేస్తాయన్నారు. దీనివలన పిల్లలు జ్ఞానం నందు వెనకబడి, నీరసంగా ఉంటారన్నారు. వీటివల్ల పిల్లలకు కడుపునొప్పితో పాటు ఇతర రుగ్మతలూ వస్తాయన్నారు. అదృష్టం ఏమంటే వీటికి మందులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటి, డీడబ్ల్యూవో అక్కేశ్వరరావు, సాంఘిక సంక్షేమ అధికారి యాదయ్య, బీసీ సంక్షేమ అధికారి ఆశన్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇలియాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



గురుకుల టీచర్ల సమస్యల పరిష్కారం టీఎస్‌యూటీఎఫ్‌తోనే సాధ్యం

- మైనార్టీ గురుకుల విభాగం రాష్ట్ర కోశాధికారి నరసింహ

నవతెలంగాణ-సిటీబ్యూరో

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం టీఎస్ యూటీఎఫ్‌తోనే సాధ్యమని ఆ సంఘం మైనార్టీ గురుకుల విభాగం రాష్ట్ర కోశాధికారి పి.నరసింహ అన్నారు. ఈ మేరకు శుక్రవారం బాలాపూర్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, హయత్‌నగర్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, ఇబ్రహీంపట్నం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, హయత్ నగర్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ని ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాలయ్య, మైనార్టీ విభాగం రాష్ట్ర కోశాధికారి పగుడాల నరసింహ, హయత్ నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల యూటీఎఫ్ కన్వీనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. మైనార్టీ గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధన కోసం టీఎస్ యూటీఎఫ్ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆయన ప్రస్తావించారు. 317 జీవో రద్దు చేసి ట్రాన్స్‌పర్లు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, గురుకుల ఉపాధ్యాయుల ఒత్తిడిని తగ్గించడానికి కేర్ టేకర్లను నియమించాలని, ప్రిన్సిపాల్స్ హౌస్ మాస్టర్స్ అలవెన్స్‌లను జారీ చేయాలని కోరారు. సెలవు దినాలలో పనిచేసిన కాలానికి సీసీఎల్ మంజూరు చేయాలని, ప్రిన్సిపాల్‌కు డీడీవో పవర్స్ అందించాలని, సీపీఎస్‌ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పి. నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కలెక్టర్‌ను కలిసిన హైదరాబాద్ జేటీసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని ఆయన ఛాంబర్‌లో శుక్రవారం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జేటీసీ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఆర్డీవో ఎల్.రాంచందర్, ఎంపీఏ శ్రీనుబాబు పాల్గొన్నారు.

బోర్‌వెల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్
[illegible] ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ [illegible] నాగిరెడ్డి [illegible] ... లక్ష్మీ, ఆదర్శ [illegible] ... పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
14
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 1 లో గల కేర్ అండ్ క్యూర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసు పత్రిలో జ్యోతి ప్రజ్వలన చేసి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, సుశీల్ కుమార్, జనార్దన్, జీవన్ రెడ్డి, పోశెట్టిగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పనిచేసే నాయకుడిని



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ప్రజలతో రాజకీయం చేసే నాయకుడిగా కాకుండా ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకుడిగా నిత్యం ప్రజల్లో ఉంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అఖండ విజయం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సాధించాడు. ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు చేపట్టిన కృతజ్ఞత యాత్ర 19వ రోజు శుక్రవారం 132- జీడిమెట్ల డివిజన్ నందు న్యూ వివేకానంద నగర్, ప్రసూన నగర్, శ్రీనివాస్ నగర్ ఫేస్ -1,2,3,4 లలో కొనసాగింది. ఈ సందర్భంగా కృతజ్ఞత యాత్ర నిర్వహిస్తూ ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు తమ కాలానికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఏకగ్రీవ తీర్మానాలతో నా విజయాన్ని ఖరారు చేస్తూ గతంలో దేవేందర్ గౌడ్ పేరు మీద ఉన్న 70 వేల ఓట్ల మెజారిటీ గెలుపును అధిగమిస్తూ 85,576 ఓట్ల మెజార్టీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. నాయకుడు అంటే ఎన్నికల ముందు మాత్రమే కనిపించి, ఆ తర్వాత కనిపించడని ప్రజల్లో ఉన్న భావనను చెరిపివేసేందుకు ఈ కృతజ్ఞత యాత్ర ద్వారా తిరిగి ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ యాత్ర చేపట్టామన్నారు.

న్యూ వివేకానంద నగర్ కాలనీ : ఎస్. దాస్ గౌడ్, బి. రాం మోహన్ రావు, బి. శ్రీనివాస్ రావు, పిఎస్.నాయుడు, ఎమ్. సత్తయ్య గౌడ్, కే. శంకర్ తదితరులు.. ఉన్నారు.

ప్రసూన నగర్ కాలనీ: అధ్యక్షులు ఆర్.సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.రమేష్, జి .గోపాల్ రెడ్డి, ఎం. రామచందర్, ఏవీఎస్ రెడ్డి, సుజాత, జి.లావణ్య, జి. శైలజ తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్ నగర్ ఫేస్ కాలనీవాసులు : జహంగీర్, ప్రభాకర్, ఈశ్వర గౌడ్, సతీష్, నరేందర్ రెడ్డి, సురేందర్ సింగ్, గోపాల్ రెడ్డి, సంపత్ పటేల్, సురేందర్, వెంకట్రావు, రామారావు, మాల్యాద్రి, రామ్ రెడ్డి, ఏషా గౌడ్, చంద్రం, శివ, సంపత్, శ్రీనివాస్, సురేందర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, విజయ హరీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. శుక్రవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించగా, కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఫోన్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



పాలకులకు పారిశుధ్య సమస్య పట్టదా..?

- దుర్వాసన, దుర్గంధంతో స్థానిక ప్రజల ఇక్కట్లు
- అపరిశుభ్రంగా ఉన్న బస్తీలలో విజృంభిస్తున్న దోమలు
- తూతూమంత్రంగా ఫాగింగ్ నిర్వహణ
- డివిజన్లలో పొంచి ఉన్న వ్యాధులు
- పూర్తి స్థాయిలో అమలుకాని చెత్త సేకరణ
- ఓపెన్ గ్యార్బేజ్ డబ్బాల తొలగింపులో సమస్యలు
- రహదారుల పక్కన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు





నవతెలంగాణ-బాలానగర్
ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యం నీరుగారుతున్నది. ఎక్కడి వ్యర్థాలు అక్కడే పేరుకుపోతున్నాయి. స్వచ్ఛత ప్రశ్నార్థకమవుతున్నది. చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా మూడున్నరేండ్ల కిందట డస్ట్ బిన్ లెస్ సిటీ పేరుతో చెత్త కుండీలను జీహెచ్ఎంసీ తొలగించింది. కాగా కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట, బాలానగర్, ఫతేనగర్, ఓల్డ్ బోయిన్ పల్లి, డివిజన్ల పరిధిలలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. పరిసరాలు పరిశుభ్రత, స్వచ్ఛ నగరమంటూ జీహెచ్ఎంసీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇంటింటి చెత్త సేకరణకు జీహెచ్ఎంసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తడి - పొడి చెత్త సేకరణ డబ్బాల పంపిణీ చేసింది. ఆదిశగా సర్కిళ్లలో గ్యార్బేజ్ డబ్బాలను తొలగించింది. కాగా తొలగించిన స్థలాల లోనే కాథకుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. చెత్త సేకరణకు ఇంటింటికీ స్వచ్ఛ ఆటోలను ప్రవేశపెట్టింది స్వచ్ఛ ఆటోల నిర్వాహకులు ఇంటింటికీ రూ. 100 పై చిలుకు వసూలు చేస్తుండటంతో ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తున్నారు. దీంతో కూకట్ పల్లి మూసాపేట జంట సర్కిళ్లలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచి సుందర నగరంగా తీర్చిదిద్దాలన్న తలంపుతో ఎన్ని ప్రణాళికలు రూపొందించినా, మరెన్ని పతకాలు రచించినా, అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా పారిశుద్ధ్య సమస్య ప్రజారోగ్యంపై ప్రభావం చూపిస్తోందనడంలో ఏ మాత్రం సందేహంలేదు. జంట సర్కిళ్లలో అధికారులు, సిబ్బందికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల చెత్త సమస్య పెనుముప్పుగా మారింది. ప్రధానంగా బాలానగర్, ఫతేనగర్ డివిజన్లలోని ప్రధాన కూడళ్లలో, ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. పారిశుద్ధ్య సమస్య కు పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ తడి - పొడి చెత్త సేకరణకు ఇంటింటికీ డబ్బాలు పంపిణీ చేసి గార్బేజ్ రిక్షాలను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ ప్రజల్లో అవగాహన, చైతన్యం కలగకపోవడం సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడనే అన్న చందంగా తయారయింది.

ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే ప్రధానమైనది పరిసరాల పరిశుభ్రత. పారిశుధ్యం కోసం ఓ ప్రత్యేక వ్యవస్థ. ఇందుకోసం ప్రత్యేక అధికారులు, సిబ్బంది వీరందరికీ కలిపి నెలకొచ్చేసరికి రూ.లక్షల్లో జీతాలు. మరోవైపు పట్టణాల పరిశుభ్రత కోసం రూ.కోట్లలో చెల్లింపులు, ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరుగుతున్నా కూకట్‌పల్లి నియోజకవర్గంలో "ఓ వైపు చెత్త.. మరో వైపు మురుగు" తో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దుర్గంధంతో స్థానిక ప్రజల ఇబ్బందులు..
మ్యాన్‌హోళ్లలో చెత్తా చెదారం సకాలంలో తొలగించకపోవడం వల్ల తరచూ మురుగు లీకై రోడ్లపై అధికంగా ప్రవహిస్తోందని ఆరోపణలు ఉన్నాయి. వ్యర్థాలను తీసి రోడ్లపై కుప్పలుగా వేసి తొలగించక పోవడంతో దుర్వాసన వెదజల్లడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీసిన సిల్ట్‌ను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డివిజన్లలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తూతూమంత్రంగా ఫాగింగ్...
దోమల నివారణకు బస్తీలు, కాలనీలలో ఫాగింగ్ నిర్వహించడంలో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తూతూమంత్రంగా ఫాగింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు ప్రభుత్వం రసాయనాలకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంటే సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఫాగింగ్ నిర్వహణ సక్రమంగా జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ యార్డ్‌కు కేటాయించిన స్థలంలో కబ్జాలు

- చోద్యం చూస్తున్న అధికారులు..!
- అధికారుల కను సన్నలోనే..!
- కబ్జా బాగోతం జరుగుతోందంటున్న ప్రజలు





నవతెలంగాణ-దుండిగల్
ప్రభుత్వ ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు కబ్జాదారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. చివరకు ప్రజా ప్రయోజనాల కోసం మార్కెట్ యార్డ్ (దుకాణాల సముదాయాల) నిర్మించాలని కేటాయించిన స్థలంలో కబ్జాదారులు కన్నేసి ఏకంగా అక్రమంగా కంటైనర్‌ను తీసుకువచ్చి కబ్జా చేస్తున్నారు. అయితే నెలలు గడుస్తున్నా రెవెన్యూ యంత్రాంగం చర్యలు మాత్రం తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు వెలువెత్తుతు న్నాయి. పూర్తి వివరాల్లోకెళ్తే.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గోపి పదవీకాలంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నెంబర్ 87,88 గల స్థలంలో నిజాంపేట్ సమీప చుట్టుపక్కల ప్రజల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా పెద్ద దుకాణాల సముదాయాన్ని ఏర్పరచాలని లక్ష్యంతో అధికారికంగా రెవెన్యూ అధికారులచే స్థలం కేటాయించారు. రోడ్డు వ్యాపారులు, దుకాణదారులు వ్యాపారాలు లోపల అంత జరగదు అన్న దక్పథం కనబరచడం, దానికి తోడు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సైతం ఆసక్తి చూపలేదు. ఇదే అదనగా కబ్జాదారులు ఆ స్థలంలో మొదట అక్రమంగా ఒక పెద్ద కంటైనర్ వేశారు. అధికారుల చర్యలు లేకపోవడంతో వేగంగా అక్రమంగా మరో రూం నిర్మాణం సైతం చేశారు. ఇదే అదునుగా దాని పక్కనే ఇల్లు నిర్మించుకుం టున్న మరో అతను సందెట్లో సడేమియాగా అక్రమంగా చొచ్చుకొని ఈ స్థలంలోకి వచ్చి ఏకంగా స్లాబుతో ఇల్లు నిర్మాణం చేపట్టాడు. ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోపో వడం గమనార్హం. ఈ కబ్జా బాగోతం వెనుక అసలు కబ్జాదారుడు అధికారుల కన్సన్నల్లోనే కలిసే జరుగుతుం దని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారు లు వెంటనే చర్యలు చేపట్టి దుకాణాల సముదాయం కోసం ఏర్పడిన ఈ స్థలాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎమ్మార్వోను వివరణ కోరేందుకు నవతెలంగాణ విలేకరి ప్రయత్నించగా అధికారి అందుబాటులో లేడు.

కమ్యూనిటీ హాల్‌ను ఖాళీ చేయించాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్
- ఉప కమిషనర్‌కు బస్తీ వాసులతో కలిసి వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ప్రధాన రహదారి వద్ద ఉన్న బస్తీ కమ్యూనిటీ హాల్‌ను స్థానిక నాయకుడు ధనార్జనే ధ్యేయంగా ఎవ్వరికి చెప్పకుండా కిరాయికి ఇచ్చి ఇప్పుడు ఖాళీ చెయ్యకుండా ఉండటం నేరమని, వెంటనే మున్సిపల్ అధికారులు ఖాళీ చేయించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం శ్రీనివాస్ నగర్ బస్తీ కమిటీ సభ్యులతో కలిసి ఆయన గాజులరామరం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి దృష్టికి తీసుకువస్తూ వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఉప కమిషనర్ మల్లారెడ్డి కమిటీ హాల్‌ను స్వంత ఆస్తిగా వాడుకోవడం చట్ట రీత్యా నేరమని వెంటనే ఖాళీ చేయించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ బస్తీ నాయకులు డి. మురళి గౌడ్, కిరణ్, సంతోష్, బైసన్, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి
వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ఎన్ క్లేవ్ వద్ద రూ. 90 లక్షల అంచనావ్యయంతో చేపడుతున్న, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ నుంచి మాధవరం నగర్ కాలనీ హై టెన్షన్ లైన్ కింద నాల మీద నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కార్పొరేటర్ రోజాదేవి రంగరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరనుందని, వడ్డేపల్లి ఎనక్లేవ్ నుంచి మాధవరం నగర్ కాలనీ హై టెన్షన్ లైన్ కింద నాల మీద కల్వర్టు నిర్మాణ పనులతో ఇక్కడి ప్రాంత ప్రజలకు, కాలనీ వాసులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. దూర ప్రయాణం, సమయం, ఇంధనం ఆదా అవుతుందని ఎమ్మెల్యే తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. సకల సౌకర్యాల తో సుందర శోభిత వనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏఈ ఆశా, వర్క్ ఇన్ స్పెక్టర్ గురువా రెడ్డి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమణారెడ్డి, శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

భవనం పై నుంచి పడి యువతి మృతి

నవతెలంగాణ-అల్వాల్
భవనం పై నుంచి పడి యువతి మృతి చెందిన ఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల ఎన్‌కేవ్‌లో భవనంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యకుమారి 25 అనే యువతి భవనంపై నుంచి కిందపడి మృతి చెందింది. తిరుమల ఇంట్లోని బ్లెస్సింగ్ రెడ్డి హాస్టల్లో ఉంటూ షామీర్పేట్ ఫార్మ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం.. మృతురాలు సూర్యకుమారి ఒరిస్సా రాష్ట్రానికి చెందిందని పోలీసులు గుర్తించారు. ప్రమాదవశాత్తు పడిందా లేదా ఆత్మహత్య అని అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఏఈ. శరత్ బాబుకు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-కూకట్‌పల్లి
కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలోని పలు విద్యుత్ సమస్యలను పరిష్కరిం చాలని, ఆల్విన్ కాలనీ సబ్ స్టేషన్ ఏఈ. శరత్ బాబుకు బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి, శుక్రవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అందులో ప్రధానంగా రోడ్ నెంబర్ 14 సి పార్క్ సమీపంలోని గ్రీన్ బెల్ట్ ట్రాన్స్ఫార్మర్ నుంచి సరఫరాలో ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయంతో స్థానికులు ఉదయం, సాయంత్రం ఎదురుకుంటున్న సమస్యలను తెలిపారు. అదే విధంగా బస్తీలోని రోడ్డు నెం.14, 17,19 తదితర గల్లీలోని విద్యుత్ స్తంభాలు ధ్వంసమై ప్రమాదకరంగా మారాయని వెంటనే వాటిని తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని చంద్ర రెడ్డి, ఏఈకి వివరించారు. వెంటనే స్పందించిన ఏఈ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పని చేద్దాం



- కార్యకర్తలకు కార్పొరేటర్ కొలుకుల జగన్ పిలుపు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరం కలిసి సైనికుల్లా పనిచేసి మల్కాజిగిరి పార్లమెంటు సీటు పై బీఆర్ఎస్ జెండా ఎగురవేద్దామని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ పరిధి మగ్దూం నగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయం ప్రాంగణంలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని పథకాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతులను చేసేందుకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. గడిచిన తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారన్నారు. రెండు నెలల పాలనలో కాంగ్రెస్ పరిపాలన విధానం ప్రజలకు అర్థం అయిపోయిందన్నారు. శనివారం గండి మైసమ్మ చౌరస్తా పరిధిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో జరిగే మల్కాజిగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్, యూత్ విభాగం నాయకులు కొలుకుల జైహింద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిర గౌడ్,సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, వేణు యాదవ్, ఎత్తారి మారయ్య, సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫార్మా రంగాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు

- యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
ఫార్మా రంగాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కట్టా నర్సింహ రెడ్డి అన్నారు. జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీలోని జేఎన్ ఆడిటోరియంలో సొసైటీ ఆఫ్ ఫార్మ ఎడ్యుకేషనల్ అండ్ రీసర్చ్ సంస్థ వారు ఫార్మసి కాలేజీ సుల్తాన్ పూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంటర్ నేషనల్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ అవకాశాలు ఈ రంగంలో రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. మంచి ప్రొఫెషనల్ జాబ్స్ ఉన్నంతగా ఏ రంగంలో లెవు. మెడికల్, హెల్త్ విషయాల పైన నేడు కొత్త కొత్త పరిశోధనలు రకరక లా మందులు ఉత్పత్తి జరుగుతుందన్నారు. డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మనం చేస్తున్న పరిశోధన కొత్త మెడిసిన్ కని పెట్టడం వరకు మాత్రమే కాకుండా దాని ప్రయోజనాన్ని ప్రజలకు అందేలా చూడాలన్నారు. ప్రజల అవసరం తెలుసుకుని కొత్త మందును కూడా మనం రూపాకల్పన చేసి వారికి అందించాలన్నారు. యూనివర్సిటీ ఇన్‌చార్జి రిజిస్టర్ డాక్టర్ కె. వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఫార్మ్ రంగాల్లో వస్తున్నా మార్పులు చేస్తున్న అనేక పరిశోధనల వల్ల ప్రజల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించవలసిన అవసరం ఉన్నదన్నారు. హైదరాబాద్ ఎంఎస్ఎన్ ల్యాబ్ డాక్టర్ కిరణ్ కుమార్, అరబిందో నుంచి డాక్టర్ సూపర్ణ దాస్, డాక్టర్ దినేష్ జైస్వాల్ న్యూయర్ నుంచి సదస్సులో వారి వారి పరిశోధన విషయాలు తెలియచేశారు. నేటి సదస్సుకు దేశం నలు మూలల నుంచి 600లకు పైగా ఫార్మరంగలో అనుభవం ఉన్న స్టూడెంట్స్ పాల్గొన్నారు. హరియనా, మధ్య ప్రదేశ్, ఢిల్లీ గుజరాత్ బీహార్, రాజస్థాన్ కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తెలంగాణా పలు రాష్ట్రల నుంచి ఫార్మ కంపెనీ వారు సదస్సులో పాల్గొన్నారు.

సీఈటి కన్వీనర్లుగా బంజార ప్రొఫెసర్లు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
తెలంగాణ రాష్ట్ర, ఉమ్మడి రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ నుంచి రెండు సీఈటి లకు కన్వీనర్లుగా బంజార ప్రొఫెసర్లను నియమించడం ఇదే మొదటి సారి కావటం చాలా హర్షణీయమని బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ నాయక్, జేఎన్టీయూహెచ్ అధ్యక్షుడు ధరావత్ వినోద్ నాయక్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి 2024-25 విద్యా సంవత్సరంకి గాను సీఈటిల కన్వీనర్లుగా నియమితులై న ప్రొఫెసర్ బి.డీన్ కుమార్, ప్రొఫెసర్ ఎ.అరుణ కుమారిలు జెఎనీయ్టూహెచ్ యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ గా నూతనంగా నియమితులై, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఇస్లావత్ రాంజీ నాయక్‌ను తన ఛాంబర్‌లలో బంజారా విద్యార్థి సంఘం నాయకులు, బంజారా విద్యార్థులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ నాయక్, జేఎన్‌టీయూ అధ్యక్షుడు ధరావత్ వినోద్ నాయక్‌లు మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన అటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, ఉన్నత విద్య మండలి ఛైర్మెన్ ప్రో.లింబద్రి కీ, అందుకు సహకరించినటువంటి జేఎన్టీహెచ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కట్ట నర్సింహ రెడ్డికి బంజారా విద్యార్థి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పరమేష్ శశి కుమార్ సంతోష్ మిస్కిల్ యాకూబ్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- డీఈఓ విజయ కుమారి



నవతెలంగాణ-కూకట్‌పల్లి
మేడ్చల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతికి బోధించే ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. కూకట్‌పల్లి స్థానిక పిఎస్ఎం పాఠశాల లో గల వివేకానంద సేవా సమితి ఆడిటోరియంలో, జిల్లాలో పదవ తరగతికి బోధించే ప్రభుత్వ పాఠశాలల గణిత ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా, విద్యార్థులు క్లిష్టంగా భావించే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉన్న భయాన్ని పోగొట్టి, గణితం పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా గణితంలోని మెళకువలు నేర్పించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం గణిత స్టేట్ రిసోర్స్ పర్సన్ పాఠ్యపుస్తక రచయిత పడాల సురేష్ కుమార్, గణిత ఉపాధ్యాయులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గణితంలో విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలి అనే అంశంపై చక్కటి ఓరియెంటేషన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా మధ్యాహ్నం తెలుగు స్టేట్ రిసోర్స్ పర్సన్ భాను ప్రకాష్, తెలుగు బాషోపాధ్యాయులకు కూడా ఓరియెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం సెక్రెటరీ సురేష్, ఎంఈఓ ఆంజనేయులు, ఏఎంఓ రవీందర్ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అతనిలో మార్పు వస్తోంది



ఈ మధ్య కాలంలో బంధాలకు విలువ లేకుండా పోతుంది. గతంలో కుటుంబాలు ఉమ్మడిగా ఉండేవి. ఏ చిన్న సమస్య వచ్చినా కుటుంబంలోని పెద్దలు దానిని సరిదిద్దేవారు. అలాగే కుటుంబంలో ప్రతి ఒక్కరు ఇంకొకరితో ఎలా మెలగాలో చెప్పేవారు. ఏ బంధానికి ఎంత విలువ ఇవ్వాలో తెలియజేసే వారు. ఎవరితో ఎలా మెలగాలో పిల్లలకు చిన్నతనం నుండే నేర్పేవారు. పెద్ద వాళ్ళను గౌరవించేవారు. ఏం చెప్పినా తమ మంచి కోసమే చెబుతున్నారని వినేవారు. వదినను సొంత తల్లిలా, అన్నను తండ్రిలా భావించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దాంతో విచ్చలవిడితనం పెరిగిపోతోంది. ఫలితంగా అనేక సమస్యలు వస్తున్నాయి. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్...

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

నిరుపమకు 36 ఏండ్లు ఉంటాయి. తన స్నేహితురాలితో కలిసి ఐద్వా అదాలత్‌కు వచ్చింది. ఆమెకు పెండ్లి జరిగి సుమారు 15 ఏండ్లు అవుతుంది. ముగ్గురు పిల్లలున్నారు. భర్త ప్రయివేటు ఉద్యోగి. ఇంట్లో అత్తా, మామా కూడా ఉంటారు. ఆమెకు ఇద్దరు ఆడపడుచులున్నారు. వాళ్ళు వేరేగా ఉంటారు. తోటికోడలికి ఇద్దరు పిల్లలున్నారు. వాళ్ళు వీళ్ళ ఇంటికి కొంచెం దూరంలో ఉంటారు. వీళ్ళకు నాలుగు దుకాణాలున్నాయి. బావ ఎప్పుడూ బిజీగా ఉంటాడు. నిరుపమ కట్నం కింద ఇచ్చిన పది లక్షలు వడ్డీలకు ఇచ్చారు.

నిరుపమ భర్త రాజు, ఎప్పుడూ అన్న ఇంటికి వెళ్ళి అక్కడే ఉంటాడు. అన్న దుకాణానికి వెళ్ళిన వెంటనే వెళ్ళి మళ్ళీ ఆయన తిరిగి వచ్చే సమయానికి ఇంటికి వచ్చేస్తాడు. ఇంట్లో మాత్రం ఆఫీసుకు వెళుతున్నానని చెప్తాడు. అక్కడ వాళ్ళ వదినకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఇంట్లో పనులన్నీ చేసిపెడతాడు. పిల్లలను స్కూల్‌కి తీసుకెళ్ళడం, తీసుకురావడం, ఇంట్లో కావల్సిన వస్తువులు, కూరగాయలు తెచ్చిపెడతాడు. కరెంటు బిల్లు కట్టడం లాంటి చిన్న చిన్న పనుల నుండి ప్రతి ఒక్కటీ చేసి పెడతాడు. కానీ భార్యకు మాత్రం ఇంట్లో చిన్న సాయం కూడా చేయడు. కనీసం పిల్లల్ని స్కూల్లో వదడం, తీసుకురావడం కూడా చేయడు. మొత్తం ఆమెనే చూసుకునేది. స్కూల్‌కి సెలవులిస్తే తోటికోడలి పిల్లలు కూడా నిరుపమ దగ్గరే ఉండేవారు.

ఆమె అందరినీ చూసుకోలేక 'పిల్లలు మాత్రమే ఎందుకు, అక్కను కూడా రమ్మంటే బావ వచ్చే వరకు ఇక్కడే ఉంటుంది కదా!' అన్నా ఆమె మాత్రం ఇక్కడికి వచ్చేది కాదు. పిల్లలను మాత్రం పంపించేది. రాజు, ఆమె కలిసి ఇంట్లో ఉండేవారు. ఇద్దరి మధ్య సంబంధం ఉందని నిరుపమకు చాలా మంది చెప్పారు. కానీ ఆమె నమ్మలేదు. వాళ్ళిద్దరూ కాలేజీ రోజుల్లో స్నేహితులు. అందుకే సన్నిహితంగా ఉంటున్నారని అనుకునేది. వాళ్ళు కూడా నిరుపమకు అనుమానం రాకుండా నడుచుకునేవారు.

ఒకరోజు పిల్లలకు సెలవులని అందరూ నిరుపమ దగ్గరకు వచ్చారు. తల్లికి ఆరోగ్యం బాగోలేదని తన పిల్లలను కూడా తోటికోడలి ఇంటి దగ్గరకు పంపించి ఆమె ఆస్పత్రికి బయలుదేరింది.

పిల్లలు ఇంటికి వెళ్ళేసరికి రాజు తన వదిన నందినితో కలిసి బెడ్‌రూంలో ఉన్నాడు. నిరుపమ పిల్లలకు 14 ఏండ్లు ఉంటాయి. నందిని పిల్లలు ఇంకొంచెం పెద్దగా ఉంటారు. ఇంటర్ చదువుతున్నారు. వాళ్ళు తండ్రికి, పిన్నికి ఈ విషయం చెబుతామంటే వద్దని బెదిరించారు. ఈ విషయం ఇంట్లో తెలిస్తే గొడవలవుతాయని హెచ్చరించారు. పిల్లలు కూడా నిజమే అనుకుని ఆ విషయాన్ని వదిలేశారు.

నందిని వాళ్ళ పాప కాలేజీలో ఒక అబ్బాయిని ప్రేమిస్తుంది. ఆ అబ్బాయితో చాలా చనువుగా ఉండటం ఒక సారి రాజు చూశాడు. దాంతో ఆ పాపను ఇంటికి తీసుకొచ్చి కొట్టాడు. అప్పుడు ఆ అమ్మాయి 'మా అమ్మతో నువ్వు సంబంధం పెట్టుకోవచ్చు, నేను మాత్రం ప్రేమించిన అబ్బాయితో అలా చేస్తే తప్పేంటి. మేమిద్దరం పెండ్లి చేసుకోవాలని అనుకుంటున్నాం మీకేంటి సమస్య' అంటూ ఎదురు మాట్లాడింది.

అప్పుడు నిరుపమకు విషయం తెలిసింది. ఆమె పిల్లలు కూడా రెండు రోజుల తర్వాత తల్లికి విషయం చెప్పారు. పైగా 'నీకు మా మాట మీద నమ్మకం లేకపోతే మధ్యాహ్నం నువ్వే పెద్దమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళి చూడు డాడీ అక్కడే ఉంటాడు' అన్నారు. ఆమె వెళ్ళి చూస్తే రాజు బండి వాళ్ళ ఇంటి దగ్గరే ఉంది. లోపలికెళ్ళి చూసి ఆమె షాక్ అయ్యింది. ఇంటికి వచ్చి అత్తా, మామ, ఆడపడుచులకు విషయం చెప్పింది. అయితే అప్పటికే ఇంట్లో అందరికీ ఈ విషయం తెలుసు. పెండ్లి చేస్తే మారతాడని నిరుపమకిచ్చి పెండ్లి చేశారు. గతంలో కలిసి ఉండే వారు ఈ సమస్య వల్లనే వేరే ఉంటున్నారు.

పెండ్లి చేసినా రాజులో మార్పు రాలేదు. ఒకే ఇంట్లో ఉంటే కనీసం భార్యకు తెలుస్తుందనే భయం ఉండేది. ఇల్లు మారడం అతనికి మంచి అవకాశమయింది. పైగా అత్తమామలు 'పెండ్లి తర్వాత భర్తను కొంగుకు ముడేసుకోవాలి. అది నీకు చేతకాలేదు. అందుకే వాడు ఇలా చేస్తున్నాడు' అని నిరుపమనే అంటున్నారు. రాజు ఉద్యోగం కూడా చేయడం లేదు. వచ్చే వడ్డీ డబ్బుతోనే బతుకుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తనకు న్యాయం చేయమంటూ నిరుపమ ఐద్వా అదాలత్‌కు వచ్చింది. 'తల్లిగా భావించాల్సిన వదినతో సంబంధం పెట్టుకున్న వ్యక్తితో నేను ఎలా బతకాలి' అంటూ కన్నీరు పెట్టుకుంది.

మేము రాజును పిలిపించి అడిగితే 'అవును మేడం నిరుపమ చెప్పింది నిజమే. కానీ మా సంబంధం పవిత్రమైనది. మేమిద్దరం కాలేజీ రోజుల నుండే ప్రేమించుకుంటున్నాం. అనుకోని పరిస్థితుల్లో ఆమె మా అన్నయ్యను పెండ్లి చేసుకుంది. మా ఇంట్లో వాళ్ళు బలవంతం చేస్తే నేను నిరుపమను పెండ్లి చేసుకున్నాను. ఇప్పటి వరకు ఆమెకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకున్నాను. భార్యకు ఇవ్వాల్సిన గౌరవం ఇస్తూనే ఉన్నాను. ఎవరు ఎన్ని చెప్పినా నేను నందినిని వదిలి పెట్టి ఉండలేను. ఆమె అంటే నాకు ఇష్టం' అన్నాడు.

భర్త మాటలు విని 'ఇలాంటి వ్యక్తితో నేను ఉండలేను. ఇతన్ని చూస్తూ పెరుగుతున్న నా పిల్లలు రేపు ఎలా తయారవుతారో అని నాకు భయంగా ఉంది' అంటూ బోరున ఏడ్చింది. దాతో మేము అతనితో 'నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకు అర్థమవుతుందా? అసలు మీ సంబంధాన్ని సమాజం ఎలా చూస్తుందో తెలుసా? ఇప్పటికే నందిని కూతురు ఎలా ప్రవర్తించిందో చూశావుగా? నిన్నే ఎదిరించి మాట్లాడింది. రేపు నీ పిల్లలు కూడా ఇలాగే చేస్తారు. అప్పుడు ఏం చేస్తావు? ఎవరు ఎటు పోతే నా కేంటి నేను సుఖంగా ఉంటే చాలు అనుకుంటున్నావా? నీ లాంటి వ్యక్తిని ఎవ్వరూ గౌరవించరు. చివరకు నీ పిల్లలే నిన్ను అసహ్యించుకునే రోజు వస్తుంది. తర్వాత నీ బతుకు ఎలా ఉంటుందో ఒక్క సారి ఊహించుకో' అని



నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకు అర్థమవుతుందా? అసలు మీ సంబంధాన్ని సమాజం ఎలా చూస్తుందో తెలుసా? ఇప్పటికే నందిని కూతురు ఎలా ప్రవర్తించిందో చూశావుగా? నిన్నే ఎదిరించి మాట్లాడింది. రేపు నీ పిల్లలు కూడా ఇలాగే చేస్తారు. అప్పుడు ఏం చేస్తావు? ఎవరు ఎటు పోతే నా కేంటి నేను సుఖంగా ఉంటే చాలు అనుకుంటున్నావా? నీ లాంటి వ్యక్తిని ఎవ్వరూ గౌరవించరు. చివరకు నీ పిల్లలే నిన్ను అసహ్యించుకునే రోజు వస్తుంది. తర్వాత నీ బతుకు ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకో

హెచ్చరించాము.

దాంతో అతను నందిని కూతురిలా రేపు తన పిల్లలు కూడా ఇలాగే చేస్తే ఎలా అనే ఆలోచనలో పడ్డాడు. కానీ 'ఆలోచించుకోవడానికి నాకు కాస్త సమయం కావాలి' అని చెప్పి వెళ్ళిపోయాడు. రెండు వారాల తర్వాత నిరుపమ మాకు ఫోన్ చేసి 'మేడం ఇప్పుడు ఆయనలో కాస్త మార్పు వచ్చింది. అంతకు ముందులా వాళ్ళ అన్నయ్య ఇంటికి వెళ్ళడం లేదు. మా పిల్లలతో గడపుతున్నాడు. త్వరలో ఉద్యోగం కూడా చూసుకుంటా అంటున్నాడు. మీరు ఆయనతో మాట్లాడడం వల్ల కాస్త మార్పు వచ్చింది. ఈయన ఇలాగే ఉంటే నా జీవితం, నా పిల్లల భవిష్యత్తు చక్కగా ఉంటుంది' అని చెప్పి సంతోషంగా ఫోన్ పెట్టేసింది.

- వై. వరలక్ష్మి 9948794051

ఫేషియల్ తర్వాత ఏం చేయాలో తెలుసా?

పింపుల్స్, మచ్చలు తొలగిపోయి చర్మం ప్రకాశవంతంగా మారడానికి రకరకాల ఫేషియల్స్ చేయించుకుంటుంటారు. ఫేషియల్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఫేషియల్ చేయించుకున్న తర్వాత తెలియక చేసే కొన్ని పొరపాట్ల వల్ల చర్మం తిరిగి కాంతిహీనంగా మారుతుంది. అందుకే ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయాలో, ఏం చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

ఫేషియల్స్ ముఖంపై చర్మాన్ని రిలాక్స్‌గా, రిఫ్రెష్‌గా, మెరిసేలా చేస్తాయి. చర్మానికి రక్త ప్రసరణను, శోషరస ప్రసరణను మెరుగుపరుస్తాయి. రక్త ప్రవాహాన్ని ప్రసరింపజేయడం ద్వారా చర్మ కణాలను పునరుజ్జీవింపజేయడంలో సహాయపడతాయి. మెరుగైన రక్త ప్రసరణ వల్ల చర్మం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి. అలాగే పోషకాలు, ప్రోటీన్లు, ఆక్సిజన్ అందిస్తాయి. చర్మంలోకి పోషకాలు చొప్పించి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- చర్మంపై పేరుకుపోయిన దుమ్ము ధూళిని, మృతకణాలను తొలగించడానికి సున్నితమైన క్లెన్సర్ వాడాలి. ఏదైనా క్లెన్సర్ వాడే ముందు పరీక్షించుకోవాలి.
- ఫేషియల్ తర్వాత చర్మం పొడిబారినట్లుగా, సున్నితంగా మారవచ్చు. తేమను తిరిగి పొందడానికి మాయిశ్చరైజర్ రాసుకోవాలి.
- శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచాలి. అందుకోసం పుష్కలంగా నీరు తాగాలి. దీని వల్ల చర్మం తేమగా ఉంటుంది. మృదువుగా ఉంచడంలోనూ సహాయపడుతుంది. నాణ్యమైన యాంటీ ఆక్సిడెంట్లు తీసుకోవాలి. ఫేషియల్ చేయించుకున్న తర్వాత ముఖం ఎర్రగా మారినా, దురద, మొటిమలు వంటి అలెర్జీలు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి.
- సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోకూడదు. సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల సూర్యుడి నుండి వెలువడే హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మానికి రక్షణ లభిస్తుంది. కనీసం SPF-30 ఉన్న సన్‌స్క్రీన్ ఎంచుకోవడం మర్చిపోవద్దు.

చేయకూడని పనులు

- ఫేషియల్ చేయడం ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అందుకే వెంటనే మేకప్ వేయడం, కాస్మోటిక్స్ వాడటం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి వెళ్తాయి. దీని వల్ల చికాకు కలుగుతుంది. మొటిమలు రావడానికి కారణమవుతుంది.
- ముఖంపై ఉన్న వెంట్రుకలను తొలగించడానికి వాక్సింగ్ చేయాలనుకుంటే ఫేషియల్ చేయించుకోవడానికి రెండు, మూడు రోజుల ముందు వాక్సింగ్ చేయించుకోవడం మంచిది. ఫేషియల్ ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. ఇలాంటప్పుడు వాక్సింగ్ చేస్తే చర్మ రంధ్రాల్లోకి బ్యాక్టీరియా చేరుతుంది.
- అధిక వేడి లేదా చెమట కలిగించేలా వేడి ప్రాంతాల్లో ఉండకూడదు. స్టీమ్ బాత్, హాట్ వాటర్, ఎండలోకి వెళ్లడం లాంటివి చేయకూడదు. ఇలా చేయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది. చికాకు కలిగిస్తుంది.
- చాలా మంది ముఖాన్ని తాకుతుంటారు. ఎక్కడెక్కడో ముట్టుకున్న తర్వాత అవే చేతులతో ముఖాన్ని తాకడం ద్వారా చేతులకు ఉండే మురికి, బ్యాక్టీరియా ముఖంపైకి చేరతాయి. దీని వల్ల చర్మంపై మచ్చల్లాంటివి ఏర్పడతాయి.
- కెమికల్ పీల్స్ వాడటం ఎట్టిపరిస్థితుల్లోనూ మంచిది కాదు. దీని వల్ల చర్మ సమస్యలు రావొచ్చు.



ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ చేస్తున్న పోరాటానికి మద్దతివ్వాలని సీతారాం ఏచూరిని కోరారు. దీనికి స్పందించిన ఏచూరి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం కాంగ్రెస్ చేసే పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం సీపీఐ(ఎం) మొదటి నుంచీ పోరాడుతున్నదని తెలిపారు. రాష్ట్రానికి బీజేపీ ద్రోహం చేసిందనీ, విభజన హామీలను కేంద్రం అమలు చేయడం లేదని విమర్శించారు. ఏపీకి పదేండ్ల పాటు ప్రత్యేక హోదా కావాలని బీజేపీ నేతలు అడిగారని, ఇప్పుడు వాళ్లే ప్రభుత్వంలో వున్నా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీల అమలు కోసం సీపీఐ(ఎం) మద్దతు కోరామని అన్నారు. ఏపీ ప్రజలను బీజేపీ మోసం చేసిందని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయని బీజేపీకి వైసీపీ, టీడీపీ గులాం గిరి చేస్తున్నాయని విమర్శించారు. ప్రత్యేక హోదా విభజన హామీల అమలు సాధనకు చివరి వరకు పోరాటం చేస్తామని అన్నారు.

అంతకు ముందు శరద్ పవార్‌ను ఆయన నివాసంలో, డీఎంకే రాజ్యసభ పక్షనేత తిరుచ్చి శివను ఆయన నివాసంలో, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని షర్మిలా రెడ్డి, ఇతర నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా ఉద్యమానికి మద్దతు కోరారు.

జార్ఖండ్ సీఎంగా చంపాయ్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

43 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. వీరిలో చంపాయ్‌తో పాటు ఇద్దరు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. తనకు 43 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందనీ, ఈ సంఖ్య 46-48కు చేరుకోవచ్చని చంపాయ్ తెలిపారు. తమ కూటమి బలంగా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, బలపరీక్ష కోసం ఈ నెల 9న అసెంబ్లీ సమావేశం కానున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు సంకీర్ణ కూటమి సిద్ధమైంది.

హైదరాబాద్‌కు ఎమ్మెల్యేలు

చంపాయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేసిన కొద్దిసేపటికే కీలక పరిణామం చోటుచేసుకుంది. అధికార జేఎంఎం నేతృత్వంలోని సంకీర్ణ ఎమ్మెల్యేలు శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. రెండు ప్రత్యేక విమానాల్లో దాదాపు 43 మంది ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తరలివచ్చారు. వీరిని బేగంపేట విమానాశ్రయం నుంచి నేరుగా శామీర్‌పేట్‌లోని ఓ రిసార్ట్‌కు తరలించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఏర్పాట్లు చేసింది. జార్ఖండ్ అసెంబ్లీ బలపరీక్ష తేదీ ఖరారయ్యే వరకూ వీరంతా హైదరాబాద్ క్యాంపులోనే ఉండనున్నట్టు సమాచారం. ఆపరేషన్ జార్ఖండ్ బాధ్యతలను తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపా దాస్ మున్షి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్‌కు టీపీసీసీ అప్పగించింది.

హేమంత్ సోరెన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్ట్‌ను సవాలు చేస్తూ జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. 'మేం జోక్యం చేసుకోలేం. హైకోర్టుకు వెళ్లండి' అని సుప్రీంకోర్టు పేర్కొంది. హేమంత్ సోరెన్‌ను బుధవారం అర్ధరాత్రి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే పది రోజుల పాటు కస్టడీకి అప్పగించాలన్న ఈడీ అభ్యర్థనపై రాంచీలోని పీఎంఎల్ఏ కోర్టు గురువారం తీర్పును రిజర్వ్ చేసింది.

8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 8 నుంచి ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ డాక్టర్ తమిళి సై ప్రసంగించనున్నారు. తొమ్మిదిన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగనుంది. ఈనెల 10న ప్రభుత్వం శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని సమాచారం. ఆ మరుసటి రోజు ఆదివారం. అందువల్ల ఆ రోజు కాకుండా సోమవారం (12) నుంచి బడ్జెట్‌పై చర్చను ప్రారంభించనున్నారు. అప్పటి నుంచి ఓ ఐదారు రోజులపాటు సభ కొనసాగే అవకాశాలున్నాయని అసెంబ్లీ వర్గాలు తెలిపాయి. అయితే సమావేశాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లో భారీ వ్యత్యాసం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో చెప్పుకొచ్చారు. దక్షిణ మధ్య రైల్వేకు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.13,786.19 కోట్లు కేటాయించగా, 2024-25లో రూ.14,232.84 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని తెలిపారు. తెలంగాణ కనెక్టివిటీకి సంబంధించి రూ.770.12 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం రోడ్డు - డోర్నకల్ మధ్య 54.65 కిలోమీటర్ల మేర డబ్లింగ్ ప్రాజెక్ట్ మంజూరైందని పేర్కొన్నారు. మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త లైన్ ప్రాజెక్టు కోసం రూ.350 కోట్లు కేటాయించారనీ, 151 కి.మీ., ఈ ప్రాజెక్టు 2006-07 సంవత్సరంలో రూ. 1,160 కోట్లతో మంజూరు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌లో 1/3వ వంతు నిధులు, అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాల్సి ఉందనీ, దానిలో భాగంగా మనోహరాబాద్ - సిద్దిపేట మధ్య 76 కిలోమీటర్ల సెక్షన్‌ను పూర్తి చేసి ప్రారంభించామనీ, మిగిలిన పనులు జరుగుతున్నాయని వివరించారు. కాజీపేట-విజయవాడ మూడవ లైన్ ప్రాజెక్ట్ కోసం రూ.310 కోట్లు కేటాయించారనీ, 220 కి.మీ., పొడవుగల మూడవ రైల్వే లైన్ ప్రాజెక్ట్ పనులు 2012-13 సంవత్సరంలో రూ. 1,953 కోట్ల వ్యయంతో మంజూరు అయ్యాయని తెలిపారు. విజయవాడ- ఎర్రుపాలెం మధ్య 33 కిలోమీటర్లు, వరంగల్-నెక్కొండ సెక్షన్ల మధ్య 32 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయనీ, మిగిలిన సెక్షన్లలో పనులు జరుగుతున్నాయని చెప్పారు.ముదేడ్ మరియు సికింద్రాబాద్ మీదుగా అకోలా- డోన్ (పూర్ణ - ముదేడ్ మరియు బొల్లారం - మహబూబ్‌నగర్ మినహా) డబ్లింగ్ ప్రాజెక్ట్ కోసం రూ. 220 కోట్లు కేటాయించారని చెప్పారు. రైల్వే బోర్డు సూచనల మేరకు బొల్లారం - మహబూబ్‌నగర్ మధ్య ఇప్పటికే పూర్తయిన భాగాన్ని మినహాయించి ముదేడ్ - డోన్ మధ్య ప్రాజెక్ట్‌ను చేపడుతున్నామన్నారు. గుంటూరు- బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టు కోసం రూ.200 కోట్లు కేటాయించారన్నారు. ఈ ప్రాజెక్ట్ 2023-24లో 248 కి.మీ.ల మేర రూ. 2,480 కోట్ల వ్యయంతో మంజూరు చేయబడిందని తెలిపారు. భద్రాచలం రోడ్డు - డోర్నకల్ డబ్లింగ్ ప్రాజెక్టుకు రూ.100 కోట్లు కేటాయించారన్నారు. ఎంఎంటీఎస్ రెండవ దశ ప్రాజెక్ట్ కోసం వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించారని తెలిపారు. రూ.817 కోట్ల వ్యయంతో మంజూరైన ఈ ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు మల్కాజిగిరి-బొల్లారం మధ్య 14 కి.మీ., డబుల్ లైన్ విద్యుదీకరణ, తేలాపూర్ - రామచంద్రపురం మధ్య 6 కిలోమీటర్లు , మేడ్చల్ - బోలారం మధ్య డబ్లింగ్ 14 కిలోమీటర్లు, మౌలాలీ - ఘట్‌కేసర్ మధ్య 12.2 కిలోమీటర్లు నాలుగు లైన్లు, మరియు ఫలక్‌నుమా-ఉందానగర్ మధ్య 13.5 కి.మీ మేర డబ్లింగ్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రస్తుతం ఈ సెక్షన్‌లోని సనత్‌నగర్ నుంచి మౌలాలీ వరకు విద్యుదీకరణ డబ్లింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎంఎంటీఎస్ రెండవ దశ యాదాద్రి వరకు విస్తరణ ప్రాజెక్ట్ కోసం రూ. 10 కోట్లు కేటాయించారని చెప్పారు. 2016-17లో 33 కిలోమీటర్ల మేర దూరానికి రూ.330 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడిందనీ, ఆ తర్వాత ఈ వ్యయం రూ. 430 కోట్లకు పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలను కవర్ చేస్తున్న విజయవాడ (19.5 కి.మీ), కాజీపేట (10.65 కి.మీ), రేణిగుంట (9.6 కి.మీ) మరియు వాడి (7.6 కి.మీ) వద్ద బై-పాస్ లైన్ల నిర్మాణానికి రూ.209.8 కోట్లు కేటాయించారన్నారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాలకు సంబంధించి పర్లి వైద్యనాథ్ (1.9 కిమీ), వికారాబాద్ (2.8 కిమీ), విష్ణుపురం (4.9 కిమీ), లాతూర్, ముదేడ్, పూర్ణ, అంకోలా బై-పాస్ లైన్ల నిర్మాణానికి రూ. 172.27 కోట్లు కేటాయించారని చెప్పారు. కాజీపేటలో రైల్వే మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం రూ.150 కోట్లు, చర్లపల్లిస్టేషన్‌లో శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధి కోసం రూ.46 కోట్లు కేటాయించారు. వందే భారత్ రైళ్ల నిర్వహణ సౌకర్యాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించారు. సమావేశంలో ఏజీఎమ్ ఆర్ ధనుంజయ్, సీపీఆర్వో సీహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయ్ రాజకీయ ప్రవేశం

(మొదటిపేజీ తరువాయి)

తమ పార్టీని రిజిస్టర్ చేయాలని ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తమిళనాడులో అవినీతి పాలన కొనసాగుతోందని, దానికి వ్యతిరేకంగా పోరాడేందుకే రాజకీయాల్లోకి వచ్చామని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని, 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని ప్రకటించారు.

పార్టీ జెండా, ఎజెండాను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. గత గురువారం చెన్నైలో జరిగిన అభిమాన సంఘం విజయ్ మక్కల్ ఇయకం సాధారణ సమావేశం కొత్తగా పార్టీని నమోదు చేయాలని, అధ్యక్షుడిగా విజయ్ పార్టీ నియమావళిని సిద్ధం చేయాలని నిర్ణయించింది. 2018లో తూత్తుకుడి పోలీసు కాల్పుల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను విజయ్ పరామర్శించారు. విజయ్ మక్కల్ ఇయకం ఇప్పటికే తమిళనాడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసింది. ఈ సంఘం ఆధ్వర్యాన రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

దద్దరిల్లిన పార్లమెంట్

(మొదటిపేజీ తరువాయి)

స్వతంత్ర సంస్థలు అధికారంలో ఉన్నవారిపై ఆధారపడితే,, అది దేశ ప్రయోజనాలకే కాదు, దాని స్వతంత్రతకే వ్యతిరేకం" అని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది అన్నారు.

కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలపై దుమారం

బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే.. దక్షిణాది రాష్ట్రాలలో ప్రత్యేక దేశం ఏర్పాటుచేయాలనే డిమాండ్ రావొచ్చని కాంగ్రెస్ ఎంపీ డికె సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయ సభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డీకే సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలనీ, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు.

అసోం సీఎం వ్యాఖ్యలపై ఖర్గే మండిపాటు

వర్ణ వ్యవస్థనుద్దేశించి అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ సోషల్ మీడియా పోస్ట్‌పై దుమారం చెలరేగింది. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ తరహా భాషను వాడటం సిగ్గుచేటని, తక్షణమే ఆయనను తొలగించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న ఆ సీఎం ప్రస్తుతం బీజేపీ పంచన చేరారని, ఆయన పేరును కూడా తాను ప్రస్తావించనని ఖర్గే చెబుతూ శర్మ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. "వ్యవసాయం, వ్యాపారం వైశ్యుల సహజ కర్తవ్యాలని, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులకు సేవలు చేసే విధి శూద్రులది" అని బీజేపీ సీఎం ట్విట్టర్‌లో రాసుకొచ్చారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో ఈ పోస్ట్‌ను తరువాత డిలీట్ చేశారు. ఓ సీఎం ఇలా మాట్లాడతారా? ఇలాంటి ఆలోచనలు కలిగిన ఆయన పేదల కోసం ఏం పనిచేస్తారని ఖర్గే నిలదీశారు. ఇలాంటి వ్యక్తులను పార్టీలో ఎలా కొనసాగిస్తున్నారని తాను ప్రధానిని అడుగుతున్నానని ప్రశ్నించారు. సామాజిక న్యాయం తీసుకువస్తానని ప్రధాని చెబుతుంటారని, మరోవైపు వారి నేతల మనస్తత్వం ఇలా ఉందని ఖర్గే ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న నేతలు ఇలా మాట్లాడటం తనను బాధించిందని ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు ఉభయ సభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్‌లోని తన ఛాంబర్లో కేంద్ర మంత్రులతో ప్రధాని మోడీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హౌం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘ్వాల్ హాజరయ్యారు. అలాగే మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో ఇండియా ఫోరం నేతల సమావేశం కూడా జరిగింది. పార్లమెంట్ ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

సీబీఐ సోదాలు...

(మొదటిపేజీ తరువాయి)

వసంత్ కుంజ్‌లో గల ఆయన ఇల్లు, అధిచినిలోని ఆయన కార్యాలయంలో సీబీఐ దాడులు జరిపింది. దాదాపు మూడు గంటలు సోదాలు జరిపిన సీబీఐ బృందం దాదాపు 11 గంటల ప్రాంతంలో ఆయన ఇల్లు, కార్యాలయాల నుంచి బయటకు వచ్చింది. అనంతరం హర్ష మందర్ స్పందించారు. " నా జీవితం, నా పని మాత్రమే నా ప్రతిస్పందన" అన్నారు. గతంలో 2021, సెప్టెంబర్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హర్షమందర్ ఇల్లు, కార్యాలయంతో పాటు ఆయన పిల్లలకు చెందిన సెంటర్ ఫర్ ఈక్విటీ స్టడీస్ (సీఈఎస్)లో కూడా సోదాలు నిర్వహించింది.

భవిష్యత్ మనదే..

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారని, పార్లమెంట్‌లో తెలంగాణ కోసం మాట్లాడే వారు బీఆర్ఎస్ ఎంపీలు మాత్రమే అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పని అయిపోయిందని విమర్శించారు. భువనగిరిలో పైళ్ల శేఖర్ రెడ్డి ఓడిపోలేదని కొంతమంది మోసం చేశారని చెప్పారు.

సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు నిజాం వారసులైతే.. తాము చాకలి ఐలమ్మ వారసులమని, జైల్లో వేస్తామంటే భయపడేవారు ఎవరూ లేరన్నారు. కోమటిరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికారంతో విర్రవీగడం మంచిది కాదని, నల్లగొండకు ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తోడుగా ఉంటానన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడారు. జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో లోపాలను సరిదిద్దుకుని.. అధిక ఎంపీ సీట్లు గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, నాయకులు కొలుపుల అమరేందర్, జడల అమరేందర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జనగాం పాండు, ఓం ప్రకాష్, జడ్పిటిసి బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోనుంది. దీంతోపాటు ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండింటిని (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంపు) అమలు చేసిన క్రమంలో మిగిలిన వాటిలో ముఖ్యమైన రెండు అంశాల(200 యూనిట్లలోపు కరెంటు వాడే వారికి ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్)పై కూడా సీఎం తన మంత్రివర్గ సహచరులతో సమాలోచనలు చేయనున్నారు. ఆ రెండు హామీల కోసం వచ్చిన దరఖాస్తులెన్ని? లబ్దిదారుల సంఖ్య ఎంత? ఇప్పటి వరకూ ఎన్ని అప్లికేషన్లను పరిశీలించి, పరిష్కరించారనే విషయాలపై ముఖ్యమంత్రి వివరాలను తెలుసుకోనున్నారు. వాటి అమలుకు ఎన్ని నిధులను కేటాయించాలి..? ఆ సొమ్మును ఏ రూపంలో సమకూర్చుకోవాలనే విషయాలపై కూడా క్యాబినెట్ చర్చించనుంది. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి, కొత్త పాలక మండలిని నియమించిన నేపథ్యంలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఎలా ముందుకెళ్లాలనే దానిపై కూడా మంత్రివర్గం చర్చించనుందని ఉన్నతాధికారులు వివరించారు. అత్యంత కీలకమైన ఈ క్యాబినెట్ సమావేశానికి విధిగా హాజరు కావాలంటూ అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతీసారి బడ్జెట్ ప్రతిపాదనకు ఒక రోజు ముందు క్యాబినెట్ సమావేశమై... పద్దుకు ఆమోదముద్ర వేయటం ఆనవాయితీ. ఈనెల రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించేందుకు సర్కార్ సమాయత్తమవుతున్న క్రమంలో... ఆదివారం నిర్వహించబోయే క్యాబినెట్ కాకుండా మరో వారం రోజుల్లో ఇంకోసారి మంత్రివర్గం సమావేశమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పుడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సర్కారు ఆమోదిస్తుందని సమాచారం.

విశాఖ తీరంలో భారత్, ఇంగ్లాండ్ రెండో టెస్టు. తొలి రోజు టీమ్ ఇండియా 336 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ ఆరు వికెట్లు పడగొట్టింది. దీంతో తొలి రోజు ఆటలో పైచేయి ఎవరదనే సందేహం కలుగుతుంది. కానీ విశాఖలో ఇటు భారత్, అటు ఇంగ్లాండ్ కాకుండా.. తొలి రోజు యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (179 నాటౌట్) జైత్రయాత్ర సాగించాడు. 336 పరుగులు చేసినా బ్యాటింగ్ లైనప్‌ను కోల్పోయిన నిరాశలో భారత్ ఉండగా.. ఆరు వికెట్లు కూల్చినా జైస్వాల్ దూకుడుకు అడ్డుకట్ట వేయలేదనే నైరాశ్యం ఇంగ్లాండ్ శిబిరంలో మిగిలింది.

22 ఏండ్ల యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఇంగ్లాండ్ బౌలర్లను ఉతికారేశాడు. 257 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్సర్లతో విశ్వరూపం చూపించాడు. సహచర బ్యాటర్లు నిరాశపరిచినా మరో ఎండ్ నుంచి జైస్వాల్ దంచికొట్టాడు. ద్వి శతకం దిశగా దూసుకెళ్తున్న యశస్వి జైస్వాల్ సూపర్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. నేడు ఉదయం సెషన్లో ఆతిథ్య భారత్ 400 ప్లస్ స్కోరు ఆశిస్తుండగా.. ఇంగ్లాండ్ చివరి నాలుగు వికెట్లే లక్ష్యంగా చేసుకోనుంది.

జయహో జైస్వాల్

- అజేయ శతకంతో చెలరేగిన యశస్వి
- రాణించిన శుభ్‌మన్, రజత్
- భారత్ తొలి ఇన్నింగ్స్ 336/6

ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు తొలి రోజు



సెషన్ల వారీగా..

తొలి సెషన్	
పరుగులు	103
ఓవర్లు	31
వికెట్లు	02
రెండో సెషన్	
పరుగులు	122
ఓవర్లు	32
వికెట్లు	01
మూడో సెషన్	
పరుగులు	111
ఓవర్లు	30
వికెట్లు	03

నవతెలంగాణ-విశాఖపట్నం

యశస్వి జైస్వాల్ (179 బ్యాటింగ్, 257 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లు) అజేయ సెంచరీతో చెలరేగాడు. విశాఖలో ఇంగ్లాండ్ బౌలర్లను దంచికొట్టిన యువ ఓపెనర్ టెస్టుల్లో కెరీర్ అత్యుత్తమ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. ఇంగ్లాండ్ ఆల్ స్పిన్ ఎదురుదాడిలో టీమ్ ఇండియా ఇతర బ్యాటర్లు నిరాశపరిచినా.. వన్‌మ్యాన్ షోతో యశస్వి జైస్వాల్ భారత్‌ను భారీ స్కోరు దిశగా నడిపిస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ (34, 46 బంతుల్లో 5 ఫోర్లు), రజత్ పటీదార్ (32, 72 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. యశస్వి జైస్వాల్ వీరవిహారంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 336/6 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో అరంగ్రేట స్పిన్నర్ షోయబ్ బషీర్ (2/100), రెహాన్ అహ్మద్ (2/61) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి యశస్వి జైస్వాల్‌తో పాటు రవిచంద్రన్ అశ్విన్ (5 బ్యాటింగ్) అజేయంగా నిలిచాడు. తొలి రోజు ఆటలో 93 ఓవర్లలో 3.61 రన్‌రేట్‌తో భారత్ 336 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ ఆరు వికెట్లు పడగొట్టింది.

ఆరంభం అదిరింది : భారత్ 103/2

విశాఖ టెస్టులో కీలక టాస్ నెగ్గిన టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ (14) మరోసారి శుభారంభం అందించారు. జైస్వాల్ సహజశైలిలో దూకుడుగా ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టగా.. కెప్టెన్ రోహిత్ శర్మ ఆచితూచి ఆడాడు. తొలి వికెట్‌కు రోహిత్, జైస్వాల్ 105 బంతుల్లో 40 పరుగులు జోడించారు. అరంగ్రేట స్పిన్నర్ బషీర్ లెగ్ స్లిప్స్‌లో రోహిత్ శర్మకు వల విసిరాడు. దీంతో ఓపెనింగ్ వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. నం.3 బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (34)తో జట్టుకట్టిన జైస్వాల్.. మరో కీలక భాగస్వామ్యం నిర్మించాడు. గిల్ క్రీజులోకి వచ్చాక స్కోరు బోర్డును అతడే ముందుకు నడిపించాడు. ఐదు ఫోర్లతో ఆకట్టుకున్నాడు. కానీ అండర్సన్ ఓవర్లో వికెట్ కీపర్‌కు చిక్కటంతో మెరుపు ఇన్నింగ్స్‌కు తొలి సెషన్లోనే తెరపడింది. మరో ఎండ్‌లో యశస్వి జైస్వాల్ ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 89 బంతుల్లో అర్థ సెంచరీ నమోదు చేశాడు. శ్రేయస్ అయ్యర్‌తో కలిసి లంచ్ విరామ సమయానికి మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డాడు. తొలి సెషన్లో భారత్ 31 ఓవర్లలో 2 వికెట్లకు 103 పరుగులు చేసింది.



యశస్వి శతక విహారం : భారత్ 225/3

లంచ్ విరామం అనంతరం యశస్వి జైస్వాల్ దంచికొట్టాడు. ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. శ్రేయస్ అయ్యర్ (27, 59 బంతుల్లో 3 ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు జైస్వాల్ 131 బంతుల్లోనే 90 పరుగులు జోడించాడు. ఇందులో జైస్వాల్ 72 బంతుల్లో 63 పరుగులు చేయగా.. అయ్యర్ 59 బంతుల్లో 27 పరుగులు సాధించాడు. క్రీజులో కుదురుకున్నట్టే కనిపించిన అయ్యర్.. హర్ట్లీ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో కీలక మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 94 పరుగుల వద్ద ఉండగా.. హర్ట్లీ ఓవర్లో క్రీజు వదిలి ముందుకొచ్చి భారీ సిక్సర్‌తో శతకం విన్యాసం చేశాడు. 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 151 బంతుల్లోనే జైస్వాల్ సెంచరీ సాధించాడు. సర్ఫరాజ్‌తో పోటీపడి తుది జట్టులో నిలిచిన రజత్ పటీదార్ విశాఖ టెస్టులో అరంగ్రేటం చేశాడు. టీ విరామ సమయానికి యశస్వితో కలిసి పటీదార్ అజేయంగా నిలిచాడు. ఈ సెషన్లో భారత్ ధారాళంగా పరుగులు పిండుకుంది. 31 ఓవర్లలోనే ఏకంగా 122 పరుగులు సాధించింది. ఇంగ్లాండ్‌కు మాత్రం ఒక్క వికెటే దక్కింది.

ఎదురులేని జైస్వాల్ : భారత్ 336/6

చివరి సెషన్‌ను ఇరు జట్లు సమంగా పంచుకున్నాయి. భారత్ 30 ఓవర్లలో 111 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ మూడు వికెట్లు పడగొట్టి మ్యాచ్ రేసులో నిలిచింది. యశస్వి, పటీదార్ 70 పరుగుల నాల్గో వికెట్ భాగస్వామ్యానికి రెహాన్ అహ్మద్ తెరదించాడు. రెహాన్ బంతిని డిఫెన్స్ ఆడబోయిన పటీదార్.. వికెట్‌ను కోల్పోయాడు. అక్షర్ పటేల్ (27, 51 బంతుల్లో 4 ఫోర్లు) తోడుగా యశస్వి జోరు పెంచాడు. అక్షర్ నాలుగు ఫోర్లతో మెరువగా.. యశస్వి 16 ఫోర్లు, 4 సిక్సర్లతో 224 బంతుల్లో 150 పరుగుల మైలురాయి చేరుకున్నాడు. అక్షర్ పటేల్ నిష్క్రమణతో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం శ్రీకర్ భరత్ (17) నిరాశపరిచాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్సర్‌తో సరిపెట్టాడు. సొంత మైదానంలో అభిమానుల నడుమ భావోద్వేగాలకు గురైన భరత్ ధనాధన్‌కు వెళ్లాడు. ఆ క్రమంలో రెహాన్ అహ్మద్‌కు వికెట్ కోల్పోయాడు. ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా.. మరో ఎండ్‌లో యశస్వి వెనక్కి తగ్గలేదు. అజేయంగా 179 పరుగులు సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్ (5 బ్యాటింగ్)తో కలిసి మరో భాగస్వామ్యానికి తెరతీశాడు. మూడు 50 ప్లస్, రెండు 40 ప్లస్ భాగస్వామ్యాలు నిర్మించిన యశస్వి జైస్వాల్.. భారత ఇన్నింగ్స్‌ను ఒంటిచేత్తో నిలబెట్టాడు.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ నాటౌట్ 179, రోహిత్ శర్మ (సి) పోప్ (బి) బషీర్ 14, శుభ్‌మన్ గిల్ (సి) ఫోక్స్ (బి) అండర్సన్ 34, శ్రేయస్ అయ్యర్ (సి) ఫోక్స్ (బి) హర్ట్లీ 27, రజత్ పటీదార్ (బి) రెహాన్ అహ్మద్ 32, అక్షర్ పటేల్ (సి) రెహాన్ అహ్మద్ (బి) బషీర్ 27, శ్రీకర్ భరత్ (సి) బషీర్ (బి) రెహాన్ అహ్మద్ 17, రవిచంద్రన్ అశ్విన్ నాటౌట్ 5, ఎక్స్‌ట్రాలు : 1, **మొత్తం : (93 ఓవర్లలో 6 వికెట్లకు) 336.**

వికెట్ల పతనం : 1-40, 2-89, 3-179, 4-249, 5-301, 6-330.

బౌలింగ్ : జేమ్స్ అండర్సన్ 17-3-30-1, జో రూట్ 14-0-71-0, టామ్ హర్ట్లీ 18-2-74-1, షోయబ్ బషీర్ 28-0-100-2, రెహాన్ అహ్మద్ 16-2-61-2.

సెమీస్‌లో అష్మిత

- త్రిసా, గాయత్రిలకు నిరాశ
- థాయ్‌లాండ్ మాస్టర్స్



బ్యాంకాక్ : థాయ్‌లాండ్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్ 300 టోర్నీలో వర్ధమాన షట్లర్ అష్మిత చాలిహ మెప్పించింది. మహిళల సింగిల్స్‌లో సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో ఇండోనేషియా అమ్మాయి నురుమిపై 21-14, 19-21, 21-13తో మూడు గేముల మ్యాచ్‌లో విజయం సాధించింది. 57 నిమిషాల మ్యాచ్‌లో క్వాలిఫయర్ అష్మిత ఆకట్టుకుంది. తొలి గేమ్‌ను సులువుగా సొంతం చేసుకున్న అష్మితకు రెండో గేమ్‌లో గట్టి పోటీ ఎదురైంది. 19-15తో అష్మిత ఆధిక్యంలో నిలిచినా నురుమి వరుస పాయింట్లతో పుంజుకుంది. 21-19తో మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. డిసైడర్‌లో అష్మిత రెచ్చిపోయింది. ఆరంభం నుంచీ ఆధిక్యంలో కొనసాగింది. 11-3తో విరామ సమయానికి ఎదురులేని ఆధిక్యం సాధించింది. 21-13తో అలవోకగా మూడో గేమ్ గెలిచి సెమీఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. నేడు సెమీస్‌లో నాల్గో సీడ్ సుపనిద (థాయ్‌లాండ్)తో అష్మిత తలపడనుంది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలి, పుల్లెల గాయత్రి జంట ఓటమి పాలైంది. 12-21, 21-17, 21-23తో నాల్గో సీడ్ ఇండోనేషియా జోడీ చేతిలో పోరాడి ఓడింది. మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో మిథున్ మంజునాథ్ సైతం 19-21, 15-21తో ఓటమి చెంది టోర్నీ నుంచి నిష్క్రమించాడు.


మిజోరం 199/10

హైదరాబాద్‌తో రంజీ పోరు



హైదరాబాద్ : ఆఫ్ స్పిన్నర్ రోహిత్ రాయుడు (4/20) నాలుగు వికెట్ల మాయజాలంతో మిజోరం 199 పరుగులకే కుప్పకూలింది. రంజీ ట్రోఫీ ప్లేట్ డివిజన్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌లో హైదరాబాద్ బౌలర్ల ముందు మిజోరం తేలిపోయింది. 56 ఓవర్లలో 199 పరుగులకే తొలి ఇన్నింగ్స్‌లో కుప్పకూలింది. అగ్ని చోప్ర (43), కరియప్ప (45) రాణించటంతో మిజోరం మెరుగైన స్కోరు సాధించింది. హైదరాబాద్ బౌలర్లలో కార్తికేయ కక్ (2/34) రెండు వికెట్లు కూల్చగా.. రవితేజ, సాంకెత్, తనయ్ త్యాగరాజన్ తలా ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 120/1తో ఆడుతోంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (6) నిరాశపరిచినా.. రాహుల్ సింగ్ (81 నాటౌట్), రోహిత్ రాయుడు (25 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 79 పరుగుల వెనుకంజలో నిలిచింది.

నవచిత్రం



విజయ దేవరకొండ

సమ్మర్ స్పెషల్‌గా

ఫ్యామిలీ స్టార్

హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను శుక్రవారం మూవీ టీమ్ అనౌన్స్ చేసింది. ఏప్రిల్ 5వ తేదీన ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్టు అఫీషియల్‌గా వెల్లడించారు.
ఈ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.
పరశురామ్ పెట్ల దర్శకుడు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు.
ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ మిడిల్ క్లాస్ ఫ్యామిలీ మ్యాన్‌లా కనిపిస్తున్నారు. లుంగీ కట్టుకుని గన్నీ బ్యాగ్, ఆధార్ కార్డ్‌తో విజయ్ హడావుడిగా వస్తున్న పోస్టర్ చూడగానే ఆకట్టుకుంటోంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ టీజర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేసేందుకు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. అలాగే ఈ సినిమాపై అందరూ పెట్టుకున్న అంచనాలకు మించి ఉంటుంది అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : కేయూ మోహనన్, సంగీతం : గోపీసుందర్, ఆర్ట్ డైరెక్టర్ : ఏ ఎస్ ప్రకాష్, ఎడిటర్ : మార్తాండ్ కె వెంకటేష్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ : వాసు వర్మ, నిర్మాతలు : రాజు - శిరీష్, రచన, దర్శకత్వం - పరశురామ్ పెట్ల.

తిరగబడర సామీ రిలీజ్‌కి రెడీ



రాజ్‌తరుణ్, మాల్వి మల్హోత్రా

రాజ్ తరుణ్ హీరోగా, ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయిక. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.
తాజాగా ఈ చిత్రం నుంచి సెలబ్రేషన్ సాంగ్‌ని విడుదల చేశారు. కంపోజర్ జేబీ ఈ పాటని పర్ఫెక్ట్ సెలబ్రేషన్ నెంబర్ గా కంపోజ్ చేశారు. లిప్సికా భాష్యం, అదితి బావరాజు, చైతు సత్సంగి వీనుల విందుగా ఆలపించారు. సుద్దాల అశోక్ తేజ లిరిక్స్ మరింత ఆకర్షణగా నిలిచాయి. ఈ పాటలో విజువల్స్ కన్నుల పండగలా ఉన్నాయి. యువతని ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. హిందీ బిగ్ బాస్‌తో యావత్ భారతాన్ని అలరించిన మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించనుంది. ఈనెల 23న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది. మకరంద్ దేశ్‌పాండే, రఘు బాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృథ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జెబి, డీవోపీ: జవహర్ రెడ్డి యం.ఎస్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవికుమార్ గుర్రం, ఫైట్స్ - పృథ్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, శ్రీమణి.


హను-మాన్ సంచలన విజయం



తేజ సజ్జా


ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జా కాంబోలో రూపొందిన సినిమా 'హను-మాన్'. 92 సంవత్సరాల టాలీవుడ్ చరిత్రలో ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా ఈ సినిమా నిలవడం విశేషం.
ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల గ్రాస్ మార్క్ దిశగా దూసుకుపోతోంది.
ఓవర్సీస్‌లో 5 మిలియన్ల మార్క్‌ను అధిగమించింది.
ఈ చిత్రం పాన్ ఇండియాగా విడుదలైంది. హిందీతో సహా అన్ని భాషలలో అద్భుతమైన వసూళ్లను సాధించింది. ముఖ్యంగా నార్త్ రీజియన్‌లో స్ట్రయిట్ హిందీ సినిమాలా అలరించింది. రిజనబుల్ టిక్కెట్ ధరలు ఉన్నప్పటికీ, ఈ సినిమా అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా మూడు వారాల రన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని, ఇప్పుడు నాలుగో వారంలోకి ఎంటరైంది. ప్రస్తుత ట్రెండ్ ప్రకారం మరికొన్ని వారాల పాటు ఈ సినిమా అద్భుతమైన రన్ కొనసాగుతుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేశారు.

విశ్వంభర యూనివర్స్‌లోకి చిరు ఎంట్రీ



చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' టైటిల్ టీజర్‌తో తన అభిమానులను, ప్రేక్షకులని అలరించారు. టైటిల్ టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.
ఈ సినిమా కోసం మేకర్స్ 13 పెద్ద పెద్ద సెట్‌లను నిర్మించి, న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేశారు. నవంబర్ చివరి వారంలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైంది.
లేటెస్ట్‌గా శుక్రవారం చిరంజీవి 'విశ్వంభర' ప్రపంచంలోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి.
టీమ్ విడుదల చేసిన క్రియేటివ్‌లో చిరంజీవి విశ్వంభర ప్రపంచంలోకి అడుగుపెడుతున్నట్లు చూపిస్తుంది. ఇది చాలా క్రియేటివ్, మెస్మరైజింగ్‌గా ఉంది.
'బింబిసార' ఫేమ్ వశిష్ట ఈ ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమా చిరంజీవి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమా.
ఈ సినిమా సాంకేతికంగా చాలా గ్రాండీయర్, విజువల్ వండర్‌గా ఉండబోతుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు.
ఈ చిత్రానికి సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ : ఛోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, కాస్ట్యూమ్ డిజైనర్: సుస్మిత కొణిదెల, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, సంతోష్ కామిరెడ్డి, సాహిత్యం: శ్రీ శివ శక్తి దత్తా, చంద్రబోస్, స్క్రిప్ట్ అసోసియేట్స్: శ్రీనివాస్ గవిరెడ్డి, గంటా శ్రీధర్, నిమ్మగడ్డ శ్రీకాంత్, మయూఖ్ ఆదిత్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కార్తీక్ శబరీష్, లైన్ ప్రొడ్యూసర్: రామిరెడ్డి శ్రీధర్ రెడ్డి.

భిన్న కాన్సెప్ట్‌తో ది గోట్ లైఫ్



పృథ్వీరాజ్ సుకుమారన్

మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' నవల ఆధారంగా ఈ సినిమాను డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.
విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భారీ బడ్జెట్‌తో నిర్మించింది. లేటెస్ట్‌గా ఈ సినిమా నుంచి ది బిగినింగ్ పోస్టర్‌ను హీరో దుల్కర్ సల్మాన్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో తన సుదీర్ఘ ప్రయాణానికి ముందు సంతోషంగా ఉన్న నజీబ్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపిస్తున్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఇందులో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా. ఏప్రిల్ 10న ఈ సినిమా మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్ర విజయంపై మేకర్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు.

అన్ని పర్‌ఫెక్ట్‌గా ఉండాలని ఆశిస్తే..?

లావణ్య త్రిపాఠి



లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించిన వెబ్ సిరీస్ 'మిస్ పర్ఫెక్ట్'. ఈ వెబ్ సిరీస్‌లో బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ హీరోగా నటించారు. ఈ సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. శుక్రవారం నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సందర్భంగా ఈ సిరీస్ గురించి హీరోయిన్ లావణ్య త్రిపాఠి మీడియాతో ముచ్చటించారు.
'రొమాంటిక్, కామెడీ ఎలిమెంట్స్ బ్లెండ్ చేసిన గుడ్ స్క్రిప్ట్ ఇది. ఇలాంటి స్క్రిప్ట్ నాకు రావడం హ్యాపీగా ఉంది. ఇందులో రెగ్యులర్‌గా చూసే కామెడీ ఉండదు.
డిఫరెంట్ క్యారెక్టర్స్ ఉంటాయి.
ఇందులో నేను మిస్ లావణ్య, లక్ష్మీ అనే క్యారెక్టర్స్‌లో నటించాను. ఆమె ఒక పర్ఫెక్షనిస్ట్. అలా ప్రతి పనిలో పర్ఫెక్ట్‌గా ఉండాలనుకోవడం కొన్ని ఇబ్బందులు తీసుకొస్తుంది.
కొత్త డైరెక్టర్స్‌తో వర్క్ చేయడం ఎప్పుడూ రిఫ్రెషింగ్‌గా ఉంటుంది. విశ్వక్ ఖండేరావ్ రైటింగ్ యూనిక్‌గా ఉంటుంది.
కొత్త హీరోతో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలో ఓ సినిమా ఫినిష్ చేశాను. అందులో పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తా. ఒక తమిళ్ మూవీ చేస్తున్నా. ఇకపై కూడా భిన్న పాత్రలతో అలరిస్తా'.

వరుణ్ తేజ్‌తో పెళ్లి తర్వాత కెరీర్ పరంగా ఏమీ మారలేదు. మెగా ఫ్యామిలీలోకి వచ్చాక నువ్వు ఇలా చేయాలి, అలా చేయాలి అని నాకు ఎవరూ చెప్పడం లేదు. కెరీర్ పరంగా నాకు కావాల్సినంత స్వేచ్ఛ ఉంది. వరుణ్ లాంటి అర్థం చేసుకునే పార్టనర్ ఉన్నాడు. మిగతా వాళ్ల నన్ను చూసే విధానంలో తేడా ఉందేమో. మా వరకు గతంలోలాగే ఉన్నాం. ఒక పెద్ద ఫ్యామిలీలోకి అడుగుపెట్టడం గుడ్ ఫీలింగ్ ఇచ్చింది. ఈ సిరీస్‌ను వరుణ్ చూసి మంచి క్వాలిటీతో బాగుందని చెప్పాడు. ఇన్‌స్టాలో కూడా పోస్ట్ చేశాడు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

బైజూస్ సిఇఒకు ఎసరు..!

- రవీంద్రన్‌ను మార్చాలని ఇన్వెస్టర్ల డిమాండ్




న్యూఢిల్లీ : ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అయినా బైజూ రవీంద్రన్‌పై ఇన్వెస్టర్లు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. రవీంద్రన్‌ను సంస్థ సారథి నుంచి తొలగించాలని పట్టుబడుతున్నారని సమాచారం. ఇందుకోసం ఇన్వెస్టర్లు అందరూ ఏకమై తక్షణ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి గురువారం నోటీసును ఇచ్చారు. ఇప్పటికే తీవ్ర ఆర్థిక సమస్యల్లో ఉన్న ఆ సంస్థ, రవీంద్రన్‌కు తాజా పరిణామం మరిన్ని చిక్కుముడులకు కారణం కానుంది. బైజూస్‌కు నోటీసులు ఇచ్చిన వాటిలో జనరల్ అట్లాంటిక్, ప్రోసస్ వెంచర్స్, పీక్ ఎక్స్‌వి, చాన్ జుకర్ బర్గ్ ఇన్షియేటివ్ తదితర ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు ఉన్నాయి. నోటీసు జారీ చేసిన సంస్థలకు బైజూస్‌లో 30 శాతం వాటాలు ఉన్నాయి. కంపెనీ బోర్డును పునర్వ్యవస్థీకరించాలని, సంస్థ సిఇఒగా ఉన్న రవీంద్రన్‌ను తొలగించాలని భావిస్తున్నాయని సమాచారం. కాగా.. కంపెనీ సిఇఒగా రవీంద్రన్‌కు వ్యతిరేకంగా ఇన్వెస్టర్ సంస్థలు ఒక్కటి కావడం ఇదే తొలిసారి. దీనికి రవీంద్రన్‌కు, బోర్డు సభ్యులకు మధ్య విభేదాలు నెలకొనడమే కారణమని తెలుస్తోంది. గతేడాది జూన్ నెలలో ప్రోసస్, పీక్ ఎక్స్ వి పార్టనర్స్, చాన్ జుకర్‌బర్గ్ ఇన్షియేటివ్ కంపెనీల ప్రతినిధులు బైజూస్ బోర్డు నుంచి వైదొలిగారు. ఆ తర్వాత కాలంలో రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్ నాథ్, సోదరుడు రిజు రవీంద్రన్ మినహా మిగతా బోర్డు సభ్యులంతా తప్పుకున్నారు. పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న బైజూస్ భవితవ్యంపై పెట్టుబడి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సంస్థలో కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలు, నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై ఇన్వెస్టర్లు ఆగ్రహంగా ఉన్నారు.

అంచనాలకు ఆమడ దూరంలో కేంద్ర బడ్జెట్

- అపోలో గ్రూప్ హాస్పిటల్స్ అధ్యక్షుడు వెల్లడి

నవతెలంగాణ - హైదరాబాద్


Dr. K. Hari Prasad

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ బుధవారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్ అంచనాలను అందు కోలేకపోయిందని అపోలో గ్రూప్ హాస్పి టల్స్ అధ్యక్షుడు డాక్టర్ కె హరి ప్రసాద్ తెలిపారు. ఏది ఏమైనప్పటికీ, దేశం స్థిరమైన వృద్ధికి సిద్ధంగా ఉందని స్పష్టమైందన్నారు. ఆరోగ్య రంగంలో బాలికలకు గర్భాశయ టీకాలు వేయడం స్వాగతించదగిన విషయమన్నారు. గర్భాశయ క్యాన్సర్ అనేది మహిళల్లో ముఖ్యంగా దిగువ మధ్య తరగతి కుటుంబాలలో అత్యంత సాధారణ రకం క్యాన్సర్‌గా మారిం దన్నారు. వ్యాక్సిన్ దీనిని నివారిస్తుందన్నారు. ఇది ఆరోగ్య సంరక్షణ రంగంలోనే కాకుండా సామాజిక, ఆర్థిక రంగంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. కాగా.. బడ్జెట్ ఎందుకు అంచనాలను అందుకో లేకపోయిందో ఆయన స్పష్టం చేయలేదు.

ఎయిరిండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్

- ఖాట్మండ్‌కు రూ.3,899తోనే ప్రయాణం

న్యూఢిల్లీ : టాటా గ్రూపునకు చెందిన ఎయిరిండియా శుక్రవారం 'నమస్తే వరల్డ్ సేల్' ఆఫర్‌ను ప్రకటించింది. దేశీయ రూట్లలో రూ.1799, అంతర్జాతీయ రూట్లలో రూ.3,899 టికెట్ ప్రారంభ ధరతో ప్రయాణించడానికి వీలుందని ఆ సంస్థ తెలిపింది. తక్కువ ధరకే విలాసవంతమైన ప్రయాణ అవకాశం కల్పిస్తున్నట్లు ఎయిరిండియా పేర్కొంది. ఈ ఆఫర్ సోమవారం (ఫిబ్రవరి 5) వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపింది. ప్రయాణాన్ని శుక్రవారం నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎంచుకోవడానికి వీలు కల్పించినట్లు పేర్కొంది. ఫస్ట్ కం, ఫస్ట్ సర్వ్‌డ్ బేసిస్ ప్రకారం పరిమిత ఆఫర్ అందుబాటులో ఉన్నట్లు ఎయిరిండియా పేర్కొంది. అమెరికా, కెనడా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్, గల్ఫ్, మిడిల్ ఈస్ట్, ఆసియా పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లే విమాన ప్రయాణికులకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. భారత్ నుంచి సింగపూర్‌కు రూ.6,772కే ప్రయాణించడానికి వీలుంది. రిటర్న్ జర్నీతో కలిపి రూ.13,552గా నిర్ణయించింది. భారత్-అమెరికా వన్ వే రూ.31,956, రిటర్న్‌తో కలిపి రూ.54,376గా ప్రకటించింది. యూరప్ దేశాలకు రూ.22,283గా, గల్ఫ్ అండ్ మధ్య ప్రాచ్యం దేశాలకు రూ.7,714, మెల్ బోర్న్‌కు రూ.29,441, ఖాట్మండుకు రూ.3,899తో ప్రయాణించవచ్చని పేర్కొంది.

ఇఎల్‌జిఐ నుంచి కొత్త పోర్టబుల్ స్క్రూ కంప్రెసర్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఇఎల్‌జిఐ ఎక్విప్‌మెంట్స్ కొత్తగా పిజి550-215 అనే సరికొత్త ట్రాలీ మౌంటెడ్ పోర్టబుల్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. రాజస్థాన్‌లోని జైపూర్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ (జెఇసిసి)లో జరుగుతున్న ఇండియా స్టోన్ మార్ట్ 2024 12వ ఎడిషన్‌లో దీన్ని పరిచయం చేసినట్లు పేర్కొంది. కొత్తగా ప్రవేశపెట్టిన పిజి550-215 నిర్మాణ, మైనింగ్ రంగాల్లో వినియోగదారులకు మెరుగైన పనితీరు, విశ్వసనీయత, లాభదాయకతకు మద్దతును అందించనుందని తెలిపింది.

సర్వేశ్వర్ ఫుడ్స్ సేకరణ కేంద్రాల పెంపు

హైదరాబాద్ : వాల్‌నట్స్, రాజ్మా, యాపిల్, బ్లాక్ మోరెల్స్, కాలా జీరా తదితర ఇతర ప్రామాణికమైన హిమాలయన్ ఉత్పత్తుల సేకరణ కోసం మరో రెండు ఏర్పాటు చేసినట్లు సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ తెలిపింది. కొత్త ప్రొక్యూర్‌మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్ (ఎస్ఎఫ్‌ఎల్)ను ఏర్పాటు చేయడం ద్వారా కుల్గాం, దోడా రైతులకు మద్దతు లభించనుందని పేర్కొంది. ఈ కొత్త స్థానాలతో, ఇప్పుడు సర్వేశ్వర్ ఫుడ్ జమ్మూ, కాశ్మీర్ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో 12 ఎస్ఎఫ్‌వి చౌపల్‌లకు విస్తరించినట్లయ్యిందని సర్వేశ్వర్ గ్రూప్ చైర్మన్ రోహిత్ గుప్తా పేర్కొన్నారు.

ఫాస్టాగ్ కెవైసి గడువు పొడిగింపు

న్యూఢిల్లీ : ఫాస్టాగ్‌ల ఇ-కెవైసి పూర్తి చేసేందుకు గడువును మరో నెల రోజులు పొడిగిస్తున్నట్లు ఎన్‌హెచ్ఎఐ వెల్లడించింది. ఫిబ్రవరి 29 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అనుమతిస్తున్నట్లు శుక్రవారం తెలిపింది. అంతకు ముందు జనవరి 31 వరకు గడువు విధించిన సంగతి తెలిసిందే. గడువు తేదీ తర్వాత కెవైసి చేయని వాటిని డీయాక్టివేట్ చేస్తామని తెలిపింది. ఫాస్టాగ్ వెబ్‌సైట్‌తో పాటు నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వెబ్‌సైట్ ద్వారా కెవైసి పూర్తి చేసుకోవచ్చని వెల్లడించింది.

విశాఖ నుంచి కౌలాలంపూర్‌కు ఎయిర్ ఆసియా సేవలు

- రూ.4,999కే విమానయానం

హైదరాబాద్ : విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్ మధ్య డైరెక్ట్ విమాన సేవలను తిరిగి అందుబాటులోకి తెస్తున్నట్లు ఎయిర్ ఆసియా వెల్లడించింది. 2024 ఏప్రిల్ 26 నుంచి విశాఖపట్నం నుండి మలేషియా రాజధాని కౌలాలంపూర్‌కు వారానికి మూడు సార్లు విమానాలను నడపనున్నట్లు తెలిపింది. భిన్న సంస్కృతులు కలిగిన మలేషియా ఆహార ప్రియులకు స్వర్గధామమని పేర్కొంది. హిందూ శిల్పాలు, పుణ్యక్షేత్రాలతో అలంకరిం చబడిన గుహలు, విస్మయాన్ని కలిగించే సున్నపురాయి కొండ, ఐకానిక్ 'బటు గుహల'ను సందర్శించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతారని పేర్కొంది. విశాఖపట్నం నుండి కౌలాలంపూర్‌కి విమాన బుకింగ్ 14 ఫిబ్రవరి 2024 వరకు కేవలం రూ4,999కే ప్రారంభ ధరతో బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇది 26 ఏప్రిల్ 2024 నుంచి 19 మార్చి 2025 మధ్య ప్రయాణం కోసం మాత్రమే వర్తిసుందని ఎయిర్ ఆసియా ఏవియేషన్ గ్రూప్ సిఇఒ బో లింగం పేర్కొన్నారు. "మాకు అతిపెద్ద అంతర్జాతీయ మార్కెట్‌లలో ఒకటి భారత దేశం. మేము అందరి ప్రయాణాన్ని సరసమైనదిగా, అందరికీ అందుబా టులో ఉండేలా చేయడం వల్ల వినియోగదారుల నుంచి రోజురోజుకి మద్దతు పెరుగుతుంది. మా ఉనికిని మరింత విస్తరించడానికి, మా రెండు దేశాల మధ్య వెలుపల మరింత సరసమైన కనెక్టివిటీని అనుమతించాలని నిర్దేశించుకున్నాం." అని బో లింగం పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు ఏప్రిల్ 9 నుంచి వారానికి మూడు సార్లు విమాన సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఎయిర్ ఆసియా పేర్కొంది.

జోర్డాన్‌లో 30మందికిపైగా

ప్రముఖుల ఫోన్లు హ్యాకింగ్ !



అమ్మాన్ : జోర్డాన్‌లో ప్రముఖ రాజకీయ నేతలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, మానవ హక్కుల కార్యకర్తలు సహా 30 మంది ఫోన్‌లు హ్యాకింగ్‌కు గురయ్యాయి. వీరి ఫోన్‌లను ఇజ్రాయిల్‌కు చెందిన పెగాసెస్‌తో హ్యాక్ చేసినట్లు డిజిటల్ హక్కుల సంస్థ యాక్సెస్ నౌ గురువారం ప్రకటించింది. 2020 నుండి గతేడాది నవంబర్ వరకు ఈ హ్యాకింగ్ క్రమం కొనసాగినట్లు తెలిపింది. అయితే జోర్డాన్ ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడినట్లు పేర్కొనలేదు. కానీ ఈ పెగాసెస్‌ను నిర్వహించే ఇద్దరు ఆపరేటర్లకు జోర్డాన్ ప్రభుత్వంతో సంబంధం ఉందని యూనివర్శిటీ ఆఫ్ టొరంటో ఆఫ్ సిటిజెన్ ల్యాబ్‌లోని డిజిటల్ పరిశోధకులు 2022 హ్యాకింగ్ బాధితుల నివేదికలో వెల్లడించారు. అయితే ఈ నివేదికపై జోర్డాన్ ప్రభుత్వం ఇంకా స్పందించలేదు.

ప్రభుత్వానికి తప్ప తమ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకోవాలని ఎవరికి ఉంటుందని ఆ ప్రాంతానికి చెందిన మానవ హక్కుల పర్యవేక్షక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆడమ్ కూగుల్ ప్రశ్నించారు. ఆయన ఫోన్ కూడా హ్యాకింగ్‌కు గురైంది. మహిళలు, కార్మికుల హక్కులు, ఖైదీల కోసం పోరాడే న్యాయవాది హలా అహద్, ప్రముఖ పాలస్తీనియన్-అమెరికన్ జర్నలిస్ట్, కాలమిస్ట్ దావూద్ కూతాబ్ ఫోన్లు కూడా 2022 ఫిబ్రవరి -2023 సెప్టెంబర్ మధ్య మూడు సార్లు హ్యాకింగ్‌కు గురయ్యాయి. వీరు కాక మరో 15 మంది జర్నలిస్టులు, మీడియా వర్కర్లు కూడా బాధితుల్లో వున్నారు. గతంలో జోర్డాన్ ప్రభుత్వానికి, ఇజ్రాయిల్ ఎన్ఎస్ఒ గ్రూపుకు మధ్య చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. జోర్డాన్‌లో పెగాసెస్ బాధితుల సంఖ్య అధికంగానే ఉండవచ్చని యాక్సెస్ నౌ వ్యాఖ్యానించింది. దీనిపై ఎన్ఎస్ఒ గ్రూప్‌ను సంప్రదించామని, వారు ఇంకా స్పందించలేదని హ్యూమన్ రైట్స్ వాచ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

ఈడీ సమన్లు : మరోసారి తిరస్కరించిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం మరోసారి ఈడి విచారణకు గైర్హాజరయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఇప్పటి వరకు ఐదుసార్లు సమన్లు జారీ చేయగా.. ఆయన ఒక్కసారి కూడా విచారణకు హాజరుకాలేదు. ఈడి సమన్లు చట్టవిరుద్ధమని, ఆయనను అరెస్ట్ చేయడమే వారి ఏకైక లక్ష్యమని ఆప్ విమర్శించింది.

ఈ రోజు కూడా కేజ్రీవాల్ ఈడి విచారణకు హాజరుకావడం లేదని ఆప్ ఓ ప్రకటన విడుదల చేసింది. తాము చట్టబద్ధమైన సమన్లకు కట్టుబడి ఉంటామని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చడమే ప్రధాని మోడీ లక్ష్యమని, దీనిని అనుమతించబోమని మండిపడింది. ఈడి సమన్లు రాజకీయ ప్రేరేపితమైనవని, చట్టవిరుద్ధమైనవని ఆప్ ధ్వజమెత్తింది.

లిక్కర్ కేసులో మొదటిసారి ఆయన నవంబర్ 2వ తేదీన సమన్లు ఇచ్చింది. డిసెంబర్ 21న రెండోసారి, జనవరి 3వ తేదీన మూడోసారి, జనవరి 13వ తేదీన నాలుగోసారి, జనవరి 31న ఐదోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 2వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈడి ఆదేశించింది. ఈ సారి ఆయన హాజరు కాకుంటే.. అరెస్ట్ వారెంట్ కోసం ఈడి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

జ్ఞానవాపి మసీదు కమిటీ పిటిషన్‌పై

విచారణ వాయిదా



న్యూఢిల్లీ : జ్ఞానవాపి మసీదుపై వారణాసి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ అంజుమాన్ ఇంతేజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై అలహాబాద్ హైకోర్టు శుక్రవారం విచారణను వాయిదా వేసింది. ఫిబ్రవరి 6న విచారణ చేపట్టనున్నట్లు జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ఈ ఆదేశాలు జారీ చేశారు. వారణాసి జిల్లా కోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా మసీదు కమిటీ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే. హైకోర్టుకు వెళ్లాలని సూచించడంతో మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించింది.

వారణాసిలో బంద్

జిల్లా కోర్టు ఆదేశాల తర్వాత వచ్చిన మొదటి శుక్రవారం నమాజ్ సందర్భంగా వారణాసి జిల్లాలో హై అలర్ట్ ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా భారీగా పోలీసులను మోహరించారు. దుకాణాలతో పాటు ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాలను మూసివేశారు. పొరుగు జిల్లాల నుండి అదనపు బలగాలను రప్పించినట్లు పోలీస్ కమిషనర్ అశోక్ జైన్ తెలిపారు. కాశీవిశ్వనాథ్ ధామ్, సమీప ప్రాంతాల్లో ర్యాపిడ్ పోలీస్ ఫోర్స్ (ఆర్‌పిఎఫ్) దళాలను మోహరించామని అన్నారు.

కాగా, వారణాసి కోర్టు ఆదేశాలను వ్యతిరేకిస్తూ జ్ఞానవాపి మసీదు కమిటీ శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చింది. దాల్మండి, నాయి సడక్, నాదేసర్, అర్దాల్ బజార్ ప్రాంతాతో పాటు ముస్లింలు అధికంగా ఉండే మార్కెట్ ప్రాంతాల్లో బంద్ ప్రభావం కనిపిస్తోంది.

వివాదాస్పద యూసీసీ అమలుకు సిద్ధమైన ఉత్తరాఖండ్

డెహ్రాడూన్ : వివాదాస్పద ఏకరూప పౌరస్మృతి (యుసిసి)ని అమలు చేసేందుకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం సిద్ధమైంది. యుసిసి ముసాయిదాను సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ శుక్రవారం పత్రాన్ని సమర్పించినట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం యుసిసిని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలుస్తుందని అన్నారు. సుప్రీంకోర్టు మాజీ జడ్జి రంజన్ ప్రకాష్ దేశాయ్ నేతృత్వంలో ఐదు గురు సభ్యులతో 2022 మేలో ఓ కమిటీని నియమించిన సంగతి తెలిసిందే.రాష్ట్రంలో ఫిబ్రవరి 5 నుండి 8 వరకు నిర్వహించనున్న ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని ఆమోదించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగినట్లు సమాచారం. ఈ ముసాయిదాను అసెంబ్లీలో ప్రవేశపెట్టే ముందు రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు ,వేముల ప్రశాంత్ రెడ్డి ఫోన్ ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ లు ఎం.యస్.ప్రభాకర్ రావు , భాను ప్రసాద రావు , మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహాచార్యులు, బీఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు గుత్తాకు శుభాకాంక్షలు తెలిపారు. నల్లగొండ జిల్లా ముఖ్య నేతలు, అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అసంఘటిత రంగంలోని గర్భిణీలకు పెయిడ్ హాలీడేస్ ఇవ్వాలి

- రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి ప్రైవేట్ మెంబర్ బిల్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అసంఘటిత రంగంలోని గర్భిణీలకు మెటర్నిటీ లీవ్ కింద పెయిడ్ హాలీడేస్ ఇవ్వాలని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కే ఆర్ సురేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజ్యసభలో ప్రైవేట్ మెంబర్ బిల్లును శుక్రవారం ప్రవేశ పెట్టారు. సంఘటిత రంగంలో మాదిరిగానే.. అసంఘటిత రంగంలో గర్భిణీలకు ఎనిమిది లేదా 12 వారాల పెయిడ్ హాలీ డేస్ ఇవ్వాలని బిల్లులో పొందుపరిచారు. డెలివరీకి నాలుగు వారాల ముందు, డెలివరీ తర్వాత 8 వారాలు పెయిడ్ లీవ్స్ ఇవ్వాలన్నారు. దీంతో పుట్టబోయే బిడ్డ, తల్లికి పౌష్టికాహారం తీసుకోవడంలో ఆర్థిక సహాయం దోహదపడుతుందన్నారు. పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయనీ, దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకురావాల్సి ఉందని అన్నారు.

చండీగఢ్ మేయర్ ఎన్నికను లూటీ చేసిన బీజేపీ

- ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చండీగఢ్ మేయర్ ఎన్నికను బీజేపీ పట్టపగలు 'లూటీ' చేయడం తీవ్ర ఆందోళనకరమని, ఈ అంశంలో జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చండీగఢ్ మేయర్ ఎన్నిక సందర్భంగా మెజార్టీలో ఉన్న ఆప్-కాంగ్రెస్ "ఇండియా" కూటమి ఓట్లను గల్లంతు చేయడం, ప్రిసైడింగ్ అధికారి చేత బ్యాలెట్ పేపర్లను ట్యాంపరింగ్ చేయించటం వంటి అవకతవకలకు బీజేపీ పాల్పడిందని విమర్శించారు. ఆ పార్టీ ఒత్తిడితో అవకతవకలకు పాల్పడ్డ ప్రిసైడింగ్ ఆఫీసర్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు. చండీగఢ్ మేయర్ ఎన్నికను వెంటనే రద్దు చేసి, పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని కోరారు.

శ్రీశైలం, సాగర్‌లను కేఆర్ఎంబీకి అప్పగింతపై బీఆర్ఎస్ అభ్యంతరం

- రాష్ట్రానికి పూడ్చలేని నష్టం జరుగుతందని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టలను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ)కి అప్పగించడంపై బీఆర్ఎస్ ఎంపీలు అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పార్లమెంట్‌లో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రాజెక్టల అప్పగింతపై అభ్యంతరాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేఆర్ఎంబీ తీసుకునే నిర్ణయాలతో రాష్ట్రానికి పూడ్చలేని నష్టం జరుగుతుందని, అందువల్ల ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంత్రిని కోరారు.

కృష్ణా ట్రిబ్యూనల్ విచారణ ముగిసే వరకు... ఏపీ, తెలంగాణలకు 50:50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలో నామా నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు.

కెన్యాలో భారీ పేలుడు..

ముగ్గురు మృతి, 200 మందికి గాయాలు



నైరోబి : కెన్యా రాజధాని నైరోబీలో భారీ పేలుడు జరిగింది. గురువారం రాత్రి జరిగిన ఈ పేలుడులో ముగ్గురు మరణించగా, సుమారు 200 మందికిపైగా గాయాలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికార ప్రతినిధి ఐజాక్ మున్వర్ తెలిపారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్కైలైన్ ఎస్టేట్ సమీపంలో కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగింది. దీంతో చుట్టుపక్కల ప్రాంతమంతా మంటలు వ్యాపించాయి.

గ్యాస్ కంటెయినర్‌లతో లోడైన ట్రక్కు పేలడంతో దుస్తులకు సంబంధించిన గొడౌన్‌లో మంటలు చెలరేగాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అనేక అపార్ట్‌మెంట్ సముదాయాలకు మంటలు వ్యాపించాయి. పలు వాహనాలు, నివాసాలు దగ్ధమయ్యాయి. వందల సంఖ్యలో గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

అమెరికాలో కేవలం జనవరిలోనే పదినెలల గరిష్టానికి "లే ఆఫ్స్"



వాషింగ్టన్ : అమెరికాలో జనవరి నెలలో ఉద్యోగుల తొలగింపులు రెండింతల కన్నా అధికమయ్యాయి. ఉద్యోగాల్లో కోతలు కేవలం జనవరిలోనే పదినెలల గరిష్టానికి చేరాయి. 2024 జనవరి నెలలో 82,307మంది ఉద్యోగులను తొలగించారు. డిసెంబర్‌లోని 34,817 మందితో పోలిస్తే 136 శాతం పెరిగాయని ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ అవుట్ ప్లేస్‌మెంట్ సంస్థ గురువారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.వార్షిక ప్రాతిపదికన చూసినట్లైతే, ఉద్యోగ కోతలు గతేడాది జనవరి నుండి 20శాతం తగ్గాయి. ఆర్థికరంగంలో 23,238 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించగా, ఇది అంతకుముందు సంవత్సరం కంటే రెండింతలు అధికంగా వుంది.నిర్వహణ ఖర్చుల తగ్గింపులు, యాంత్రికీకరణ, కృత్రిమ మేథస్సు (ఎఐ) వంటి చర్యలతో ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రూ చాలెంజర్ తెలిపారు.ఎయూనిట్ల మూసివేత, పునర్‌నిర్మాణ

సిఇఓ మార్పుపై ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కుల్లేవు

- స్పషం చేసిన బైజూస్ కంపెనీ

న్యూఢిల్లీ : వాటాదారుల ఒప్పందం ప్రకారం సిఇఒ లేదా నిర్వహణా మార్పులపై ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కులు లేవని బైజూస్ శుక్రవారం తెలిపింది. బైజూస్ బ్రాండ్ పేరుతో పనిచేస్తున్న సాంకేతిక విద్యా సంస్థ అయిన థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు, సంస్థపై కంపెనీ వ్యవస్థాపకులకు గల నియంత్రణను తొలగించేందుకు జరుగుతున్న అసాధారణ సమావేశానికి ఆరుగురు బైజూస్ ఇన్వెస్టర్లను పిలిచారు. గ్రూపు సిఇఓ, వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్‌ను మార్చే ఉద్దేశ్యంతో జరుగుతున్న ఈ సమావేశంలో పాల్గొని ఓటు వేసేందుకు వారికి ఎలాంటి హక్కు లేదని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ నాయకత్వ మార్పు కోసం, ప్రస్తుత వ్యవస్థాపకుల అధీనంలో కంపెనీని లేకుండా చేసేందుకు ఈ అసాధారణ సమావేశం జరుగుతోందని ఇటీవల ఒక ఇన్వెస్టర్ల బృందం వాటాదారులకు నోటీసు జారీ చేసింది. ఆ నోటీసుకు బైజూస్‌లో దాదాపు 30శాతం వాటాలు వున్న పలు కంపెనీలు మద్దతిచ్చాయి. అయితే పెద్ద సంఖ్యలో వాటాదారుల నుండి తమకు మద్దతు వుందని కంపెనీ ప్రకటించింది. కొంతమంది ఇన్వెస్టర్లు లేవదీసిన ఈ వివాదానికి కంపెనీ, ఉద్యోగులు మూల్యం చెల్లిస్తున్నారని కంపెనీ

ప్రధాని హామీలతో ఫ్రాన్స్‌లో ఆందోళన విరమించిన రైతులు

పారిస్ : తమ డిమాండ్ల సాధనకై గత కొద్ది రోజులుగా ఫ్రాన్స్‌వ్యాప్తంగా రైతులు ఆందోళనలు, నిరసనలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రధాని గాబ్రియెల్ అట్టల్ హామీలివ్వడంతో ప్రధానంగా రెండు రైతు సంఘాలు శుక్రవారం తమ ఆందోళనను విరమించాయి. తక్కువ ఆదాయాలు, భారీగా ఆంక్షలు, నియంత్రణలు, విదేశాల నుండి అక్రమ పోటీని నిరసిస్తూ వీరు ఆందోళన చేపట్టారు. ప్రధాని కొన్ని కొత్త చర్యలను ప్రకటించడంతో వారు నిరసనలను విరమించారు. ఫ్రాన్స్‌లోనే అతిపెద్ద రైతు సంఘమైన ఎఫ్ఎన్ఎస్ఇఎ అధ్యక్షుడు, యంగ్ ఫార్మర్స్ యూనియన్ అధ్యక్షుడు అర్నాడ్ గాలియట్‌లు మాట్లాడుతూ, తక్షణమే హైవేలపై దిగ్బంధనాలను విరమించాల్సిందిగా సభ్యులను కోరినట్లు ప్రకటించారు. ఇబ్బందులు పడుతున్న రైతులకు, వైన్ ఉత్పత్తిదారులకు ఆర్థిక తోడ్పాటుకు సంబంధించిన పలు చర్యలను ప్రభుత్వం ప్రకటించిందని అర్నాడ్ తెలిపారు. కొత్త చర్యల ప్యాకేజీతో పాటూ మరికొన్ని హామీలను ప్రధాని అట్టల్ ప్రకటించారు. మన వ్యవసాయానికి భవిష్యత్తు వుందా అనే ప్రశ్న యూరప్ అంతటా తలెత్తుతోందని, దానికి సమాధానం అవుననే చెబుతామని అట్టల్ చెప్పారు. బ్రస్సెల్స్‌లో ఇయు ప్రధాన కార్యాలయం వెలుపల రైతాంగాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇయుకు వెలుపల నుండి పళ్ళు, కూరగాయల దిగుమతులను తక్షణమే ఫ్రాన్స్ నిషేధిస్తోందని ప్రకటించారు.

అవినీతి, కుటుంబ పార్టీలతో కలవబోం

- హైదరాబాద్ చుట్టుతా భూముల లావాదేవీల పై విచారణ జరపాలి
- బీజేపీ డైరీ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అవినీతి, కుటుంబ పార్టీలతో తాము ఏనాడూ కలవలేదు..కలువబోమనీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు సమ దూరంలో ఉంటూ ఆ పార్టీల అక్రమాల చరిత్రను ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ చుట్టుపక్కల భూములకు సంబంధించిన అక్రమ లావాదేవీలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ 2024 డైరీని ఆయన ఆవిష్కరించారు. తొలి డైరీని బీజేపీ పీఆర్ఓ పరమేశ్వర్‌కు అందజేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు అంకిరెడ్డి సుధీర్‌రెడ్డి, బొల్లపు సురేందర్‌రెడ్డి బీజేపీలో చేరారు. వారికి కిషన్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెలంతా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నేతల చేరికల కార్యక్రమాలుంటాయని తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో యువకులు, రైతులు, రైతు కూలీలు, మహిళలను పార్టీలో చేర్పించాలని తమ పార్టీ నిర్ణయించిందన్నారు. ప్రతి నాయకుడు 24 గంటల పాటు గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై, వారితో మాట్లాడి పార్టీలోకి ఆహ్వానిస్తామని చెప్పారు. ఎన్నికల ముందు కేసీఆర్ కుటుంబం, ఎమ్మెల్యేల అవినీతిపై ఊరూరు వెళ్లి ప్రచారం చేసిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డూప్ ఫైటింగ్ జరుగుతున్నదని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో తమ పార్టీకి అధిక స్థానాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.